

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం

: fb.com/vaartha Digital


Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

4-5-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 92 పేజీలు: 10+4 వెల: 8.00



డ్రాగన్ రహస్యాలు చెప్పండి
జిన్‌పింగ్ అసంతృప్తులకు యుఎస్ఎ ఆహ్వానం
ఖండాంతర క్షిపణిని పరీక్షించిన పాక్ 5లో


# అభివృద్ధిని అడ్డుకోలేరు



## అమరావతిని మూడేళ్లలో పూర్తి చేస్తాం

## అడ్డంకులు సృష్టించే వారు భంగపడాల్సిందే: సీఎం చంద్రబాబు

**విజయవాడ,మే3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాభివృద్ధికి ఎవ్వరెన్ని అడ్డంకులు పెట్టేందుకు ప్రయత్నించిన వారు భంగపడాల్సిందేనని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. రాష్ట్ర సమగ్రాభివృద్దిని ఎవ్వరు అడ్డుకోలేరన్నారు. సామాజిక మాధ్యమాలు వేదికగా ఆయన ప్రజలకు పలు అంశాలను వెల్లడించారు. అమరావతి పునర్ నిర్మాణ పనులకు ప్రధాని నరేంద్రమోడీ శంకుస్థాపన చేసారన్నారు. ఇక ఈ కార్యక్రమాలు ముందుకు సాగిపోతా యన్నారు. కచ్చితంగా మూడేళ్ళలో అమరావతి నిర్మాణం తొలిదశ పనులు పూర్తవుతాయన్నారు. ఏపీ అంటే ఆంధ్రప్రదేశ్, పోలవరం అన్నారు. వీటితో రాష్ట్రమం తటా అభివృద్ధికి కేంద్రీకరించి పనులు చేస్తున్నామన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేతులమీదుగా రాజధాని అమరావతి పనులు పునఃప్రారంభమయ్యాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజలకు, రాజధాని రైతులకు, కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించిన ప్రభుత్వ యంత్రాంగానికి, అధికారులు, మంత్రులు, ప్రజాప్రతినిధులకు, కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లిన మీడియా, సోషల్ మీడియా వారికి కృతజ్ఞతాపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నానని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రజల సహకారంతో, కేంద్ర ప్రభుత్వ మద్దతుతో, పక్కా ప్రణాళికతో అందరికీ అవకాశాలు సృష్టించేలా, రాష్ట్రానికి చోదక శక్తిగా నిలిచేలా ఫ్యూచర్ సిటీగా రాజధాని అమరావతిని నిర్మిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి సాధించి తమకు అండగా ఉన్న ప్రజల నమ్మకాన్ని నిలబెడతామని అన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి పేరుపేరునా సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు 2027 నాటికి పూర్తి చేస్తామన్నారు. గత పాలకులు మూడు రాజధానుల పేరుతో రాజధానిని నిర్వీర్యం చేశారని చంద్రబాబు మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలు, రాజధాని రైతుల పోరాటానికి ఫలితం లభించిందన్నారు. గత ప్రభుత్వంలో విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని ఎన్నికల ముందు చెప్పామని గుర్తు చేశారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుకెళ్తున్నందున ఆర్థిక కష్టాలున్నా ఈ 10 నెలల్లో పెద్దఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామన్నారు. అన్నదాత, తల్లికి వందనం పథకాలు ప్రారంభించటంతో పాటు పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేస్తామని పునరుద్ఘాటించారు. ప్రపంచం మెచ్చే నగరంగా అమరావతిని తీర్చిదిద్దుతామని సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు. దశాబ్దం క్రితం ప్రధాని మోదీ చేతుల మీదుగా అమరావతికి శంకుస్థాపన జరిగిం దన్న ఆయన గత ఐదేళ్ల విధ్వంస పాలనలో

>>2



శనివారం న్యూఢిల్లీలో అంగోలా అధ్యక్షుడు జువా లోరెన్సోతో భేటీ అయిన ప్రధాని మోడీ

# మానవాళిని పీడిస్తున్న ఉగ్రవాదం

## అంగోలా అధ్యక్షుడితో భేటీలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, మే 3:** ఉగ్రవాదం మానవాళిని పీడిస్తున్న అతిపెద్ద ముప్పు అని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. దాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. భారత పర్యటనలో ఉన్న అంగోలా అధ్యక్షుడు జువా లోరెన్సోతో ప్రధానిమోడీ భేటీ అయ్యారు. తర్వాత వీరిద్దరూ కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. పహల్గాం ఉగ్రదాడి ఘటనను మోడీ ప్రస్తావించారు. ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు. పహ ల్గాం దాడినేపథ్యంలో సీమాంతర ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటానికి అంగోలా మద్దతు పలికింది. అందుకు ఆదేశానికి కృతజ్ఞతలు చెపుతున్నట్లు మోడీ చెప్పారు. ఉగ్రవాదులు వారికి మద్దతు ఇచ్చేవారిపైనా కఠినమైననిర్ణయాత్మక చర్యలు తీసుకోవడానికి మేం కట్టుబడి ఉన్నామని మోడీ పునరుద్ఘాటించారు. ఇటీవలే బీహార్‌లో కూడా మోడీ పహల్గాం దాడిప్రస్తావిస్తూ తీవ్రస్థాయిలో హెచ్చరికలు చేసారు. ఉగ్రదాడి వెనక ఉన్నవారు, కుట్రలోభాగమైన వారికి ఊహకందని రీతిలో శిక్ష విధిస్తామని అన్నారు. ప్రతి ఉగ్రవాదిని గుర్తించి ట్రాక్‌చేసి శిక్షిస్తామని యావత్‌భారతీయులకు హామీ ఇస్తున్నట్లు చెప్పారు. గతనెల 22న జమ్ము కాశ్మీర్‌లోని అనంతనాగ్‌జిల్లా పహల్గాంవ్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్‌లో ముష్కరులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనికదుస్తుల్లో వచ్చినవారు పర్యాటకులను చుట్టుముట్టి అతిసమీపంనుంచి కాల్పులుజరిపారు. ఈ ఘటనలో 25 మంది పర్యాటకులు ఒక కాశ్మీరీ యువకుడు ప్రాణాలు కోల్పోయారు.

### పాక్ దిగుమతులకు భారత్ ఝలక్

పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్‌ను ఆర్థికంగా దెబ్బకొచ్చే చర్యలను భారత్ మరింత ముమ్మరం చేసింది. ఇప్పటికే

>>2

# అమరావతికి ఉజ్వల భవిష్యత్తు: ప్రధాని మోడీ



## రాష్ట్రానికి చోదక శక్తిగా రాజధానిని నిర్మిస్తాం

**విజయవాడ,మే3,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి పున:ప్రారంభంపై ప్రధాని నరేంద్రమోడీ, ఏపీ సిఎం చంద్రబాబులు "ఎక్స్" వేదికగా ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా ఎక్స్‌లో ప్రధాని ఇలా రాసుకొచ్చారు. అమరావతి అభివృద్ధిలో నూతన, చారిత్రాత్మక అధ్యాయాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లోనేఇ నా సోదర, సోదరీమణుల మధ్య ఉండటం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. అమరావతి భవిష్యత్ పట్టణ కేంద్రంగా ఆవిర్భవిస్తుంది. ఇది ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథాన్ని మెరుగుపరుస్తుందని నేను విశ్వసిస్తున్నాను అని చెప్పుకొచ్చారు. నాకు మంచి మిత్రుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకి అమరావతి పట్ల ఉన్న దార్శనికత, రాష్ట్ర ప్రజల సంక్షేమం పట్ల ఆయనకున్న నిబద్ధతను నేను అభినందిస్తున్నాను అని ప్రధాని మోడీ రాసుకొచ్చారు. ఇక, ప్రధాని నరేంద్రమోడీ చేతుల మీదుగా జరిగిన రాజధాని అమరావతి పనుల పునఃప్రారంభ కార్యక్రమాన్ని విజయవంతం చేసి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నాను అని సిఎం చంద్రబాబు ఎక్స్‌వేదికగా రాసుకొచ్చారు. రాష్ట్రం

>>2



## ప్రారంభమైన గ్రూప్-1 పరీక్షలు

**విజయవాడ, మే 3,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా గ్రూప్-1(2023) ప్రధాన పరీక్షలు ప్రారంభమయ్యాయి. విశాఖ, విజయవాడ, తిరుపతి, అనంతపురంలోని 13 పరీక్షాకేంద్రాల్లో మొత్తం 4,496మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నారు. ఈ నెల 9 వరకు ప్రధాన పరీక్షలు జరుగుతాయి. పరీక్షా కేంద్రాలను ఏపీపీఎస్సీ చైర్మన్ అనూరాధ, కార్యదర్శి రాజాబాబు తనిఖీ చేశారు. ట్యాబ్ ద్వారా అభ్యర్థులకు ప్రశ్నాపత్రాలు అందచేస్తున్నట్లు ఏపీపీఎస్సీ కార్యదర్శి రాజాబాబు తెలిపారు. 87 శాతం మంది అభ్యర్థులు హాల్ టిక్కెట్లు డౌన్‌లోను చేసుకున్నారని చెప్పారు. విశాఖలో 1190, విజయవాడలో 1801, తిరుపతిలో 911, అనంతపురంలో 594 మంది చొప్పున అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతున్నారు. రోజూ ఉదయం 10 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఇవి ఉంటాయి. పరీక్ష నిర్వహణ సమయం ముగిసే వరకు అభ్యర్థులను బయటకు పంపించరు. ఉదయం 8.30 నుండి

>>2

# త్వరలో ట్రాన్స్‌మీడియా ఎంటర్‌టైమెంట్ సిటీ

**విజయవాడ,మే3,ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశపు మొట్టమొదటి ట్రాన్స్‌మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ సిటీని ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయడానికి ముంబయిలో జరుగుతున్న వేవ్స్ సమ్మిట్2025లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు క్రియేటివ్‌ల్యాండ్ ఆసియా తమ సహకారాన్ని ప్రకటించినట్లు మంత్రి కందుల దుర్గేష్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మే 1వ తేదీ నుండి 4వ తేదీ వరకు తొలి సారి ఇండియాలో ప్రత్యేకించి ముంబయిలో జరుగుతున్న ప్రతిష్టాత్మక వేవ్స్ (ది వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్ టైన్ మెంట్ సమ్మిట్) సమ్మిట్ 2025 లో ఈ మేరకు ఏపీ ప్రభుత్వం, క్రియేటివ్ ల్యాండ్ ఆసియా మధ్య ఎంవోయూ జరిగిందని తెలిపారు. ఈ ఎంవోయూ ద్వారా ఏపీకి వచ్చే సందర్శకులు లీనమయ్యేలా థీమ్ పార్క్ లు, గేమింగ్ జోన్‌లు, గ్లోబల్ సినిమా కోప్రొడక్షన్ జోన్‌లు ఏర్పాటు కానున్నాయని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. అంతేకాక ఉద్యోగ సృష్టి, నైపుణ్య అభివృద్ధి, పర్యాటకం మరియు డిజిటల్ ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ఈ ఎంవోయూ దోహదం చేస్తుందని మంత్రి దుర్గేష్ వివరించారు.

ప్రస్తుతం మంత్రి కందుల దుర్గేష్ వియత్నాంలో ఉండటంతో పర్యాటక శాఖ ఎండీ ఆమ్రపాలి కాట, క్రియేటివ్‌ల్యాండ్ స్టూడియోస్ వ్యవస్థాపకురాలు మరియు క్రియేటర్స్ ఇంక్ లండన్ చైర్మన్ సాజన్ రాజ్ కురుప్, హాలీవుడ్ నుండి గ్లోబల్ అడ్వైజరీ బోర్డు ప్రతినిధులు డేవిడ్ ఉంగర్, సీఈవో ఆర్టిస్ట్స్ ఇంటర్నేషనల్, గ్లోబల్‌గేట్ మేనేజింగ్ డైరెక్టర్ విలియం ఫైఫర్, నికోలస్ గ్రానాటినో చైర్మన్ నోవాక్వార్క్ లు ఈ ఎంవోయూపై సంతకాలు చేశారు. ఇటీవలే క్రియేటివ్ ల్యాండ్ ఆసియా ప్రతినిధులు కొందరు వెలగపూడి సెక్రటేరియట్ లోని మంత్రి పేషీలో ఈ విషయంపై చర్చించారు. మంత్రి సమక్షంలో అవగాహన ఒప్పంద పత్రాలు మార్చు కున్నారు. వేవ్స్ రౌండ్‌టేబుల్ ను సందర్శించిన పలువురు ప్రముఖులు మరియు హాలీవుడ్ నుండి గ్లోబల్ అడ్వైజరీ నుండి కొంతమంది ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## రాష్ట్రానికి రావడంపై హర్షం వ్యక్తం చేసిన మంత్రి కందుల దుర్గేష్

### పర్యాటక రంగానికి మరింత ప్రోత్సాహం: టూరిజం ఎండి ఆమ్రపాలి

రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ రంగంపై ప్రత్యేక దృష్టి సారించిన మంత్రి కందుల దుర్గేష్ ఇప్పటికే రూ. 300 కోట్ల కేంద్ర నిధులను రాబట్టారు..పర్యాటక రంగంలో రూ. 1200 కోట్లకు పైగా పెట్టుబడులు రాబట్టి 8 ఎంవోయూలు కుదుర్చుకున్నారు. తద్వారా వేలాది సంఖ్యలో యువతకు ఉపాధి దక్కనుంది. తాజా ఒప్పందంతో మరింత మంది యువతకు ఉపాధి కలిగే అవకాశం ఉంది..

వియత్నాం పర్యటనలో ఉన్న మంత్రి కందుల దుర్గేష్ ఈ అంశంపై మాట్లాడుతూ క్రియేటివ్ ల్యాండ్ ఆసియాతో భాగస్వామ్యం అనేది రాష్ట్రాన్ని చలనచిత్ర, వినోద పర్యాటకం అభివృద్ధికి తాము చేసిన ప్రయత్నాలలో ఒక ఉత్తేజకరమైన మైలురాయిని సూచిస్తుందన్నారు. ఈ అవగాహన ఒప్పందం మౌలిక సదుపాయాల ప్రాజెక్టు కంటే మించినదని పేర్కొన్నారు. ప్రతిభ, ఆవిష్కరణ, పర్యాటక అనుకూలమైన పర్యావరణ వ్యవస్థను సృష్టించేందుకు ఇది దోహదపడనుందన్నారు. క్రియేటర్‌ల్యాండ్ ఏర్పాటు చేసే ప్రపంచ స్థాయి ప్రొడక్షన్ హబ్ ద్వారా వినోద ఆర్థిక వ్యవస్థ పెరగడమే గాక, థీమ్ పార్కులు, ప్రేక్షకులు లీనమయ్యేలా జోన్‌లు, ప్రపంచ ఉత్పత్తి కేంద్రాల ద్వారా సందర్శకుల అనుభవాలను కూడా మారుస్తుందన్నారు. ఈ సాంస్కృతిక, ఆర్థిక పరివర్తనకు నాయకత్వం వహిస్తుందన్నందుకు గర్వపడుతున్నా మన్నారు. ఈ సహకారం వైవిధ్యమైన, అధికనాణ్యత ఉత్పత్తికి తమ నిబద్ధతకు మద్దతు ఇస్తుందన్నారు. అత్యాధునిక సాంకేతికత మరియు అసాధారణమైన కంటెంట్‌తో నడిచే ఏవీజీసీ, వీఎఫ్ఎక్స్ సహా మీడియా మరియు వినోద రంగానికి ప్రోత్సాహాన్ని అందిస్తుందన్నారు.. డిజిటల్ వినోదంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పడం, పరిశ్రమ మరియు వినియోగదారులతో మరింత అర్థవంతమైన మార్గాల్లో కనెక్ట్ అవ్వడం లక్ష్యంగా ఈ ఎంవోయూ కుదుర్చుకున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. వివరాలు పరిశీలిస్తే క్రియేటర్‌ల్యాండ్ 56 ఏళ్లల్లో రూ. 8000, 10,000 కోట్ల మధ్య పెట్టుబడులను ఆకర్షిస్తుందని అంచనా వేయబడింది. ఇది ఏఐ ఆధారిత రియల్ టైమ్ రెండరింగ్ మరియు వాల్యూమెట్రిక్ క్యాప్చర్ టెక్నాలజీ

>>2



## వంశీ బెయిల్ పిటీషన్ కొట్టివేసిన హైకోర్టు

**విజయవాడ,మే 3,ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీనేత వల్లభనేని వంశీకి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. గన్నవరం టిడిపి కార్యాలయంపై దాడి, ధ్వంసం, కంప్యూటర్ ఆపరేటర్ సత్యవర్ధన్‌ను కులం పేరుతో దూషించిన కేసులో బెయిలు కోసం వంశీ దాఖలు చేసిన పిటీషన్‌ను హైకోర్టు కొట్టేసింది. ఫిర్యాదుదారుడైన సత్యవర్ధన్‌ను అపహరించిన కేసులో వంశీ పాత్రపై ప్రాథమిక ఆధారాలున్నాయని స్పష్టం చేసింది. హైకోర్టున్యాయమూర్తి జస్టిస్ టి.మల్లిఖార్జున రావు తీర్పు ఇచ్చింది. ఈ అంశంపై సుప్రీంకోర్టును ఆశ్రయించే ఆలోచన

>>2



# మూడు రోజుల్లో వర్షాలు

**విజయవాడ,మే3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రాబోయే మూడు రోజుల్లో వాతావరణ అనిశ్చితితో పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవొచ్చని వాతావరణ విభాగం పేర్కొంది. పిడుగులతో పాటు గంటకు 40 నుంచి 50 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని అంచనా వేసింది. ఇవాళ శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, వైఎస్సార్, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో తేలికపాటి వానలు పడొచ్చని చెప్పింది. మరోవైపు శుక్రవారం నాడు వైఎస్సార్ జిల్లా కమలాపురంలో 42, నంద్యాల జిల్లా గుల్లదుర్తిలో 41.7, తిరుపతి జిల్లా వెంకటగిరిలో 41.3 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరోవైపు శుక్రవారం పల్నాడు, బాపట్ల జిల్లాల్లోని పలుచోట్ల శుక్రవారం ఈదురు గాలులు బీభత్సం సృష్టించాయి. తెల్లవారు జామున 3 నుంచి 5 గంటల వరకు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షంతోపాటు బలమైన గాలులు వీయడంతో విద్యుత్ స్తంభాలు, చెట్లు నేలకూలాయి. పల్నాడు జిల్లా బెల్లంకొండలోని పలు వీధుల్లో చెట్లు కూలి కరెంట్

>>2



## రెండో రోజు కస్టడీకి రాజ్ కెసిరెడ్డి

**విజయవాడ, మే 3,ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో నాటి ప్రభుత్వ పెద్దల తరపున అన్నీ తానై వ్యవహరించిన ప్రధాన నిందితుడు(ఎ1) రాజ్ కెసిరెడ్డిని సిట్ అధికారులు రెండో రోజు కస్టడీకి తీసుకున్నారు. వైద్యపరీక్షల నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయనను వారం రోజుల పాటు సిట్ కస్టడీకివ్వడంతో తొలి రోజైన శుక్రవారం 7 గంటల పాటు విచారించారు. ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు ప్రశ్నించారు. దర్యాప్తులో తేలిన అంశాల ఆధారం

>>2

# లడ్డూలకు జ్యూట్ బ్యాగ్‌ల భారం

## అధిక ధరలకు సంచులు కొనలేక భక్తుల అవస్థలు

## కొండపై ప్లాస్టిక్ రహిత కవర్లు నో స్టాక్




**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** భక్తుల రద్దీకి అనుగుణంగా తిరుమలలో సౌకర్యాలు మెరుగు పడుతున్నా, శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత పవిత్రమైన లడ్డూలను భక్తులు సులభంగా తీసుకెళ్ళేందుకు అవసరమైన సంచులు అందుబాటులో లేకపోతున్నాయి. టిటిడి లడ్డూలకు కేవలం ఒక్క జనపనారతో తయారైన సంచులను మాత్రమే భక్తులకు అందుబాటులో ఉంచింది. ఈ సంచుల ధరలు అమాంతం సామాన్యభక్తులకు భారంగా మారింది. నాలుగురకాల ధరలతో లడ్డూలు పట్టేలా వివిధ సైజుల్లో బ్యాగ్‌లు విక్రయి స్తున్నారు. అయితే గత వారంరోజులుగా తిరు మలలో 10 లడ్డూలు సరిపడే, 15లడ్డూలు తీసు కెళ్ళే జనపనార సంచులు స్టాక్ లేకపోయాయి. దీంతో సామాన్యభక్తులు రెండు లడ్డూలకు కూడా 5లడ్డూలు పట్టే బ్యాగ్‌ను 28రూపాయలకు కొనుగోలుచేయాల్సి వస్తోంది. 10లడ్డూలు బ్యాగ్ 33 రూపాయలు, 15 లడ్డూలు పట్టే బ్యాగ్ 40 రూపాయలు, 25లడ్డూలు పట్టే బ్యాగ్ 55 రూపాయలు ధరగా నిర్ణయించి విక్రయిస్తున్నారు. ప్రస్తుతం వారంరోజులుగా 10,15లడ్డూలు పట్టే బ్యాగ్‌లు నోస్టాక్ పేరుతో 10లడ్డూలకు కూడా 55రూపాయలు విలువైన బ్యాగ్‌లను భక్తులు తప్పనిసరిగా కొనుగోలుచేయడం భారంగా మారింది. అసలే వేసవిసెలవులు, తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరిగింది. రోజుకు 70వేలమంది భక్తులు శ్రీవారిని దర్శించుకుంటున్నారు. ఒక్కో భక్తుడు 5లడ్డూలనుండి 10లడ్డూల వరకు కొనుగోలుచేసి తమవెంట తీసుకెళుతున్నారు. ఇప్పుడు బ్యాగ్‌లు భారంగా మారడంతో సామాన్యభక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ప్లాస్టిక్ రహిత కవర్లు నోస్టాక్:** నాలుగు

>>2



శనివారం న్యూఢిల్లీలోని గాంధీ సమాధివద్ద నివాళి అర్పిస్తున్న అంగోలా అధ్యక్షుడు జువా లౌరెన్సో దంపతులు

# మానవాళిని పీడిస్తున్న ఉగ్రవాదం

>> అన్ని రకాల దౌత్య సంబంధాలు తెంచుకుంటోన్న కేంద్ర ప్రభుత్వం తాజాగా మరో గట్టి షాకిచ్చింది. ఆ దేశం నుంచి వచ్చే దిగుమతులపై నిషేధం విధించింది. ఈ మేరకు కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. తక్షణమే అమల్లోకి వస్తుందని పేర్కొంది. పాకిస్థాన్ నుంచి మన దేశానికి రవాణా అయ్యే అన్ని ఉత్పత్తులకు ఈ నిషేధం వర్తిస్తుందని స్పష్టం చేసింది. పాకిస్థాన్‌లో ఉత్పత్తి అయ్యే లేదా ఆ దేశం నుంచి భారత్‌కు వచ్చే అన్నిరకాల వస్తువుల ప్రత్యక్ష, పరోక్ష దిగుమతులపై నిషేధం విధిస్తున్నాం. అనుమతులు ఉన్న ఉత్పత్తులైనా, స్వేచ్ఛాయుత దిగుమతులైనా పాక్ నుంచి ఎలాంటి వస్తువులకు అనుమతి ఉండదు. ఈ నిషేధం తక్షణమే అమల్లోకి వస్తుంది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఈ ఆంక్షలు కొనసాగుతాయి. ఈ నిషేధం నుంచి ఏవైనా మినహాయింపులు కావాలంటే భారత ప్రభుత్వం నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరి. దేశ భద్రత, ప్రజా విధాన ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నామని కేంద్ర వాణిజ్య వెల్లడించింది. అయితే భారత్‌పాక్ మధ్య వాణిజ్యానికి ఉన్న ఏకైక రవాణా మార్గం అటారీ వాఘా సరిహద్దు. ఇప్పటికే దానిని భారత్ మూసివేసింది. 2019లో పుల్వామా దాడి తర్వాత నుంచి పాక్ నుంచి చాలావరకు దిగుమతులు తగ్గించుకుంది. పాక్ ఉత్పత్తులపై 200శాతం సుంకాన్ని భారత్ విధిస్తోంది. ఇక అప్పటి నుంచి కొన్ని రకాల ఫార్మా ఉత్పత్తులు, పండ్లు, నూనెగింజల వంటి వాటిని మాత్రమే దిగుమతి చేసుకుంటోంది. 2024–25 ఆర్థిక సంవత్సరంలో భారత్ నుంచి పాక్‌కు 447.65 మిలియన్ డాలర్ల విలువైన వస్తువులు ఎగుమతి అయ్యాయి. కానీ పాక్ నుంచి కేవలం 0.42 మిలియన్ డాలర్ల ఉత్పత్తులను మాత్రమే భారత్‌కు దిగుమతి అయ్యాయి. ప్రపంచవ్యాప్తంగా భారత్ జరుపుతున్న వాణిజ్యంలో పాక్ వాటా కేవలం 0.1శాతం మాత్రమే. అయితే పాక్‌లోని కొన్ని పరిశ్రమలు భారత్‌కు చేసే ఎగుమతులపైనే ఆర్థికంగా ఆధారపడుతున్నాయి. ఆర్గానిక్ కెమికల్స్, ప్లాస్టిక్స్, విలువైన లోహ సమ్మేళనాలు, మినరల్ ఫ్యుయల్స్, నూనె ఉత్పత్తులు, కొన్ని రకాల పిండి పదార్థాలు, బంక, ఎంజైమ్స్, వర్ణ ద్రవ్యాలు, మసాలా దినుసులు వంటివి భారత్ దిగుమతి చేసుకునే వస్తువుల్లో ఉన్నాయి. ఇప్పుడు భారత్ వాటిపై నిషేధం విధించడం పాక్‌లో ఆయా రంగాల పరిశ్రమలు కుదేలయ్యే అవకాశం ఉంది. దిగుమతులు, దిగుమతులపై ఆంక్షలు విధించిన గంటల్లో భారత్ ఆ దేశ మెయిల్స్, పార్శిళ్లపై కూడా నిషేధం విధించింది. పొరుగు దేశానికి మెయిల్, పార్శిళ్ల సేవలను భారత్ నిలిపివేసింది. వాయు, రోడ్డు మార్గాల ద్వారా జరిగే మెయిల్, పార్శిళ్ల సేవలను నిలిపివేసినట్లు ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్ర కమ్యూనికేషన్ పరిధిలోని తపాలా శాఖ ఈ ఉత్తర్వులు జారీ చేసింది భారత్ పాకిస్తాన్‌మధ్య ఉన్న ఏకైక రవాణా మార్గం అట్టారి వాఘా సరిహద్దు. ఇప్పటికే మూసి వేసారు. 2019లో కూడా పుల్వామా దాడితర్వాతనుంచి దాయాదినుంచి మన చాలావరకు దిగుమతులు తగ్గించాం. పాక్ ఉత్పత్తులపై కేంద్రం 200శాతం సుంకం విధించింది. కొన్ని రకాల ఫార్మా ఉత్పత్తులు పండ్లు, నూనెగింజలు వంటివాటిని మాత్రమే దాయాదినుంచి దిగుమతి చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. దిగుమతులు స్వల్పమే అయినా పాక్‌లోని కొన్ని పరిశ్రమలు భారత్‌కు చేసే ఎగుమతుల పైనే ఆర్థికంగా ఆధారపడుతున్నాయి. ఆర్గానిక్ కెమికల్స్, ప్లాస్టిక్స్, విలువైన లోహాలు, ఖనిజ ఇంధనాలు, నూనె ఉత్పత్తులు కొన్ని రకాల పిండిపదార్థాలు, బంక, ఎంజైమ్స్, వర్ణద్రవ్యాలు, మసాలా దినుసులు వంటివి దిగుమతిచేసుకుంటోంది. ఇపుడు భారత్ వాటిపై నిషేధం విధించడంతోపాక్‌లో అన్నిరంగాల పరిశ్రమలు కుదేలవుతాయి.అలాగే పాకిస్థాన్‌తో సముద్రరవాణా మార్గాలను భారత్ మూసివేసింది. ఆదేశ జెండాతో ఉన్న ఓడలు భారత పోర్టుల్లోకి రాకుండా కేంద్రం నిషేధం విధించింది. మర్చంట్ షిప్పింగ్ చట్టం, 1958లోని 411 సెక్షన్ పరిధిలో ఈనిర్ణయం ప్రకటించింది. ఈ ఆంక్షలు తక్షణమే అమలులోకి వస్తాయని వెల్లడించింది.అటు భారత ఓడలు కూడా పాక్ పోర్టుల్లోకి వెళ్లకూడదని ఆదేశించింది. ఇప్పటికే పాక్ విమానాలకు మనగగనతలాన్ని మూసివేసిన సంగతి తెలిసిందే.

# వంశీ బెయిల్ పిటీషన్ కొట్టిన వేసిన హైకోర్టు

>> లో ఉన్నట్లు వంశీ న్యాయవాది తానికొండ చిరంజీవి ఈ రోజు తెలిపారు. వైకాంగ్రెస్‌పార్టీ నేత అప్పటి ఎంఎల్ఏ వంశీ అనుచరులు 2023 ఫిబ్రవరి20న గన్నవరం టిడిపి కార్యాలయంపై దాడి చేసి పలువురిని గాయపర్చి విధ్వంసం సృష్టించారు. పార్టీ కార్యాలయంలో విధుల్లో ఉన్న కంప్యూటర్ ఆపరేటర్ సత్యవర్ధన్‌ను కులం పేరుతో దుర్భాషలాడారు. పార్టీ కార్యాలయాన్ని అక్కడ ఉన్న వాహానాలను తగులబెట్టారు. ఈ ఘటనపై సత్యవర్ధనర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గన్నవరం పోలీసులు పలువురిపై కేసు నమోదు చేశారు. ప్రస్తుతం జ్యుడీషియల్ రిమాండులో ఉన్న వంశ్నీ...విజయవాడ కోర్టులో వేసిన రెగ్యులర్ బెయిలు పిటీషన్‌ను న్యాయస్థానం కొట్టేసింది. దీంతో హైకోర్టులో బెయిలు పిటీషన్‌ను దాఖలు చేశారు. ఇటీవల ఇరువైపు వాదనలు ముగియడంతో తీర్పును రిజర్వు చేసిన న్యాయమూర్తి నిర్ణయం ప్రకటించారు. రికార్డులను పరిశీలిస్తూ సత్యవర్ధన్‌ను వంశీ,ఆయన అనుచరులు భయపెట్టి బ లవంతంగా కోర్టుకు తీసుకెళ్ళి కేసును ఉపసంహారించుకునేలా వాంగ్మూలాన్ని నమోదు చేసినట్లు స్పష్టమవుతోంది. వంశీపై ఆరోపణలకు బలం చేకూరేలా దర్యాప్తు సంస్థ ప్రాథమిక ఆధారాలను సేకరించింది. మరోవైపు దిగువ కోర్టు బెయిలు పిటీషన్‌ను కొట్టివేస్తూ, సాక్షులు ఇచ్చిన వాంగ్యూలాలను పరిశీలిస్తూ సత్యవర్ధన్‌ను అపహరించిన వ్యవహారంలో వంశీ పాత్ర ఉన్నట్లు ప్రాథమికంగా నిరూపణ అయిందని పేర్కొంది. సహ నిందితుల వాంగ్యూలాలు పోలీసు వాదనలకు బలం చేకూరుస్తున్నాయి. దర్యాప్తు కీలక దశలో ఉంది. అభియోగపత్రం దాఖలు చేయబోతున్నారు. ఈ దశలో వంశీకి బెయిలిస్తే దర్యాప్తుపై ప్రతికూల ప్రభావం పడుతుంది. మళ్ళీ ఇదే తరహా నేరానికి పాల్పడే అవకాశం లేకపోలేదు. వంశీకి బెయిలిస్తే సాక్షులను ప్రభావితం చేయడం,సాక్ష్యాలను తారుమారు చేస్తారనే పోలీసుల వాదన సమర్ధనీయంగా ఉంది. ఈ అంశాలను పరిగణలోకి తీసుకొని బెయిలు పిటీషన్ కొట్టేస్తున్నాం.పరిస్థితుల్లో మార్పు చోటుచేసుకుంటే విజయవాడ సెషన్సు కోర్టును వంశ్నీ ఆశ్రయించవచ్చు అని న్యాయమూర్తి తీర్పులో పేర్కొన్నారు.మరో వైపు ఇదే కేసులో నిందితులుగా ఉన్న కైలా ఆదిలక్ష్మి, శివకుమార్, నీలం ప్రవీణ్‌కుమార్, రూతమ్మ, మహ్మద్ మౌలానా, జానీలకు షరతులతో కూడిన బెయిలును హైకోర్టు మంజూరు చేసింది.



# తొమ్మిదో రోజూ సరిహద్దుల్లో పాక్ కాల్పులు

**శ్రీనగర్, మే 3:** పహల్గాం ఉగ్రదాడితో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న వేళ సరిహద్దు వెంబడి మరోసారి కాల్పుల కలకలం కొనసాగుతోంది. పాకిస్థాన్ సైన్యం వరుసగా తొమ్మిదో రోజు కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి కవ్వింపులకు దిగింది. నియంత్రణ రేఖ వెంబడి మూడు సరిహద్దు జిల్లాల్లో పలు సెక్టార్లలో భారత సైన్యం పైకి కాల్పులు జరిపింది. దీనిని భారత్ సైన్యం సమర్ధవంతంగా తిప్పికొట్టినట్లు సైనిక వర్గాలు తెలిపాయి.మే2 అర్ధరాత్రి జమ్ముకశ్మీర్‌లోని మూడు సరిహద్దు జిల్లాల్లో పలు సెక్టార్లలో పాకిస్థాన్ కాల్పులు జరిపింది. కుప్వారా, ఉరి, అఖ్నూర్ ఎదురుగా ఉన్న పాకిస్థాన్ ఆర్మీ పోస్టుల నుంచి కాల్పులు జరిపినట్లు సైనిక వర్గాలు పేర్కొన్నాయి. వీటికి భారత్ ఆర్మీ దళాలు వేగంగా స్పందించాయని ఓ అధికారి పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఏప్రిల్ 24 అర్ధరాత్రి నుంచి వరుసగా ప్రతిరోజూ పాక్ సైన్యం భారత దళాలపై ఎల్ఓసీ వెంబడి కాల్పులు జరుపుతున్నాయి. దీటుగా భారత్ ఆర్మీ బదులిస్తోంది. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి తర్వాత భారత్, పాక్ మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. ఈ క్రమంలోనే పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడం, పాక్ పౌరులు భారత్‌ను విడిచి వెళ్లాలని గడువు విధించడం వంటి చేసింది. ఈ చర్యలతో పాకిస్థాన్ అక్కసు వెళ్లగక్కింది. సిమ్లా ఒప్పందంతోపాటు మిగిలిన ద్వైపాక్షిక ఒప్పందాలను పక్కనబెడుతున్నట్లు ప్రకటించింది. తమ గగనతలంలో భారత్‌కు చెందిన విమానాలకు అనుమతిని నిలిపేసింది. దీనిపై భారత్ కూడా దీటుగా స్పందించింది. పాక్ విమానయాన సంస్థలకు మన గగనతలాన్ని తాజాగా మూసివేసింది.

# అభివృద్ధిని అడ్డుకోలేరు

>> నలిగిపోయిందన్నారు. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీ ఆక్సిజన్ అందించారని కొనియాడారు. మరికొన్ని రోజులు సహ కారం అందిస్తే బలమైన ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి వికేంద్రీకరణ ఎన్డీయే విధానం కాబట్టే 2014 నుంచి కేంద్ర విద్యా సంస్థలు ఉత్తరాంధ్ర, కోస్తా, సీమ జిల్లాల్లో ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణకు హైదరాబద్, కర్నాటకకు బెంగళూరు, తమిళనాడుకు చెన్నై రాజధానుల ద్వారా 70 శాతం ఆదాయం వస్తోందని తెలిపారు. మనకు కూడా మంచి నగరం ఉంటే రాష్ట్రానికి సమృద్ధిగా ఆదాయం సమకూరుతుందని అందుకే అమరావతిని నిర్మిస్తున్నట్లు సీఎం వివరించారు రాయలసీమ స్టీల్ ప్లాంట్ నిర్మాణం కూడా చేపడతామని ముఖ్యమంత్రి వివరించారు. విశాఖపట్నం ఆర్థిక రాజధానిగా, తిరుపతిని ఆధ్యాత్మిక నగరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. అనకాపల్లిలో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ దిగ్గజ కంపెనీలు లక్ష కోట్లతో, ఎరైన్‌కో రామాయపట్నంలో పెట్టుబడులు పెడుతున్నాయని అన్నారు. రాయలసీమను డిఫెన్స్, ఎలక్ట్రానిక్, ఆటోమొబైల్స్, డ్రోన్, శాటిలైట్ లాంచింగ్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో అభివృద్ధి చేస్తామని చంద్రబాబు పేర్కొన్నారు. విధ్వంస పాలన ముగిసి 2024 ఎన్నికల్లో కూటమి అధికారంలోకి వచ్చింది. ప్రజలు ఏకపక్షంగా ఇచ్చిన తీర్పుతో అమరావతి మళ్లీ ఊపిరి పోసుకుంది. ప్రజల ఆశీస్సులతో నాలుగోసారి సీఎం అయ్యాను. కానీ ఆర్థికపరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. వెంటిలేటర్‌పై ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను ఎలా బయటకు తీసుకురావాలన్న ఆలోచనలో ఉన్నప్పుడు కేంద్రం, వ్యక్తిగతంగా మోదీ ముందుకొచ్చి ఆపన్నహస్తం అందించారు. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని అక్కడి నుంచి బయటకు తీసుకొచ్చారు. కేంద్రం సహకారంతో 10 నెలల్లో అమరావతిని గాడినపెట్టాం. ప్రధాని మోదీ సహకారంతో రాష్ట్రాన్ని విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నాం. ఈ రోజు వర్షం వస్తుందని అనుకున్నాం. మోదీ రావడంతో వర్షం కూడా వెనక్కి తగ్గింది. తన 25 ఏళ్ల రాజకీయ జీవితంలో వాతావరణం అనుకూలించక ఏ ఒక్క కార్యక్రమం కూడా రద్దు అయిన దాఖలా లేదని మోదీ చెప్పారు. మంచి సంకల్పం ఉంటే ప్రకృతి కూడా సహకరిస్తుందనడానికి ఇదే నిదర్శనం. ప్రపంచస్థాయి సంస్థల ఏర్పాటుతో అమరావతి హెల్త్, ఎడ్యుకేషన్ హబ్‌గా ఉండబోతోంది.రాజధానిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దుతాం. ప్రతి పౌరుడూ 'నా రాజధాని అమరావత్తి అని గర్వంగా చెప్పుకొనేలా నిర్మిస్తాం. రాజధానిలో 30 శాతం పచ్చదనం ఉండేలా ప్రణాళికలు రూపొందించాం. నవ నగరాలు.. భూగర్భంలోనే విద్యుత్ ఇతరత్రా పైపులు వెళ్లేలా డిజైన్ చేశాం. ఔటర్ రింగ్ రోడ్డు, ఇన్నర్ రింగ్ రోడ్డు.. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేస్తున్నాం. అన్ని ప్రధాన నగరాలను అమరావతికి అనుసంధానం చేస్తాం. 5లక్షల మంది విద్యార్థులు అమరావతిలో చదువుకునేలా ఏర్పాట్లు చేస్తున్నాం. ప్రధాని మోదీ ఇదే కోరారు.రాజధానిలో మంచివిద్యాసంస్థలను ఏర్పాటుచేసి భావితరాలను తీర్చిదిద్దండని సూచన చేశారు. దాన్ని ఆచరణలోపెడుతున్నాం.ఇప్పటికే చాలావిద్యాసంస్థలు వచ్చాయి. త్వరలో బిట్స్‌పిలానీ, ఎక్స్‌ఎల్ ఆర్ఐ బిజినెస్ స్కూల్, గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్,రతన్‌టాటా ఇన్నొవేషన్ హబ్ ఏర్పాటు చేస్తున్నాం. జపాన్ మియావాకీని ఆదర్శంగాతీసుకుని రాజధానిని పచ్చదనంతో ఆహ్లాదంగా తీర్చిదిద్దుతాం.

## అమరావతికి ఉజ్వల భవిష్యత్తు: ప్రధాని మోడీ

>> లోని వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన ప్రజలకు,రాజధాని రైతులకు,కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించిన ప్రభుత్వ యంత్రాంగానికి,అధికారులకు,మంత్రులకు, ప్రజాప్రతినిధులకు, కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్ళిన మీడియా,సోషల్ మీడియా వారికి కృతజ్ఞతాపూర్వక నమస్కారాలు తెలియచేస్తున్నానన్నారు. కాగా,ప్రజల సహకారంతో,కేంద్రం మద్దతుతో,పక్కా ప్రణాళికతో అందరికీ అవకాశాలు సృష్టించేలా,రాష్ట్రానికి చోదక శక్తిగా నిలిచేలా ప్యూచర్ సిటీగా రాజ ధాని అమరావతిని నిర్మిస్తాం అని హామీనిచ్చారు. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి సాధించి మాకు అండగా ఉన్న ప్రజల నమ్మకాన్ని నిలబెడతామని తెలుపుతూ ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియచేస్తున్నాని చంద్రబాబు వెల్లడించారు. మరో వైపు రాజధాని అమరావతి నిర్మాణ పనులను ఏపి ప్రభుత్వం వేగవంతం చేస్తుంది. ప్రధాని మోడీ చేతుల మీదుగా పున:ప్రారంభ కార్యక్రమం పూర్తి కావడంతో పనులు వేగవంతం చేసిది. ఐకానిక్ భవనాల డిజైన్లు ఖరారు చేసేందుకు చర్చలు కొనసాగిస్తున్నారు.ఇప్పటికే డిజైన్లు రూపొందిస్తున్న సంస్థలతో మంత్రి నారాయణ మాట్లాడుతున్నారు. సీఆర్డీయే కార్యాలయంలో నార్మన్ పోస్టర్,హాఫీజ్ కాంట్రాక్టర్స్,ఎల్ అండ్ టీ సంస్థల ప్రతినిధులతో మంత్రి సమావేశమయ్యారు. ఐదు ఐకానిక్ టవర్లు, అసెంబ్లీ, హైకోర్టు భవనాల తుది డిజైన్లపై కసరత్తు చేస్తున్నారు. ఆయా భవనాల డిజైన్లు మంత్రి,అధికారులకు ఆర్కిటెక్చర్ సంస్థల ప్రతినిధులు వివరిస్తున్నారు.

## త్వరలో ట్రాన్స్‌మీడియా ఎంటర్‌టైమెంట్ సిటీ

>> లు, ఇమ్మర్సివ్ థీమ్ పార్కులు, గేమింగ్ జోన్‌లు, ఎస్పోర్ట్స్ అరీనాలు, గ్లోబల్ సినిమా కో ప్రొడక్షన్ జోన్‌లు, వీఎఫ్ఎక్స్, ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్, గేమింగ్ మరియు ఇమ్మర్సివ్ స్టోరీ టెల్లింగ్‌లో యువతకు నైపుణ్యం కల్పించడానికి క్రియేటర్ ల్యాండ్ అకాడమీ ద్వారా ఆధారితమైన వర్చువల్ స్టూడియో కాంప్లెక్స్‌ను రూపొందించడానికి ఉపయోగపడుతుంది.అంతేగాక ఆంధ్రప్రదేశ్ సహా దేశంలోని మిగిలిన ప్రాంతాల నుండి సృజనాత్మక మరియు సాంకేతిక డొమైన్‌లలో నైపుణ్యం, ఉపాధి అవకాశాలకు మార్గం కానుంది. అంతేగాక ఏఐ, ఆర్ అండ్ డీ, వీఎఫ్ఎక్స్, గేమింగ్ , వినోదం, టెక్, పర్యాటక రంగాలలో 1,50,000కు పైగా కొత్త ఉద్యోగాలను కల్పించేందుకు అవకాశం ఉంది. భారతదేశాన్ని తమ నిర్మాణ కేంద్రంగా మార్చుకునేందుకు ప్రపంచవ్యాప్తంగా ఈ తరహా 20కి పైగా స్టూడియోలు నిర్మించేందుకు క్రియేటివ్ ల్యాండ్ చర్చలు జరుపుతోంది.
పర్యాటక శాఖ ఎండీ ఆమ్రపాలి కాట మాట్లాడుతూ క్రియేటర్ ల్యాండ్ ప్రాజెక్ట్ ఆవిష్కరణలతో పర్యాటక రంగాన్ని మరింత ప్రోత్సహిస్తున్నామన్నారు. తద్వారా రాష్ట్ర భవిష్యత్ కు పాటుపడుతున్నామన్నారు. వినోద మోలిక సదుపాయాలు, ప్రతిభ నైపుణ్యాలు, పర్యాటకం కలిసి జీవనోపాధిని సృష్టించడానికి, స్థానిక ఆర్థిక వ్యవస్థను పెంచడానికి , ప్రపంచ సృజనాత్మక పటంలో ఆంధ్రప్రదేశ్ ప్రొఫైల్‌ను పెంచడానికి ఇది ఒక సమగ్ర దృక్పథాన్ని అందిస్తుందని తెలిపారు. భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న మోలిక సదుపాయాలు సమ్మిళిత వృద్ధిని ఎలా నడిపిస్తాయో చెప్పడానికి ఇది ఒక బ్లూప్రింట్‌గా తాము భావిస్తున్నామని ఆమె వివరించారు.
క్రియేటివ్‌ల్యాండ్ ఆసియా వ్యవస్థాపకుడు, ఛైర్మన్ సాజన్ రాజ్ కురుప్ మాట్లాడుతూ క్రియేటర్ ల్యాండ్ అనేది ఒక గమ్యస్థానం మాత్రమే కాదు, ఇది ఒక సృజనాత్మక ఉద్యమంగా అభివర్ణించారు. ఆంధ్రప్రదేశ్ యొక్క దార్శనిక నాయకత్వంతో చేతులు కలపడం ద్వారా తాము వినోదం, విద్య మరియు ఆవిష్కరణల భవిష్యత్తును నిర్మిస్తున్నామన్నారు. సందర్శకులు లీనమయ్యే అనుభవాల నుండి ఏఐ నేతృత్వంలోని కథ చెప్పడం వరకు, క్రియేటర్‌ల్యాండ్ సాంకేతికతను సంస్కృతితో, ప్రపంచ ప్రతిభను భారతీయ ఊహతో మిళితం చేస్తుందన్నారు. భారతదేశాన్ని వినోద మోలిక సదుపాయాలు మరియు ఐపీ సృష్టి యొక్క ప్రపంచ పటంలో ఉంచే దిశగా ఇది మా సమిష్టి అడుగన్నారు. ప్రపంచ కంటెంట్ పవర్‌హౌస్‌గా మారేదిశగా భారతదేశం ప్రయాణంలో ఈ సహకారం ఒక మైలు రాయిగా పేర్కొన్నారు. సాంకేతికత, సృజనాత్మకత,మోలిక సదుపాయాలను సమగ్రపరచడం ద్వారా వినోద మోలిక సదుపాయాలలో ప్రపంచ నాయకుడి స్థానంలో భారతదేశాన్ని నిలిపేందుకు ఇది ఒక అడుగు అన్నారు. భారతదేశాన్ని డిజిటల్ సృజనాత్మకత, ఉపాధి మరియు సాంస్కృతిక దౌత్యానికి కేంద్రంగా మార్చాలనేతమ ఆలోచనకు ఆంధ్రప్రదేశ్ నాయకత్వం దోహదపడటం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

# లడ్డూలకు జ్యూట్ బ్యాగ్‌ల భారం

>> నెలల క్రిందట తిరుమలలో భక్తుల నుండి వచ్చిన అభిప్రాయాలు, ఫిర్యాదులతో జనపనార బ్యాగులు ధరలు అమాంతం అధికంగా ఉండటంతో మళ్ళీ భక్తులు ప్లాస్టిక్ రహిత సంచులు కోసం విజ్ఞప్తిచేశారు. ఈ ప్లాస్టిక్ రహిత సంచులు తీసుకెళ్ళేందుకు సులభంగా తక్కువ ధర ఉండటంతో అందరూ వాటిపై సుముఖంగానే ఉన్నారు. సామాన్యభక్తులకు కూడా అందుబాటు లో ఉండేలా ఈ ఒక్కోసంచి ధర 5రూపాయలుగా నిర్ణయించి విక్రయించారు. ఇప్పటికే లడ్డూలకోసం టిటిడి పలు రకాలుగా ప్రయోగాలను చేసింది. అయితే ఏవీ కూడా భక్తుల నుండి తగిన స్పందన లేకపోయింది. గతంలో లడ్డూప్రసాదాలకు జనపనార సంచులు 10రూపాయలు, 25రూపాయలవి విక్రయించేవారు. అయితే ఇవేవీ లడ్డూలకు అంత సంతృప్తికరంగా లేదనే అసంతృప్తి భక్తులు వ్యక్తంచేశారు. దీంతో మళ్ళీ టిటిడి ప్లాస్టిక్ రహిత కవర్లను వినియోగించేలా చర్యలు తీసుకుంది. పర్యావరణ హితంకోసం ప్రత్యేకంగా టిటిడి ఈ ప్లాస్టిక్ రహిత కవర్లను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ కవర్లు లడ్డూవితరణశాలలోని కౌంటర్లలో 5రూపాయలకే విక్రయించేవారు. గత నాలుగేళ్ళ క్రిందటే ప్లాస్టిక్ సంచుల నిషేధంలో లడ్డూలకు టిటిడి వినియోగించిన కవర్లను పూర్తిస్థాయిలో ఆపేశారు. అంతేగాక ఆ స్థానంలో కాగితపు సంచులను 5,10 లడ్డూలు పట్టేలా అందుబాటులో తీసుకువచ్చారు. ఈ సంచులు లడ్డూలు బరువు ఎక్కువ కావడంతో చిరిగిపోయి ,నీళ్ళతో తడిస్తే నాని లడ్డూలను తీసుకెళ్ళేందుకు భక్తులకు కష్టంగా మారింది. దీంతో వీటి సరఫరాను మూ డేళ్ళ క్రిందటే నిలిపివేసిన టిటిడి ,జనపనారతో తయారైన కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని జ్యూట్ సంచులను లడ్డూ వితరణశాలలో భక్తులకు విక్రయించారు. వీటి ధరలు అమాంతం 5లడ్డూ లసంచి 28 రూపాయలు,10లడ్డూల సంచి 33రూపాయలు, 15లడ్డూలు పట్టే సంచి 40రూపాయలు, 25 లడ్డూలు పట్టే సంచి ఏకంగా 55రూపాయలు ధరగా ఉంది.దీంతో సామాన్యభక్తులు 5లడ్డూలకు అంత ధరవెచ్చించి కోనలేకపోతున్నారు. భక్తులు లడ్డూలు తీసుకెళ్ళేందుకు తంటాలు పడుతున్నా ప్రస్తుత టిటిడి అధికారులు ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ పోటు విభాగం అధికారులు ప్లాస్టిక్ రహిత కవర్లను అందుబాటులోకి తీసుకురావాలని భక్తులు కోరుతున్నారు.

## రెండో రోజు కస్టడీకి రాజ్ కెసిరెడ్డి

>> గా వివరాలు రాబట్టారు. చాలా ప్రశ్నలకు ఆయన తప్పించుకునే రీతిలో సమాధానా లిచ్చినా, తమ వద్దనున్న ఆధారాలు,కాల్‌డేటా రికార్డులు, సాక్షుల వాంగ్మూలాలు చూపించి ప్రశ్నించారు. అయితే తొలి రోజు విచారణకు రాజ్ కెసిరెడ్డి పూర్తి స్థాయిలో సహకరించనట్లు సమాచారం. ఇవాల్టి నుండి ఎ8గా ఉన్న చాణక్యను సిట్ అధికారులు ప్రశ్నించనున్నారు.



# పహల్గాంవ్ దాడిపై కేంద్రానికి ఎన్ఐఎ నివేదిక

**న్యూఢిల్లీ, మే 3:** జమ్ముకశ్మీర్‌లో ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడిపై జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ తన ప్రాథమిక నివేదికను కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు సమర్పించింది. దక్షిణ కశ్మీర్‌లోని అత్యంత సుందరమైన పర్యాటక ప్రదేశాల్లో ఒకటైన పహల్గాంను చూడడానికి వచ్చిన పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు దాడులు చేశారు. దీని వెనుక ఉన్నది పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా అని భారత్ భావిస్తోంది. దీనికి పాకిస్థాన్ ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్ ఐఎస్ఐ పాక్ సైన్యం నుంచి పూర్తి మద్దతు ఉన్నట్లు ఎన్ఐఏ అధికారులు తెలిపారు. ఎన్ ఐఏ డైరెక్టర్ జనరల్ సదానంద్ ప్రత్యక్ష పర్యవేక్షణలో పహల్గాం ఉగ్రదాడి నివేదిక రూపొందించారు. దాదాపు 150 మంది సాక్షులు చెప్పిన సాక్ష్యాలు, దాడి జరిగిన రీతిని వివరించే త్రీడీ రీక్రియేషన్, ఘటనా స్థలంలో దొరికిన కాట్రిడ్జెస్, బాలిస్టిక్ విశ్లేషణలు సహా పలు ఆధారాలతో ఈ నివేదిక రూపొందించినట్లు, దీనిని అతిత్వరలో కేంద్ర హోంమంత్రిత్వ శాఖను సమర్పించనున్నట్లు అధికారులు తెలిపారు. ఇది సరిహద్దు అవతల నుంచి సమన్వయంతో, పక్కా ప్రణాళికతో, చాలా జాగ్రత్తగా చేసిన ఉగ్రదాడి. ఉగ్రవాదులు బేతాబ్ లోయలో ముందుగానే ఆయుధాలను మోహరించారు. ఆ ప్రాంతంలోని ఓవర్ గ్రౌండ్ వర్కర్స్ ఉగ్రవాదులకు ఆశ్రయం ఇచ్చారు. వారికి నిఘా సమాచారాన్ని కూడా అందించారని పేరు చెప్పడానికి ఇష్టపడని ఓ సీనియర్ అధికారి తెలిపారు. పహల్గాం దాడులకు పాల్పడిన ఉగ్రవాదులు పాక్ ఆక్రమిత కశ్మీర్ పీఓకేలో ఉన్న హ్యాండ్లర్స్‌తో సంప్రదింపులు కొనసాగించారు. అంతేకాదు ఇప్పటికీ వాళ్లు దక్షిణ కశ్మీర్‌లోని కొన్ని ప్రాంతాల్లో చురుగ్గా ఉన్నట్లు తెలుస్తోంది. ఉగ్రవాదులకు సహకరిస్తున్న జాబితాను ఎన్ఐఏ రూపొంచింది. వారి నెట్‌వర్క్‌ను విచ్ఛిన్నం చేయడమే లక్ష్యంగా చట్టపరమైన, పరిపాలనా చర్యలు తీసుకోవడానికి సిద్ధమవుతోంది.ఎన్ఐఏ డైరెక్టర్ జనరల్ ఈ వారం స్వయంగా బైసరన్‌కు వెళ్లారు. దర్యాప్తు పరోగతి గురించి స్వయంగా పర్యవేక్షించారు. ఎన్ఏఐ బృందాలు ఫోరెన్సిక్ నిపుణుల సహాయంతో మరిన్ని సాక్ష్యాల కోసం ప్రయత్నిస్తోంది. అలాగే మరింత మంది సాక్ష్యాలను సేకరించేందుకు ప్రయత్నిస్తోంది.ఉగ్రదాడి జరిగిన విధానాన్ని , ఆ సంఘటనల క్రమాన్ని తెలుసుకునేందుకు ఎన్ఐఏ ప్రయత్నిస్తోంది. ఇందుకోసం ఉగ్రదాడి నుంచి బతికి బయటపడిన వ్యక్తుల వాగ్మూలాలను సేకరించడానికి అదనపు బృందాలను పంపించింది. అలాగే స్థానికులు, కీలక ప్రత్యక్ష సాక్షులను, ఫొటోగ్రాఫర్‌లను కూడా ఎన్ఐఏ ప్రశ్నిస్తోంది. పహల్గాం ఉగ్రదాడులకు పాల్పడినట్లు భావిస్తున్న ముగ్గురు అనుమానితుల స్కెచ్‌లను అధికారులు విడుదల చేశారు. వారిలో ఇద్దరు పాకిస్థానీయుల కాగా, ఒకరు భారత్‌లోని అనంత్‌నాగ్ జిల్లాకు చెందినవాడు. తల్హా భాయ్ అలీ భాయ్, హాషీమ్ ముసా పాక్‌కు చెందినవారు కాగా, ఆదిల్ హుస్సేన్ థోకర్ స్థానిక ఉగ్రవాది. ఈ ముగ్గురికి లష్కరే తోయిబాతో అనుబంధం ఉంది.ఈ ఉగ్రదాడికి సంబంధించి ప్రశ్నించేందుకు కశ్మీర్ లోయలో దాదాపు 2000 మందికి పైగా వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. అంతేకాదు ఈ ఉగ్రవాదుల ఆచూకీ తెలిపిన వారికి రూ.20 లక్షల రివార్డ్‌ను పోలీసులు ప్రకటించారు.



# ఆస్ట్రేలియాలో సార్వత్రిక ఎన్నికలు
## స్విమ్‌సూట్ ఆఫర్‌తో పోటెత్తిన ఓటర్లు

**సిడ్నీ, మే 3:** ఆస్ట్రేలియాలో శనివారం సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. ఆదేశ ప్రజలను ద్రవ్యోల్బణం, ఇళ్లకొరత, వడ్డీరేట్లలో పెరుగుదల వంటి సమస్యలు వేధిస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ వార్‌తో అవి తీవ్రం అయ్యాయి. ఈ తరుణంలో అక్కడిప్రజలు ఓటింగ్‌లోపాల్గొన్నారు. ప్రస్తుతం కౌంటింగ్ జరుగుతోంది. ప్రస్తుత ప్రధాని లేబర్‌పార్టీ నేత ఆంథోని అల్బనీస్‌వైపే మొగ్గుచూపిస్తోంది. అయితే ఎన్నికల వేళ స్విమ్‌సూట్స్, సాసేజ్‌ట్రండ్ అవుతున్నాయి. ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాలకు వచ్చిన పలు వురు స్విమ్‌సూట్స్ ధరించిన దృశ్యాలు నెట్‌లో హల్‌చల్‌చేసాయి. ఓటింగ్‌రోజున పాటించాల్సిన డ్రెస్‌కోడ్‌పై అక్కడ ఎలాంటి నిబంధనలు లేవు. గతంలో ఒడ్జీ స్మగ్లర్స్ అనే సంస్థ ఇచ్చిన ఆఫరే స్విమ్‌సూట్స్ ధరించడానికి కారణమైంది. అండర్‌వేర్‌లో ఓటేస్తూ ఫోటోదిగి సోషల్‌మీడియాలో షేర్‌చేస్తే తమ బ్రాండెడ్ స్విమ్‌వేర్‌ను ఉచితంగా ఇస్తామని గడచిన ఎన్నికల్లో ఆ సంస్థ ప్రకటించింది.ఈ ఆఫర్‌కోసం అనేకమంది రంగురంగుల అండర్‌వేర్‌లలో పోలింగ్‌కేంద్రాలకు వెళ్లి ఓటేసి ఆఫోటోలను హ్యాష్‌ట్యాగ్ స్మగ్లర్స్ డిసైడ్ అన్న ట్యాగ్‌తో పోస్టుచేసారు. ఈసారి కూడా పలువురు ఫాలో అయ్యారు. ఇక అక్కడ ఎన్నికల రోజు పోలింగ్ జరిగే ప్రాంతాల్లో ఓటర్లకు సాసేజ్ ఇస్తారు. దానిని డెమొక్రసీ సాసేజ్‌గా పిలుస్తారు. గ్రిల్‌చేసిన సాసేజ్‌ను ఒకబ్రెడ్‌ముక్కలో చుట్టి ఆనియన్స్, కెచప్‌తో గార్నిష్‌చేస్తారు. ఆస్ట్రేలియాతోపాటు విదేశాల్లో ఈ పోలింగ్‌లో పాల్గొనేవారికి వాటిని సర్వ్‌చేస్తారు. ఆదేశ ఎంబసీలతోపాటు అంటార్కిటి కాలోని రీసెర్చ్ స్టేషన్‌లోకూడా అందిసానతరు. ఈ ప్రక్రియ కోసం ప్రత్యేక వెబ్‌సైట్‌ను నిర్వహిస్తున్నారు. దేశంలోని పర్యాటకులు విదేశీ విద్యార్థులు ఎన్నికల రోజుల్లో సాసేజ్‌లను కొంటుంటారు. అది ఆస్ట్రేలియా సంస్కృతిలో గొప్ప అంశం అని భావిస్తున్నట్లు ఒక వెబ్‌సైట్ యాజ మాన్యం ప్రకటించింది. ఆదేశ దిగువసభకు 151స్థానాలుంటే ఓటర్ల సంఖ్య 18 మిలియన్లు, సెంటర్‌లెఫ్ట్ లేబర్‌పార్టీకి చెందిన అల్బనీస్ 2022నుంచి అధికారంలో ఉన్నారు. ప్రతిపక్షకూటమి నుంచి పీటర్‌డటన్ బరిలో నిలిచారు.

## ప్రారంభమైన గ్రూప్-1 పరీక్షలు

>> 9.30 గంటల్లోగా నిర్ధేశించిన పరీక్షా కేంద్రా ల్లోకి అభ్యర్థులు వెళ్ళాలి. ఆలస్యమైతే సహేతుక కారణాలు చూపితే 9.45 వరకు అనుమతిస్తారు. ఆ తర్వాత వస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించరు. గుర్తింపు కార్డు వెంట తెచ్చుకోవాల్సి ఉంది.

## మూడు రోజుల్లో వర్షాలు

>> తీగలపై పడటంతో స్తంభాలు నేలకొరిగాయి. బెల్లంకొండ మండల వ్యాప్తంగా కరెంట్ సరఫరా నిలిచింది. రాజుపాలెం మండలంలోని పిడుగురాళ్ల సత్తెన పల్లి మధ్య ప్రధాన రహదారిపై చెట్లు విరిగి పడ్డాయి. సుమారు 3 గంటల పాటు రాకపోకలు నిలిచాయి. మాచాయపాలెం, కొత్తపాలెం మార్గాల్లోనూ చెట్లు విరిగి పడటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కొన్నిచోట్ల ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లింది.

## వారం - వర్జ్యం

తేది : 04-05-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్ల పక్షం
సప్తమి ఉ.7.20
పుష్యమి మ.12.58
వర్జ్యం రా.2.22- తె.4.02
దు.సా.4.42-5.33
శుభసమయం : ఉ.6.40-7.20
రాహుకాలం - సా.4.30-6.00

## వారాఫలం

**మేషం:** ఇంటా బయటా కొద్దిపాటి సమస్యలు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. వాహనసౌఖ్యం.

**వృషభం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. బంధువుల తాకిడి పెరుగుతుంది. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

**మిథునం:** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**కర్కాటకం :** ఉద్యోగాలు సామాన్యంగా ఉంటాయి.ఆర్థిక పరిస్థితులు అనుకూలిస్తాయి. వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**సింహం:** చిన్ననాటి మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**కన్య :** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**తుల :** ఉద్యోగాలలో ప్రోత్సాహకరంగా ఉంటుంది. సన్నిహితుల నుండి శుభఆహ్వానాలు అందుతాయి.

**వృశ్చికం:** పనులలో విజయం సాధిస్తారు. విందు, వినోదాలు, శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు. వస్తుసేకరణ.

**ధనుస్సు:** వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఉద్యోగాలలో హోదాలు, పదోన్నతులు పొందుతారు.

**మకరం:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆకస్మిక ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**కుంభం:** కొన్ని పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. గృహనిర్మాణ ఆలోచనలు కలిసి రావు.

**మీనం:** కుటుంబ బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. ఉద్యోగాలలో స్థానమార్పులు.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అమరావతి పునర్నిర్మాణానికి నాంది పలకడం శుభపరిణామం:
## మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**విజయవాడ,మే3 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రధాని మోదీ పర్యటన విజయవంతం చేసిన ప్రజలకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు. అమరావతి పునర్నిర్మాణానికి నాంది పలకడం శుభపరిణామం అన్నారు. రాష్ట్ర విభజనతో రాజధాని విషయంలో వెనకబడి ఉన్నామని చెప్పారు. గత వైకాపా పాలకులు రాజధానిని నిర్వీర్యం చేశారని విమర్శించారు. అమరావతి అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించామని రాజధానితో పాటు ప్రతి జిల్లా అభివృద్ధి కోసం పనిచేస్తున్నామని వివరించారు. సీఎం చంద్రబాబు అభివృద్ధి సంక్షేమాన్ని రెండు కళ్లలా చూస్తున్నారు. రాష్ట్రంలో 11 ఎంఎస్ఎంఈ పార్కులు ప్రారంభించినట్లు చెప్పారు. మరో 39 పార్కుల ఏర్పాటుకు నిధులు సిద్ధం చేసినట్లు తెలిపారు. యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించడమే కూటమి లక్ష్యమన్నారు. అమరావతి పునర్నిర్మాణం తెలుగుజాతికి ఆత్మవిశ్వాసాన్ని అందించిందని తెదేపా నేత ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. రాజధానికి అండగా ఉంటామన్న ప్రధాని వ్యాఖ్యలపై ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయని పేర్కొన్నారు. అమరావతిలో ఇకపై రాష్ట్రానికి వచ్చే పెట్టుబడుల హోరు వినిపిస్తుందని తెలిపారు. వచ్చే మూడేళ్లలో ప్రయోజనాలు ప్రజలకు దక్కుతాయని వివరించారు. రైతుల ఆనందబాష్పాల సాక్షిగా సభ విజయవంతమైందని పేర్కొన్నారు. జగన్ తన అహంకారం, దురుద్దేశంతో అమరావతిని విధ్వంసం చేశారని విమర్శించారు.

## వ్యవసాయ భూములు, స్థిరాస్తులు, లీజులు, లైసెన్స్‌లు నియామకాలు2003 సవరణలతో జిఓ 139 విడుదల

**విజయవాడ,మే3,ప్రభాతవార్తప్రతినిధి:** దేవాదాయశాఖకు చెందిన వ్యవసాయ భూములు, స్థిరాస్తులు, లీజులు, లైసెన్స్‌లు నియామకాలు2003కు సవరణలు చేస్తూ ప్రభుత్వం జిఓ ఎంఎస్ నెంబరు 139ని విడుదల చేసింది.

20 ఏళ్లు ఏ సంస్థ, సేవా ట్రస్టులు ఆయా ఆలయాలకు సేవలందిస్తున్నట్లు గుర్తిస్తే ఆయా సంస్థలకు భూములు వేలం పాట ద్వారా కాకుండా ప్రభుత్వం నేరుగా లీజుకు ఇచ్చే అవకాశం ఈ సవరణ

ద్వారా కలుగుతుంది. ఇప్పటి వరకు మూడేళ్ల పాటు దేవాదాయశాఖ తమ ఆస్తులను లీజుకు ఇచ్చే అవకాశం

ఉండేది. ప్రభుత్వం ప్రస్తుతం తీసుకొచ్చిన సవరణ ద్వారా 20 ఏళ్ల సేవ పేరుతో ఆయా ఆస్తులను వేలం పాట ద్వారా కాకుండా, నేరుగా లీజుకు ఇవ్వనుంది.

## అమరావతి అభివృద్ధి చెందడం తథ్యం: బిజెపి ఎమ్మెల్యేలు

**విజయవాడ మే3 ప్రభాతవార్త ప్రతినిధి:** ఐదేళ్ల వైకాపా పాలనలో అప్పుల కుప్పగా మారిన రాష్ట్రాన్ని తిరిగి స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మార్చే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుందని భాజపా ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఆదినారాయణ రెడ్డి స్పష్టం చేశారు. మరో ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజుతో కలిసి ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడారు. అమరావతి పున ఃప్రారంభ వేడుక విజయవంతం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఏపీని అన్ని విధాల ఆదుకుంటామని రాష్ట్ర ప్రజలకు భరోసా ఇచ్చిన ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో అమరావతి అభివృద్ధి చెందడం తథ్యమని విష్ణుకుమార్ రాజు తెలిపారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూనే అభివృద్ధికి పెద్దపీట వేస్తోందన్నారు.

## జగన్ అమరావతిని అభివృద్ధి చేద్దామంటే కోర్టులకెళ్లి అడ్డుకున్నారు : అంబటి

**విజయవాడ.మే3,ప్రభాతవార్తప్రతినిధి:**అమరావతి పున: ప్రారంభ సభలో సిఎం చంద్రబాబు,మంత్రి లోకేష్ అసత్యాలు చెప్పారని మాజీ మంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. అమరావతి ఒక అంతులేని కథ. అమరావతి నిర్మించడంలో చంద్రబాబు అట్టర్ ప్లాప్ అయ్యారని మండిపడ్డారు.అమరావతి కోసం గత చంద్రబాబు ప్రభుత్వంలో 41 వేల కోట్లకు పైగా టెండర్లు పిల్చి 5500 కోట్లు ఖర్చు చేశారు. గత ఐదు సంవత్సరాల చంద్రబాబు పాలనలో అమరావతి భ్రమరావతి అయింది...అందుకే చంద్రబాబును చిత్తుచిత్తుగా ఓడించారు అని ఆయన తెలిపారు. 10 సంవత్సరాలు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా విభజన చట్టంలో అవకాశం కల్పించారు. చంద్రబాబును అక్కడ తంతే ఇక్కడికి వచ్చి పడ్డాడు. లక్ష కోట్లతో అద్భుతమైన నగరాన్ని నిర్మించడానికి మన రాష్ట్రంలో ఆర్థిక వనరులు ఉన్నాయా అని ప్రశ్నించారు. చంద్రబాబు అమరావతి పేరుతో అందిరిని ముంచేశారని అంబటి రాంబాబు అన్నారు.ఇక భూములు ఇచ్చిన రైతులకు చంద్రబాబు అభివృద్ధి చేసిన ప్లాట్లు కూడ ఇవ్వలేకపోయారు అన్నారు. అమరావతి విధ్వంసం చేసిన వ్యక్తి చంద్రబాబు.మేము అన్ని వాస్తవాలు చెబుతున్నాం.జగన్ అమరావతిని అభివృద్ధి చేద్దామంటే కోర్టులకు వెళ్ళి అడ్డుకునేన్నారు. చంద్రబాబు అమరావతి సెల్ఫ్ సస్టైనబుల్ నగరం అని చెప్తున్నారు...సెల్ఫ్ సస్టైనబుల్ నగరానికి 52 వేల కోట్లు ఎందుకు అప్పు చేశారు. జగన్ అప్పు చేస్తే రాష్ట్రం శ్రీలంక అయిపోతుందని తప్పుడు ప్రచారం ఏశారు. గత చంద్రబాబు ప్రభుత్వంలో అమరావతిలో శాసనసభకు రూ.2271 కోట్లు టెండరు పిలిస్తే ఇప్పుడు దాని అంచనాలు పెంచారు. ఇప్పుడు శాసనసభ నిర్మాణానికి రూ.4689 కోట్లు అంచనాలు పెంచి టెండర్లు పెంచుతున్నారు. అమరావతి పేరుతో అప్పులు తెచ్చి చంద్రబాబు దోచుకుంటున్నారు. ఒక కిలోమీటర్ రోడ్డు నిర్మాణానికి 50 కోట్లు ఖర్చు చేస్తున్నారు.వర్షం పడితే అమరావతి పరిస్థితి ఏంటో అందరికీ తెలుసని ఆయన వ్యాఖ్యానించారు.

## రాజధానికి గ్రాంట్‌ఏది? -ప్రత్యేక హోదా ఊసేలేదు - ప్రధాని మోదీ ప్రసంగంపై సిపిఐ నారాయణ విమర్శలు

**తిరుపతి,మే 3ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి పున:నిర్మాణానికి ,పలు ప్రాజెక్టుల ప్రారంభానికి విచ్చేసిన ప్రధాని నరేంద్రమోదీ ఊకదంపుడు ఉపన్యాసాలతో సరిపెట్టుకున్నారని, రాజధానికి గ్రాంట్,ప్రత్యేక హోదా ఊసేలేదని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ విమర్శించారు. అమరావతి పర్యటనకు విచ్చేసిన మోదీ రాష్ట్రప్రయోజనాలు, అభివృద్ధి,స్టీల్‌ప్లాంట్ తదితర అంశాలపై ఎలాంటి ప్రకటన చేయలేదన్నారు. పదేళ్ళక్రిందట వేసిన శంకుస్థాపన రాయి గురించి కూడా గుర్తుచేసుకోలేకపోయారని మండిపడ్డారు. శనివారం తిరుపతిలోని సిపిఐ కార్యాలయంలో కె.నారాయణ మీడియాతో మాట్లాడారు. పదేళ్ళనాడు అమరావతి రాజధాని ప్రారంభమై ఉంటే నేడు బ్రహ్మాండంగా ఉండేదని, అప్పుడు సిఎం చంద్రబాబునాయుడు సహకరించక,ఆ తరువాత జగన్మోహన్‌రెడ్డికి సూచంచకపోయాడని ఎద్దేవాచేశారు.

కనీసం రాజధాని పున:ప్రారంభానికి మలిసారి వచ్చిన సందర్భంలో స్పష్టమైన గ్రాంట్ ప్రకటించలేదని, కేవలం ఉపన్యాసం ఇచ్చిపోవడానికే వచ్చాడని ఆయన వ్యంగ్యంగా మట్లాడారు. రాష్ట్రప్రయోజనాలు, కావలసిన అభివృద్ధి, నిధులను, ప్రత్యేక హోదా అంశాన్ని లెవనెత్తి తీసుకోవాల్సిన బాధ్యత సిఎం చంద్రబాబు,డిప్యూటీ సిఎం పవన్‌కు ఉందన్నారు.భిక్షం కాదని ప్రత్యేక హోదా సాధించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రప్రయోజనాలతో సంబంధం లేకుంఆడ ప్రదాని పర్యటన కేవలం షోచేసి వెళ్ళాడని, పాలకులు ప్రయోజనాలు అడిగి తీసుకోలేకపోయారని నారాయణ అన్నారు.

# తిరుమల సమాచారం

## తిరుమలలో ఈదురు గాలులు పాపవినాశనంలో కూలిన చెట్లు



**తిరుమల,మే 3ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో శనివారం సాయంత్రం ఒక్కసారిగా బలమైన ఈదురుగాలులు వీచాయి. వాతావరణంలో మార్పుతో ఆకాశం మేఘావృతమైనా చిరుజల్లులు కూడా కరువయ్యాయి. అయితే సాయంత్రం బలమైన ఈదురుగాలులు వీయడంతో పాపవినాశనంలో చెట్లు కూకటివ్రేళ్ళతో నేలకొరిగాయి. అక్కడే ఉన్న దుకాణాలు, భక్తులకు ఎలాంటి ప్రమాదం లేదు. దీంతో సమాచారం అందుకున్న టిటిడి అటవీశాఖ సిబ్బంది అక్కడకు చేరుకుని చెట్లను తొలగించారు. ఇప్పటికే తిరుమలలో కూడా ఉష్ణోగ్రత విపరీతంగా ఉంది. 41డిగ్రీలు నమోదుకావడంతో ఎండ వేడికి భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. టిటిడి అధికారులు ఆలయం పరిసరాల్లో, తిరుమలలో భక్తులసంచారం ఉన్నచోట్ల చలువపందిళ్ళు వేసి కాస్త ఉపశమనం కల్పిస్తున్నారు. ఆలయం మాఢవీధుల్లో కూల్‌పెయింట్, నీళ్లట్యాంకర్లతో చల్లడం చేస్తుండటంతో భక్తులకు కాస్త ఉపశమనంగా మారింది.

## వెంకన్న ఆశీస్సులతో అందరికీ శుభాలు కలగాలి



**తిరుమల,మే 3ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచిజరగాలని స్వామి వారిని ప్రార్థించినట్లు పలువురు ప్రముఖులు తెలిపారు. శనివారం ఉదయం రాష్ట్రహైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర రావు కుటంబంతో, సినీగాయని ఉష,రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యశాఖ కార్యదర్శి యువరాజ్ విఐపి బ్రేక్‌లో వేర్వేరుగా శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వారాంతం, వేసవి సెలవుల్లో భారీగా భక్తులు - శ్రీవారి దర్శనానికి 20 గంటలు

**తిరుమల,మే 3 ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిసెలవులకు తోడు వారాంతపుకావడం,శని ఆదివారాలు సెలవు రావడంతో ఏడుకొండల వెంకన్న దర్శనానికి భక్తులు భారీగా చేరుతున్నారు. శనివారం ఉదయానికి అనూహ్యంగా టోకెన్‌లేని సర్వదర్శనం కోసం భక్తులు దేశం నలుమూలల నుంచి తరలివస్తున్నారు. శనివారం మధ్యాహ్నానికి వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లలోని 32 కంపార్టుమెంట్లు నిండిపోయి భక్తులు వెలుపల క్యూలైన్లలో బారులుతీరారు. స్వామివారి సర్వదర్శనానికి శనివారం మధ్యాహ్నానికి 20గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశ దర్శనానికి ఆరుగంటలపైగానే భక్తులు నిరీక్షిస్తున్నారు. శనివారం సాయంత్రం వరకు 46వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. సాధారణంగా శని,ఆదివారాలు భక్తులు భారీగా తిరుమలకు వస్తారు. తిరుమలేశునికి ఎంతో ముఖ్యమైన శనివారంరోజు స్వామివారిని దర్శించుకుంటే రెట్టింపు ఆశీస్సులు లభిస్తాయనేది భక్తుల ప్రగాఢ విశ్వాసం.

శ్రీవారి దర్శనానంతరం ఆలయం వెలుపలకు వచ్చిన భక్తులు లడ్డూలకోసం వితరణశాలలో క్యూలైన్లలో బారులు తీరారు. ఉదయం వేళ సర్వదర్శనం భక్తులు దర్శనానికి వస్తుండటంతో లడ్డూకౌంటర్లు కిటకిటలాడుతున్నాయి.

## వేడుకగా సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణం

**ఇంద్రకీలాద్రి, మే 3, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో వైశాఖమాసం శుద్ధ షష్ఠి సందర్భంగా శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివార్ల కల్యాణోత్సవం శనివారం వేడుకగా నిర్వహించారు. కళావేదికపై ముందుగా వేంచేపు చేసిన శ్రీ స్వామి అమ్మవార్లకు కళ్యాణోత్సవంలో భాగంగా వేదమంత్రాలు, మంగళవాయిద్యాలు, భక్తుల జయజయ నాదాల నడుమ మంగళసూత్రధారణ గావించారు. అనంతరం శ్రీ స్వామివార్లకు అమ్మవార్లకు ధూప, దీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.దుర్గమ్మ ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనుల నిమిత్తం ఈనెల 6 నుండి 8 వరకు ఘాట్‌రోడ్డు మూసివేస్తున్నట్లు ఇఒ కె రామచంద్రమోహన్ తెలిపారు. ఘాట్‌రోడ్డుపై కొండచరియలకు మెష్ వేస్తున్నట్లు తెలిపారు. భక్తులు ఈ విషయాన్ని దృష్టిలో వుంచుకుని కనకదుర్గానగర్ నుండి దుర్గమ్మవారి ఆలయానికి చేరుకోవాలన్నారు.

దుర్గమ్మవారి ఆలయంలో కళావేదికపై శనివారం సాయంత్రం తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రికి చెందిన బృందం శ్రీ రామ కంజిర కథ సంస్థకు చెందిన ప్రఖ్యాత జానపద కళాకారుడు విభూతి రామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో శివలీలలు, మల్లేశ్వరుని మహిమలు, కిరాతార్జునీయం, అర్జునునికి పాశుపతాస్త్రం అనుగ్రహించడం వంటి ఘటనలను హృద్యంగా, రాగరంజితంగా గానం చేసి భక్తులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా వారికి శ్రీ దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేసి, ప్రసాదం, మెమొంటోలు అందించారు. వేదాశీర్వ చనాలందించారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
స్ట్రెస్సడ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క రూల్స్ లోని రూల్ 8 (6) నిబంధనల అనుసరించి జారీ చేయడమైనది.

టు, ఋణగ్రహీతలు & హామీదారులు : రిజిస్టర్డ్ చిరునామా: చంద్రశ్రీ వేర్‌హౌసింగ్ అండ్ లాజిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, కేరాఫ్ మెస్సర్స్ శ్రీవల్లి షిప్పింగ్ & ట్రాన్స్‌పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్, ప్లాటు నెం.90/91, సర్వే నెం.85, మొదటి అంతస్తు, బ్లాకు-డి, ఆటోనగర్, గాజువాక, విశాఖపట్నం-500012. కమ్యూనికేషన్ చిరునామా: చంద్రశ్రీ వేర్‌హౌసింగ్ అండ్ లాజిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, డి.నెం.23-22-21, రెండవ అంతస్తు, శివాలయం వీధి, వన్ టౌన్ గాంధీ విగ్రహం వద్ద, విశాఖపట్నం-530001. ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ డైరక్టర్ మరియు వ్యక్తిగత హామీదారు శ్రీ పోలిన వెంకట రవి కిరణ్, తండ్రి: పి.బాబూరావు (డైరక్టర్/వ్యక్తిగత హామీదారు), #58-21-7/1, ఎపిఎస్ఇబి కాలనీ, హ్యాపీ హోమ్స్ అపార్ట్‌మెంట్స్ ఎదురుగా, బుచ్చిరాజుపాలెం, గోపాలపట్నం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530027. 2వ డైరక్టర్ మరియు వ్యక్తిగత హామీదారు శ్రీమతి పోలిన పావని, భర్త: శ్రీ పి.వి.కిరణ్, (డైరక్టర్/వ్యక్తిగత హామీదారు), #58-21-7/1, ఎపిఎస్ఇబి కాలనీ, హ్యాపీ హోమ్స్ అపార్ట్‌మెంట్స్ ఎదురుగా, బుచ్చిరాజుపాలెం, గోపాలపట్నం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530027 మరియు వ్యక్తిగత హామీదారు మరియు తనఖాదారు శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య, డోర్ నెం.#28-1-90/11, శాంతినగర్, 5వ లేన్, డా॥విజయ భాస్కరరెడ్డి గారి ఇంటి ఎదురుగా, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా-534001.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది.05-09-2022న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.28-08-2022 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.2,78,35,568.74/- (అక్షరాల రెండు కోట్ల డెబ్బై ఎనిమిది లక్షల ముప్పై ఐదు వేల ఐదు వందల అరవై ఎనిమిది రూపాయల డెబ్బై నాలుగు పైసలు మాత్రమే) + తేది.29.08.2022 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.22.12.2022న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది. 28-12-2022న (ఆంధ్రజ్యోతి : విశాఖపట్నం + తిరుపతి + ఏలూరు జిల్లా ఎడిషన్ (తెలుగు) మరియు ది హిందూ: విశాఖపట్నం + విజయవాడ ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది.05-09-2022న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**తనఖాలో గల స్థిరాస్తుల వివరములు**

1) రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.976/2000, తేది.06.07.2000 ప్రకారం, నాయుడుపేట యస్ఆర్ఓ, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా (ఒరిజినల్)
2) రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.1606/2004, తేది.08.10.2004 ప్రకారం, నాయుడుపేట యస్ఆర్ఓ, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా (ఒరిజినల్)
3) రిజిస్టర్డ్ సప్లిమెంటరీ అగ్రిమెంట్ నెం.11941/2016, తేది.24.12.2016 ప్రకారం, యస్ఆర్ఓ ఏలూరు (ఒరిజినల్)
4) రిజిస్టర్డ్ మెమోరాండం ఆఫ్ డిపాజిట్ టైటిల్ డీడ్స్ నెం.1214/2019, తేది.27.05.2019 ప్రకారం, యస్ఆర్ఓ నాయుడుపేట, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా (ఒరిజినల్)

నెల్లూరు జిల్లా, యస్ఆర్ఓ నాయుడుపేట, ఒజిలి మండలం, వెంకటాద్రిపాలెం గ్రామ పంచాయితీ, రాజుపాలెం గ్రామం, సర్వే నెంలు.13-1, 15-1, 1-1పి, 14-1, 14-2, 14-2బి, 19-1, 19-2, 19-3, 21-1 మరియు 21-2లోని 6,73,559 చ॥గ॥లు భూమి ఆస్తి హద్దులు: తూర్పు: నేషనల్ హైవే 5 (ప్రస్తుతం ఎన్‌హెచ్-16), దక్షిణం: గవర్నమెంట్ డొంక మరియు ఇతరుల భూమి, పడమర: పెదపరియ గ్రామం, ఉత్తరం: టి.వి.రామ్మూర్తి నాయుడు మరియు ఇతరుల భూమి.

శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున గల సర్వే నెం.15-1, 13-1 మరియు 14-1 లోని మొత్తం 22,787 చ॥గ॥లను 78 ప్లాట్లుగా (1188, 1189, 1190, 1200, 1201, 1202, 1203, 1204, 1049, 1048, 1047, 1046, 1045, 1044, 1043, 1042, 1050, 1051, 1052, 1053, 1048, 1037, 1036, 1035, 1034, 1033, 1032, 1031, 1030, 946, 947, 230, 231, 232, 233, 234, 235, 236, 237, 238, 239, 240, 134, 135, 132, 133, 159, 160, 158, 101, 100, 96, 97, 98, 99, 79, 1377, 1378, 1376, 1379, 77, 78, 80, 81, 82, 83, 84, 85, 86, 87, 88, 89, 90, 91, 92, 93, 94, 95) విభజించబడినది వాటిలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నకు తనఖా చేయబడిన సమాన తనఖాలో వున్న 20 ప్లాట్లు 6328.02 చ॥గ॥ల కొలతలతో గల ఐటెమ్ నెం.1 నుండి 20 వరకు గల ప్లాట్లు శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు.

ఐటెమ్ నెం.1: ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సనిస్టీ నందు ప్లాటు నెం.230లోని 377.77 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.231, దక్షిణం: 33 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాటు నెం.229, ఉత్తరం: ప్లాటు నెం.241.

ఐటెమ్ నెం.2: ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సనిస్టీ నందు ప్లాటు నెం.232లోని 336.22 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.233, దక్షిణం: 33 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాటు నెం.231, ఉత్తరం: ప్లాటు నెం.239.

ఐటెమ్ నెం.3: ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సనిస్టీ నందు ప్లాటు నెం.233లోని 377.77 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.234, దక్షిణం: 33 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాటు నెం.232, ఉత్తరం: ప్లాటు నెం.238.

ఐటెమ్ నెం.4: ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సనిస్టీ నందు ప్లాటు నెం.234లోని 377.77 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.235, దక్షిణం: 33 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాటు నెం.233, ఉత్తరం: ప్లాటు నెం.237.

ఐటెమ్ నెం.5: ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సనిస్టీ నందు ప్లాటు నెం.1030లోని 241.44 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.1029, దక్షిణం: 33 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర: 33 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాటు నెం.1031.

ఐటెమ్ నెం.6: ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సనిస్టీ నందు ప్లాటు నెం.1031లోని 200.22 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.1028, దక్షిణం: ప్లాటు నెం.1030, పడమర: 33 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాటు నెం.1032.

ఐటెమ్ నెం.7: ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సనిస్టీ నందు ప్లాటు నెం.1032లోని 200.22 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.1027, దక్షిణం: ప్లాటు నెం.1031, పడమర: 33 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాటు నెం.1033.

ఐటెమ్ నెం.8: ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సనిస్టీ నందు ప్లాటు నెం.1035లోని 200.22 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.1024, దక్షిణం: ప్లాటు నెం.1034, పడమర: 33 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాటు నెం.1036.

ఐటెమ్ నెం.9: ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సనిస్టీ నందు ప్లాటు నెం.1036లోని 200.22 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.1023, దక్షిణం: ప్లాటు నెం.1035, పడమర: 33 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాటు నెం.1037.

ఐటెమ్ నెం.10: ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సనిస్టీ నందు ప్లాటు నెం.1037లోని 200.22 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.1022, దక్షిణం: ప్లాటు నెం.1036, పడమర: 33 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాటు నెం.1038.

ఐటెమ్ నెం.11: ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సనిస్టీ నందు ప్లాటు నెం.1188లోని 275.61 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.1201, దక్షిణం: ప్లాటు నెం.1189, పడమర: 33 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: 33 అ॥ల వెడల్పు రోడ్డు.

ఐటెమ్ నెం.12: ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సనిస్టీ నందు ప్లాటు నెం.1189లోని 234.08 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.1201, దక్షిణం: ప్లాటు నెం.1190, పడమర: 33 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాటు నెం.1188.

ఐటెమ్ నెం.13: ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సనిస్టీ నందు ప్లాటు నెం.1190లోని 268.88 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.1200, దక్షిణం: ప్లాటు నెం.1191, పడమర: 33 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాటు నెం.1189.

ఐటెమ్ నెం.14: ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సనిస్టీ నందు ప్లాటు నెం.1202లోని 654.13 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: 60 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం: 33 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర: ప్రహరీగోడ, ఉత్తరం: ప్లాటు నెం.1203.

ఐటెమ్ నెం.15: ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సనిస్టీ నందు ప్లాటు నెం.1203లోని 577.55 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: 60 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాటు నెం.1202, పడమర: ప్రహరీగోడ, ఉత్తరం: ప్లాటు నెం.1204.

ఐటెమ్ నెం.16: ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సనిస్టీ నందు ప్లాటు నెం.1204లోని 515.67 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: 60 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాటు నెం.1203, పడమర: ప్రహరీగోడ, ఉత్తరం: ప్లాటు నెం.1205.

ఐటెమ్ నెం.17: ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సనిస్టీ నందు ప్లాటు నెం.1376లోని 272.51 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.1379, దక్షిణం: ప్లాటు నెం.1377, పడమర: 33 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్రహరీగోడ.

ఐటెమ్ నెం.18: ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సనిస్టీ నందు ప్లాటు నెం.1377లోని 211.55 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.1378, దక్షిణం: 33 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర: 33 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాటు నెం.1376.

ఐటెమ్ నెం.19: ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సనిస్టీ నందు ప్లాటు నెం.1378లోని 211.55 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: 33 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం: 33 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాటు నెం.1377, ఉత్తరం: ప్లాటు నెం.1379.

ఐటెమ్ నెం.20: ఐటెమ్ ఎ తెలిపిన షెడ్యూల్ ఆస్తిలో తెలుపబడిన మెస్సర్స్ శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [CIN: U70102TG2015PTC102024] వారి వెంచర్డ్ టైటిల్డ్ సనిస్టీ నందు ప్లాటు నెం.1379లోని 394.44 చ॥గ॥లు భూమి అన్ని కామన్ ఏరియాలు మరియు ఎమినిటీస్‌తో గల భూమి శ్రీ తుంపటి అధికారి, తండ్రి: లేటు టి.తాతయ్య గారి పేరున కలదు. (టెక్నికల్ లేఅవుట్ పేటరన్ (టిఎల్‌పి) నెం.161/2016/జి మరియు ఎల్ఆర్.డి.డిస్.నెం.2293/2016/జి, తేది:23-09-2016, డిటిసిపి అప్రూవ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకారం. హద్దులు: తూర్పు: 33 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాటు నెం.1378, పడమర: ప్లాటు నెం.1376, ఉత్తరం: ప్రహరీగోడ.

తేది: 30-04-2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
స్ట్రెస్సడ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

టు,
ఋణగ్రహీత చిరునామా: శ్రీ సన్నాల శేషగిరి రావు, తండ్రి : నాగమునీంద్ర రావు, డి.నెం.15-8-1, పాత 13వ వార్డు, ప్రస్తుతం 19వ వార్డు, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా. వేరొక చిరునామా: శ్రీ సన్నాల శేషగిరి రావు, తండ్రి : నాగమునీంద్ర రావు, డి.నెం. 1/270-10, మఠం వీధి, బంగ్లా హై స్కూల్ ప్రక్కన, పెడన, కృష్ణాజిల్లా - 521366.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది.08-06-2022న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.08-06-2022 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.40,82,764/- (అక్షరాల నలభై లక్షల ఎనభై రెండు వేల ఏడు వందల అరవై నాలుగు రూపాయలు మాత్రమే) + తేది.09.06.2022 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.07.12.2022న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది. 13-12-2022న (సాక్షి : భీమవరం డివిజన్ (పశ్చిమగోదావరి)(తెలుగు) మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ : తాడేపల్లిగూడెం ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది.08-06-2022న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తి వివరములు**

రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.7814/2021, తేది.12.10.2021 ప్రకారం శ్రీ సన్నాల శేషగిరి రావు గారు తనఖా పెట్టిన స్థిరాస్తి : ఐటమ్-1: పశ్చిమగోదావరి జిల్లా, గునుపూడి ఎస్ఆర్ఓ పరిధిలో, భీమవరం మండలం, భీమవరం మున్సిపల్ పరిధిలో, గునుపూడి గ్రామం వద్ద ఆర్.ఎస్.నెం.317/13 లోని ఎ.1.56 సెంట్లు లోని పడమర వైపు ఎ.0.20 సెంట్లు మొత్తంలో 426 చ॥గ॥లలోని పడమర వైపు 116 చ॥గ॥లు. దీని మధ్యలో 108.78 చ॥గ॥లు విస్తీర్ణం గల స్థలం అందు డి.నెం.15-8-1తో గల ఆర్‌సిసి స్లాబ్ రూఫ్ నివాస భవనం యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు: దిగువ తెలిపిన ఐటమ్ నెం.2, పడమర : మున్సిపల్ రోడ్డు, దక్షిణం: షేక్ అబ్దుల్ అజీజ్ గారికి అమ్మిన భవనం భాగం, ఉత్తరం : షేక్ ఇస్మాయిల్ గారికి అమ్మిన స్థలం కొంతమేర మరియు షేక్ అసిఫ్ బాషా గారికి అమ్మిన స్థలం కొంతమేర.

ఐటమ్-2 (దారి): పశ్చిమగోదావరి జిల్లా, గునుపూడి ఎస్ఆర్ఓ పరిధిలో, భీమవరం మండలం, భీమవరం మున్సిపల్ పరిధిలో, గునుపూడి గ్రామం వద్ద 21.66 చ॥గ॥ల మొత్తంలో 7.22 చ॥గ॥ల 1/3వ వంతు అనిర్దేశ్యపు వాటా. హద్దులు: తూర్పు: షెడ్యూలు ఆస్తి లోని ప్రహరీ గోడ ఆ తరువాత సుల్తానల్ అరెఫీన్ మరియు ఇతరుల స్థలం - 78'.00", పడమర : షేక్ హనీఫ్, షేక్ అబ్దుల్ అజీజ్ మరియు షేక్ అసిఫ్ బాషా గార్లకు అమ్మిన భవనం భాగం కొంతమేర మరియు ఐటమ్ నెం.1 కొంతమేర మరియు అమ్మిన స్థలం, దక్షిణం : మసీదు షెడ్ గోడ మరియు సుంకు సాయి పవన్ కుమార్ గారి స్థలం - 2'.06", ఉత్తరం : మున్సిపల్ రోడ్డు - 2'.06".

ఐటమ్‌లు 1 మరియు 2ల మొత్తం విస్తీర్ణం : 116 చ॥గ॥లు.,

తేది: 03-08-2024, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# అధ్యయనం శూన్యం..ఆరాటం ఘనం

భారత పార్లమెంట్ జాతీయ ఆనకట్టల భద్రతా ప్రాధికార సంస్థను (ఎన్‌డిఎస్ఎ)ను రాజ్యాంగంలోని 246 ప్రకరణ ప్రకారం ఏడో షెడ్యూల్‌లోని ఉమ్మడి జాబితాలోని ఎంట్రీ 56,97లను ఉపయోగించి 2021లో రూపొందించారు. ఎన్‌డిఎస్‌ఏ ఒక కేంద్ర నియంత్రణ సంస్థగా ఉంటుంది. డ్యామ్‌భద్రత, ప్రమాణాలు అమలు చేయిస్తుంది. డ్యామ్ భద్రతకు మార్గదర్శకాలు రాష్ట్రాలమధ్య భద్రతావివాదాలు పరిష్కరిస్తుంది. డ్యామ్‌ల ప్రమాదాలు నివారణకు ప్రమాదాల మూల్యాంకనం చేయడం భద్రత చర్యలపై సలహాలుఇస్తుంది. లోక్‌సభలో 2ఆగస్టు 2019,రాజ్యసభలో 8 డిసెంబరు 2021లో ఆమోదం తెలుపగానే భారత రాష్ట్రపతి 13డిసెంబరు 2021లో గెజిట్ ప్రకటించారు. ఎన్‌డిఎస్‌ఏ 8డిసెంబరు 2021లో అమలులోకి రాగా భారత జలశక్తి మంత్రిత్వశాఖ 18ఫిబ్రవరి 2022లో ఎన్‌డిఎస్‌ఎ సంస్థకు అస్థిత్వంకల్పించింది. జాతీయ డ్యామ్ సేఫ్టీచట్టం ఉద్దేశ్యం డ్యామ్‌లవైఫల్యం వల్ల కలిగే విపత్తులను నివారించేందుకు, డ్యామ్‌లను సమర్థవంతంగా పర్యవేక్షించడం, తనిఖీచేయడం నిర్వహించడం, రక్షణచర్యలు తీసుకోవడం ద్వారా మానవ జీవనం, ఆస్థి, పర్యావరణం రక్షించే శక్తివంతమైన ఒక ప్రాధికార సంస్థను స్థాపించడమే ఈ చట్టం వెనుక ఉన్న ప్రాధన్యత ఉద్దేశ్యం. ఎన్‌డిఎస్‌ఏ చట్టం ప్రకారం 17 ఫిబ్రవరి 2022లోనే డ్యామ్ భద్రతకు సంబంధించిన విధి విధానాలను మార్గదర్శకాలను డ్యామ్‌ల ప్రమాణాలు ఆచరించదగినవి రూపొందించారు. కాళేశ్వరంకోసం ఎన్‌డిఎస్‌ఏ వేసినకమిటీలో చంద్రశేఖర్ అయ్యర్‌తోపాటు అమితాబ్‌మీనా, బిమన్నా, యుఎస్ విద్యార్థి, రాహుల్ కమార్‌సింగ్, ఆర్‌జిపాటిల్, ఎస్‌కెశర్మ ఆర్ చిత్ర సభ్యులుగా ఉన్నారు. కాళేశ్వరం నిపుణులు సూచించిన ఏ పని తెలంగాణ నీటిపారుదలశాఖ చేపట్టక పోగా ప్రాజెక్టుస్థలాలో గ్రౌటింగ్ చేసి వాస్తవాలు వెల్లడికాకుండా తాత్కాలికంగా క్షేత్రస్థాయిలో భూభౌతిక పరిస్థితి అధ్యయనం చేయకుండా అడ్డంకులు సృష్టించారు.

సాగరమున్నా తీరనిది నీ దాహమురా..... కోకిలగానం కాకిపాడితే ద్రోహమురా" ఆచార్య ఆత్రేయ అన్నట్లు గోదావరి,కృష్ణా వాటి ఉపనదుల జలరాశుల పరవళ్లు తొక్కే తెలంగాణ గడ్డపై ఉన్న ప్రజలకు గొంతు తడుపుకోని పరిస్థితి దాపురించింది.. కాంట్రాక్టు సొమ్ముల కోసం లోపభూయిష్ఠ నిర్మాణాలు చేపట్టిన నీటిపారుదల శాఖ ఇంజినీర్లు ఎసిబి కేసుల్లో ఇరుక్కొనే సంకట పరిస్థితి నెలకొంది. పిసిఘోష్ నివేదిక వెలువడితే కాళేశ్వరం ఇఎన్‌సి హారీరామ్ బాటలో ఐఎఎస్‌లు, ఇంజనీర్లు కటకటాల వెనుకకుపోయే ప్రమాదం కూడా ఉంది. కాళేశ్వరం లిఫ్ట్ఇరిగేషన్ పథకం వైఫల్యంపై జాతీయ ఆనకట్టల ప్రాధికారసంస్థ తుదినివేదిక ఇచ్చిన తరువాత వాస్తవాలు మరుగునపడేందుకు తెలంగాణ వ్యాప్తంగా జరుగుతున్న వాదోపవాదాలతో రాజకీయలు వేడెక్కినాయి. తెలంగాణ నీటిపారుదల శాఖమంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కాళేశ్వరం కూలిన పాపం ముమ్మాటికి బిఆర్ఎస్‌దే అని నిందించారు. రోడ్లు భవనాలుశాఖ మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి ఒకడుగు ముందుకు వేసి "బుద్ది ఉన్నోడు మళ్ళీ కాళేశ్వరం మరమ్మతు కోరడు" అంటూ ఖరాఖండిగా ఆ ప్రాజెక్టు తెల్లఏనుగు అని సంకేతం ప్రజలకు ఇచ్చారు. బిఆర్ఎస్ నాయకుడు కాళేశ్వరం నిర్మాణ సమయంలో నీటిపారుదలశాఖ మంత్రిగా వ్యవహరించినా హరీష్‌రావు తుమ్మడిహట్టి వద్ద ప్రాజెక్టు కట్టుకోవడానికి ఒప్పందంలేదు, డిపిఆర్‌లేదు,కానీ టెండర్లు పిలిచింద్రు ఎక్కడో పోయి చేవెళ్ళ కాడ తవ్వుతరు, మెదక్ జిల్లా సిద్ధిపేట వద్ద తవ్వింద్రుఅసలు తుమ్మడిహట్టి వద్ద ఒక్క తట్టెడు మట్టి ఎత్తిపోయలేదుకాంగ్రెస్ తప్పుచేసింది అంటూ కాంగ్రెస్‌ను నిందిస్తారు. మీరు చేసిన తప్పును సవరించడానికి మేం కాళేశ్వరంతో ప్రయత్నం చేశాం. తుమ్మడిహట్టి వద్ద వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17డిసెంబర్ 2008 లో ప్రాణహిత చేవెళ్లకు శంకుస్థాపన చేశారు. 2007లోనే అంతకు ముందే టెండర్లు పిలిచారు కూడా, నాలుగేళ్లలో ప్రాణహిత చేవెళ్ల పూర్తి చేస్తామని ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ ప్రకటించారు. కానీ ఏడేళ్ల అధికారంలో ఉన్నా మహారాష్ట్రలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా కనీసం రెండు ప్రభుత్వాలు కలిసి

భాగ్యనగర్ భాస్కర్ కుమార్

అంతరాష్ట్ర ఒప్పందం చేసుకోలేదు. 2012 నాటికి ఆనాటినప్రభుత్వం తుమ్మడిహట్టి ప్రాజెక్టు నిర్మించక పోగా సర్వేఅండ్ మోబిలైజేషన్ అడ్వాన్స్‌ల పేరుతో రూ. 1426 కోట్లు పనిచేయకుండానే అడ్వాన్సులు కాంట్రాక్టరుకు నిధులు ముట్టజెప్పారు. ఆ నాలుగు ఏళ్లలో భూసేకరణ వంటి పనికోసం రూ.160కోట్లు వ్యయం చేశారు. ఆ దోపిడిలో నేటి నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆనాటి నీటి



పారుదలశాఖ మంత్రి సుదర్శన్‌రెడ్డిలు కూడా బాధ్యులే అంటూ హరీష్‌రావు ఆరోపిస్తూ రంగంలోకి దిగారు. తుమ్మడిహట్టిలో 160 టిఎంసిల నీరులభ్యత కాదని సిడబ్ల్యుసి ఇచ్చిన నివేదిక ఆధారంగానే కాళేశ్వరం ప్రతిపాదించామని ఇది కేంద్ర ప్రభుత్వ సంస్థ వ్యాప్కోస్ సూచించిన స్థలమే అంటూ హరీష్‌రావు వాదిస్తున్నారు. తుమ్మడిహట్టి వద్ద కడితే కాంగ్రెస్‌కు పేరు ప్రతిష్టలు వస్తాయని కేవలం కీర్తి కండూతి, కాంట్రాక్టర్ల నుంచి డబ్బులు దండుకోవడానికి బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టు సైట్ మార్చినట్లు కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నుంచి మొదలు బూత్‌లెవల్ కాంగ్రెస్ కార్యకర్తలు విమర్శిస్తున్నారు. కాళేశ్వరం నిర్మాణ లోపాలను ఎన్‌డిఎస్, విజిలెన్స్ నివేదికలు తప్పుపట్టాయి. ఎల్అండ్ టి సంస్థ మేడిగడ్డ లోపాలను పునరుద్దరణ చేయాలని కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్‌ప్రాజెక్టు నిర్మాణంలో భారీగానే అక్రమాలు జరిగాయని విజిలెన్స్ విచారణకు నివేదికలో పేర్కొంది. ఇటీవల ఎన్‌డిఎస్ ఇచ్చిన తుది నివేదిక కూడా "భారీ ప్రాజెక్టుల నిర్మాణాలకు థర్డ్‌పార్టీతో ఆడిట్ చేయించాలన్న నిబంధన ఉండగా అది అమలుకాలేదు. నీటిపారుదలశాఖ,నిర్మాణసంస్థ మినహా మరోపక్షంతో మదింపు చేయించి ఉంటేలోపాలను ఆదిలోనే పసిగట్టే వీలుండేది. నిర్మాణ సామగ్రి పరిమాణం.. నాణ్యత ప్రమాణాల మేరకు వినియోగిస్తున్నారా.. అవి మన్నుతాయా లేదా అనే పరీక్షలను థర్డ్ పార్టీతో చేయించలేదు. క్వాలిటీ కంట్రోల్ విభాగం చీఫ్ ఇంజినీర్ నేతృత్వంలో ఈప్రక్రియ జరగాల్సి ఉండగా అమలు చేయలేదు. నిర్మాణ ప్రారంభం నుంచి చివరివరకు ఎలైన్మెంట్, కోరింగ్ చేసే సమయంలో లోపాలున్నాయా అని క్వాలిటీ కంట్రోల్ ఇంజినీర్లు పర్యవేక్షించాల్సి ఉంది. కానీ, పని ప్రాంతాలను పరిశీలించకుండానే ధ్రువీకరించినట్లు అవగతమవుతోంది" అంటూ నివేదించింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల మూడు బ్యారేజీలు పెను ప్రమాదంలో ఉన్నాయని జాతీయ ఆనకట్టల భద్రతా ప్రాధికార సంస్థ స్పష్టం చేసింది. ఇక ఆ బ్యారేజీలు యథాతథంగా నిరుపయోగమే అన్నరీతిలో నివేదికలోని అంశాలున్నాయి. ఈ బ్యారేజీలకు జరిగిన విస్తృత, పెను నష్టాన్ని దృష్టిలో ఉంచుకుని...సమగ్ర పునర్‌నిర్మాణం, రీడిజైన్ చేయాలని పేర్కొంది. నిర్మాణ లోపాలు, డిజైన్ లోపాలు, నాణ్యత తనిఖీ లేకపోవడం, నీటి ఒత్తిడి ఎంత అన్నదానిపై తప్పుడు అంచనాలు. అన్నీకలిసి సీకెంట్ ఫైల్స్ కూలిపోవడం, బ్యారేజ్ ఎగువ,దిగువల్లో రంధ్రాలు పడ్డాయనితేల్చింది. మూడు బ్యారేజీలకు విస్తృత, పెను నష్టం జరిగిందని పేర్కొంది. ఈ నష్టం ఇక్కడితోనే ఆగదని, నీటి ఒత్తిడి ఎక్కువైతే మొత్తం పూర్తి బ్యారేజీలకే ప్రమాదమని పేర్కొంది. మూడు బ్యారేజీల్లోని ప్రతి ఒక్కటి ఈ ప్రమాదపుటంచులో ఉంటాయని తెలిపింది. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు దెబ్బతిన్న నేపథ్యంలో ఏం చేయాలన్న దానిపై ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ఇవ్వాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం గతంలో కోరిన సంగతి తెలిసిందే. పలు పరీక్షలు చేసిన అనంతరం, దాదాపు 14 నెలల అధ్యయనం తర్వాత ఎన్‌డీఎస్‌ఏ తన నివేదికను గురువారం రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి పంపించింది. నివేదికలో అనేక కీలక సిఫార్సులు చేసింది. సమగ్ర పునర్ నిర్మాణ డిజైన్ చేయాలని, జియో ఫిజికల్ పరీక్షలు, జియో టెక్నికల్ పరీక్షలు చేసి, ఆధునిక హైడ్రాలిక్ నమూనాలు(నీటి ప్రవాహ ఒత్తిడికి సంబంధించిన నమూనాలు)ను ఉపయోగించి ఈ పునర్ నిర్మాణ రీడిజైన్ చేయాలని చెప్పింది. కాళేశ్వరం ప్రాజెక్టుస్థిరత్వం, స్థితిస్థాపకతను నిర్ధారించేందుకు... అన్ని విభాగాల మధ్య సహకారం చాలా కీలకమని స్పష్టం చేసింది. నిర్మాణ సమయంలో నాణ్యతను తనిఖీ చేసే మంచి వ్యవస్థ లేదని, ప్రత్యేకించి కటాఫ్ గోడలు నీటి ఒత్తిడిని తట్టుకునేలా నిర్మించలేదని తెలిపింది. ర్యాఫ్ట్‌కు, కటాఫ్ వాల్స్‌కు నేరుగా సంబంధం ఉందని చెప్పింది. బ్యారేజీలు దెబ్బతినడానికి ఈ రెండూ ప్రధాన కారణాలని తెలిపింది. బ్యారేజీపై అదే ఒత్తిడి పడితే మొత్తం బ్యారేజీ అంతా ప్రమాదంలో పడుతుందని వెల్లడించింది. మిగతా రెండు బ్యారేజీల పరిస్థితి కూడా అదే విధంగా ఉన్నట్లు తెలిపింది. "బ్యారేజీల నిర్మాణం చేయడానికి నిర్మాణ ప్రదేశాల్లో భూసార ం తెలుసుకోవడానికి తగిన పరీక్షలు చేయాలి. అయితే అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను ఒకచోట ప్రతిపాదించి, మరో చోటికి మార్చారు. ఈక్రమంలో భూభౌతిక, భూసాంకేతిక పరీక్షలు చేయకుండానే నిర్మాణం చేపట్టారు. ప్రాజెక్టుల డీపీఆర్‌కు అనుమతి రాకముందే నిర్మాణం చేపట్టారు" అని నివేదిక ఆక్షేపించింది. "జాతీయ ఆనకట్టల భద్రత చట్టం2021 ప్రకారం వానాకాలానికి ముందు, తర్వాత బ్యారేజీలు ఏ విధంగా ఉన్నాయనే దాన్ని పరిశీలించాలి. 2022 వరదల కన్నా ముందు, తర్వాత బ్యారేజీలు ఏ విధంగా ఉన్నాయనే దాన్ని పరిశీలించలేదు. నిబంధనల ప్రకారం ఈ రిపోర్టులు తయారుచేసే బాధ్యత డ్యామ్ ఓనర్‌దే(మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల చీఫ్ ఇంజనీర్). అయితే డ్యామ్ సేఫ్టీ చట్టం ప్రకారం బ్యారేజీలను పరిశీలించనే లేదు. మూడు బ్యారేజీల్లోనూ హైడ్రో మెకానికల్ లోపాలున్నాయి" అని నివేదిక గుర్తు చేసింది. ●

# స్వర్గమా .. నరకమా?

శ్రీనగర్

జమ్ము కాశ్మీర్

ఎ.వి.వి ప్రసాద్

నిన్నటిదాకా భూతల స్వర్గమే.. ఇప్పుడదే నరక కూపమైపోయింది. పహల్గాం ఊచకోత ఘటనతో మొత్తం జమ్ముకాశ్మీర్ అంతా గత పన్నెండు రోజులుగా వణికిపోతూనే ఉంది. సరిహద్దు ప్రాంతాల్లోని ప్రజలైతే ప్రాణాలు అరచేత పట్టుకుని దిక్కుతోచిన వైపు పరుగులు తీస్తున్నారు. కాశ్మీరీయులకు ఉగ్రదాడులు కొత్త కాకపోవచ్చు కానీ.. ఏప్రిల్ 22న జరిగిన ఘటన మాత్రం అత్యంత భయానకమైనదే. కాశ్మీర్ అందాలను చూసి పరవశించేవారందరు మళ్లీ ఇదేం ఘోరం అంటూ విస్తుపోతున్నారు. ఎందుకంటే.. అప్పుడప్పుడు చిన్నచిన్న దాడులు మినహా జమ్ము కాశ్మీర్లో కొంతకాలం నుంచి పరిస్థితులు ప్రశాంతంగానే ఉంటున్నాయి. ముఖ్యంగా 370 అధికరణం రద్దు, కొద్ది నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాజకీయ, సామాజిక పరిస్థితుల్లో చాలా మార్పు వచ్చింది. పహల్గాంలోని సుందరమైన లోయల్లో విహరించడానికి నిత్యం వందలు, వేలమందిపర్యాటకులు వస్తూంటారు. అటువంటి ఆహ్లాదకరమైన వాతావరణంలో 26 మందిని బలిగొంటూ చిందిన రక్తం చూసిప్రపంచమే నివ్వెరపోయింది. ప్రజా ప్రభుత్వం పగ్గాలు చేపట్టడంతో తమకు ఇక ఎలాంటి ప్రమాదం రాబోదనే అంతా భావించారు. ముఖ్యంగా సరిహద్దు గ్రామాల ప్రజలు కూడా నిశ్చింతగా కాలం గడుపుతున్నారు. కాశ్మీర్లో అభివృద్ధి కార్యక్రమాలు కూడా ఊపందుకున్నాయి. దేశ,విదేశాల నుంచి వచ్చేపర్యాటకుల వరద కూడా పెరిగింది. రాష్ట్ర ప్రతిపత్తిని పునరుద్ధరించాలనే డిమాండ్ మినహా రాజకీయ పార్టీలకు కూడా ఆందోళనలు చేసే అవకాశం తగ్గిపోయింది. అమర్నాథ్‌యాత్రకు అంతా సిద్ధమవుతున్న తరుణంలో సానుకూల వాతావరణాన్ని భగ్నం చేస్తూ ఉగ్రవాదులు ఏ 'లక్ష్యం'తో ఈ దాడి జరిపారన్నదే అందరి ప్రశ్నగా వినిపిస్తోంది. గతంలో కంటే అధికంగా ఉద్రిక్తతలు పెరిగిపోవడం అందరినీ మరింతగా భయకంపితులను చేస్తోంది. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులే ఈ దుశ్చర్యకు పాల్పడ్డారన్న విషయం నిర్ధారణకావడంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింతగా పెరిగిపోయాయి. పర్యవసానంగా భారత్ ప్రభుత్వం పాక్‌తో గల సింధు జలాల పంపిణీ ఒప్పందాన్ని సస్పెండ్ చేసిన తర్వాత ఉభయ దేశాల మధ్య పరిస్థితి మరింత ఉద్రిక్తమైంది. సరిహద్దు ప్రాంతాలనుంచే గాక మొత్తం రాష్ట్రమంతా ప్రజలు భీతావహులై మూటాముల్లె సర్దుకుని ఇతరరాష్ట్రాలకు తరలిపోతుండడంతో ప్రభుత్వానికి ఇదో కొత్త సమస్యగా మారింది. నేడో, రేపో పాక్‌తో యుద్ధం తప్పదనే అనుమానం అందరిలో బలపడడంతో అది ప్రజలలో అభద్రతా వాతావరణాన్ని పెంచుతోంది.



పహల్గాం దాడి

నియంత్రణ రేఖ వెంబడి ప్రతిరోజు కాల్పులు జరుగుతూండడంతో అక్కడి గ్రామాలన్నీ దాదాపు ఖాళీ అయినట్లు సమాచారం. దాడి జరిపిన ఉగ్రవాదులు ఇంకా కాశ్మీర్‌లోనే ఉన్నారని అధికారులు ప్రకటించడం, వారి కోసం జరుపుతున్న అన్వేషణలో సాధారణ ప్రజలు అనేకరకాలుగా వేధింపులకు గురి కావడంతో 'అశాంతి' అధికమైవారు ఇతరప్రాంతాలకు తరలిపోవడానికి దారితీస్తోంది. తాజా ఉద్రిక్తతల నేపథ్యంలో కాశ్మీర్‌లోని 48 పర్యాటక ప్రదేశాలను మూసివేయడంతో కొన్ని వేలకుటుంబాలు ఉపాధిని సైతం కోల్పోయాయి. దానితో వారు కూడా ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నారు. పరిస్థితి మెరుగుపడిన తర్వాత ఆ పర్యాటక కేంద్రాలను పునఃప్రారంభించినా ఆ రంగం కోలుకోవడానికి చాలాకాలమే పట్టవచ్చు. కాశ్మీర్ ప్రభుత్వానికి పర్యాటక పరిశ్రమ ద్వారానే అధిక ఆదాయం లభిస్తూంటుంది. ఇప్పుడు ఈ పరిశ్రమ సంక్షోభంలో పడడంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కూడా కుదేలయ్యే ప్రమాదం ఉంది. ప్రస్తుతానికైతే భారత్ పాక్ మధ్య ఉద్రిక్తతలు గరిష్ట స్థాయికి చేరుకున్నాయనే చెప్పాలి. దేశంలోని పాక్ జాతీయులను వెనక్కి పంపే చర్యలు కూడా సాగుతున్నాయి. పాక్ కూడా అటువంటి చర్యలే తీసుకొంటోంది. కానీ అటారీ వాఘా సరిహద్దు వద్ద నెలకొన్న ప్రతిష్టంభన చూస్తే పాక్ ఎంత అమానుషంగా వ్యవహరిస్తున్నదో అర్థమవుతుంది. పాకిస్థానీల వీసాల రద్దు నిర్ణయం తర్వాత భారత్ నుంచి దాదాపు వెయ్యి మంది పాక్ దేశస్థులు వెళ్లిపోయారు. ఈప్రక్రియ జరుగుతుండగా గత గురువారం పాక్ హఠాత్తుగా తమ కౌంటర్లను మూసివేసి 'నో ఎంట్రీ' బోర్డులు పెట్టడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. గత నాలుగు రోజులుగా అక్కడ ఆ ప్రతిష్టంభన కొనసాగుతూనే ఉంది. పాక్‌కు చెందిన అన్ని రకాల విమానాలకు గగన తలాన్ని మూసివేస్తూ భారత్ నిర్ణయించడంతో పర్యాటకులకు దిక్కుతోచని పరిస్థితి ఎదురవుతోంది. అలాగే పాక్ కూడా భారత్ విమానాలకు తమ గగనతలాన్ని మూసివేసింది. దీనితో పాక్‌నుంచి దక్షిణాసియా,ఆగ్నేయాసియా దేశాలకు వెళ్లే విమానాలు చైనా లేదా శ్రీలంక మీదుగా చుట్టు తిరిగి వెళ్తూండడంతో అది మరో కొత్త సమస్యగా మారింది. పాక్ సైనికులు భారత్ భూభాగంలోకి కాల్పులు జరపడం ఎక్కువ కావడంతో వాటిని నియంత్రించడానికి ఏ చర్యలు తీసుకొంటున్నారనేది అర్థంకాకుండా ఉంది. ఆ కాల్పుల వల్ల ఎంతో ప్రాణనష్టం జరుగుతున్నా ఇప్పుడు దానిని పట్టించుకొనే వారే కనిపించడం లేదు. ఉభయదేశాల నుంచి వరుసగా వినిపిస్తున్న ప్రతీకార ప్రకటనలు మినహా ఉద్రిక్తతలు తగ్గించే చర్యలే లేవు. ఇది మరింత విచారకరమైనఅంశం. ఉగ్రవాదులను పట్టుకొనే క్రమంలో సాధారణ ప్రజల ఇబ్బందులను పట్టించుకొనక పోవడం కూడా విచారించవలసిన విషయమే. కాశ్మీర్‌లోనే మాటువేసి ఉన్న ఉగ్రవాదులను పదిరోజులు దాటినా కనుగొనలేకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. వారిని ఏరివేసే కార్యక్రమాన్ని తొలుత ముమ్మరం చేయాలి. శాంతి భద్రతల పునరుద్ధరణే లక్ష్యంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడి వ్యూహంతో కదలాలి. ప్రజల ప్రాణాలను ప్రభుత్వాలు కాపాడగలిగినప్పుడే కాశ్మీర్ మళ్లీ స్వర్గ ధామమవుతుంది. ●


# భయంగుప్పెట్లో 'లష్కరే చీఫ్'!

ఇస్లామాబాద్

పాకిస్తాన్

గన్ని మోహన్

ఉగ్రదాడులతో భారత్‌కునిత్యం కంట్లో నలుసుగా మారిన లష్కరే తాయిబా చీఫ్ హాఫీజ్ సయీద్‌కు భయం అంటే ఇప్పుడు తెలిసొచ్చింది. హాఫీజ్‌ను అరెస్టు చేసామని, ప్రస్తుతం జైలులో ఉన్నాడని పాకిస్థాన్‌ప్రభుత్వం వెనకేసుకు వస్తున్నా అతడు ఉంటున్న ఇంటినే సబ్‌జైలుగా మార్చేసి, పాకిస్థాన్ ఆర్మీ భద్రతను పెంచింది. నిత్యం భారత్‌పై అక్కసు వెళ్లగక్కే హాఫీజ్ కనుసన్నల్లోనే పహల్గాంవ్ ఉగ్రదాడి జరిగిందని దేశ అత్యున్నత దర్యాప్తు సంస్థఎన్ఐఎ స్పష్టంచేసిన నేపథ్యంలో పాకిస్థాన్‌కు ఎటుచూసినా వెన్నులో వణుకుపుడుతోంది. సాయం కోసం గల్ఫ్, అరబ్ దేశాలను అర్థిస్తోంది. ఆర్థికంగా కూడా ఏకాకినిచేసే కార్యాచరణలో భారత్ నిమగ్నం కావడం, ఇప్పటికే గగనతలం మూసివేత, సరిహద్దులు మూసివేత, అత్యత కీలకమైన సింధూజలాలను నిలిపివేయడం వంటివాటితో పాకిస్థాన్‌కు కష్టం,నష్టం అంటే ఏమిటో తెలియజెప్పింది. ఇదే క్రమంలో పాకిస్థాన్‌లోనే స్థిరనివాసం ఏర్పరుచుకున్న లష్కరే తాయిబా చీఫ్ హాఫీజ్ సయీద్‌కు పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారీఎత్తున బందోబస్తు ఏర్పాటుచేసింది. కిలోమీటరు దూరంలో హైరిజల్యూషన్ కెమెరాలు ఏర్పాటు చేసింది. ఐఎస్ఐ చీఫ్ పర్యవేక్షణలో హాఫీజ్‌కు భద్రత కొనసాగుతోంది. ఎస్ఎస్‌జి కమాండోలు, పాకిస్థాన్ రేంజర్స్ వంటి సాయుధ బందోబస్తు మధ్య హాఫీజ్ పాకిస్థాన్‌లోనే ఉంటున్నాడు. ముంబయి దాడుల సూత్రధారి అయిన లష్కరే చీఫ్‌ను ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి నిషేధిత ఉగ్రవాదుల జాబితాలో చేర్చిన సంగతి తెలిసిందే. అటు అమెరికా కూడా మోస్ట్ వాంటెడ్ అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించింది. బ్రిటన్ ఇతర యూరోపియన్ దేశాలు కూడా అదేక్రమంలో హాఫీజ్‌ను నిషేధిత జాబితాలో చేర్చి మోస్ట్ వాంటెడ్‌గా పేర్కొన్నాయి. ఉగ్రవాదులు,ఉగ్రవాద స్థావరాలకు ఆశ్రయం కల్పిస్తున్న పాకిస్థాన్ ఎట్టకేలకు తాము తప్పుచేసామని ఉగ్రవాదులతో సంబంధాలున్న మాట నిజమేనంటూ అటు రక్షణమంత్రి, ఇటు విదేశాంగ మంత్రులు సైతం అంగీకరించిన క్రమంలోహాఫీజ్‌ను అప్పగించే క్రమంలో మాత్రం ససేమిరా అంటున్నాయి. మేమే విచారణచేసి చర్యలు తీసుకుంటామని చెపుతూ వచ్చిన పాక్ అతడి ఇంటినే జైలుగా మార్చి అదే జైలు అని ప్రపంచాన్ని నమ్మిస్తోంది. ఈక్రమంలో హాఫీజ్ పేరుకు జమాత్ ఉద్‌దవా అనే సంస్థను స్థాపించి సామాజిక సేవాసంస్థగా కార్యకలాపాలు సాగిస్తూ వాటి ముసుగులోనే ఉగ్రవాదాన్ని రెచ్చగొడుతున్నట్లు భారత నిఘా సంస్థలుసైతం పసిగట్టిన సంగతి తెలిసిందే. ఫలాహ్ ఎ ఇన్సానియత్ ఫౌండేషన్, అల్‌మదీనా, ఐసర్ ఫౌండేషన్ వంటివి ప్రపంచ ఆంక్షల నుంచి తప్పించుకోడానికి హాఫీజ్‌కు ముసుగుగా ఉపయోగపడుతున్నాయి.



హాఫీజ్ సయీద్

లష్కరే రాజకీయ సంస్థ మిల్లీ ముస్లింలీగ్‌ని అమెరికా ఇప్పటికే నిషేధించింది. అయినా కూడా పాక్ రాజకీయాలను ప్రభావితంచేసే సంస్థగా మిల్లీ ముస్లిం లీగ్ పనిచేస్తోంది. ఇక లష్కరేకు ఆర్థికంగా వెన్నుదన్నుగా జమాత్ ఇ ఇస్లామి హవాలా నెట్‌వర్క్ పనిచేస్తోంది. భారత్‌తోపాటు దక్షిణాసియాలో రహస్య మార్గాలద్వారా నిధులను బదలీచేస్తుంది. ఉగ్రవాదులకు లాజిస్టిక్, ఆయుధాల సేకరణ, స్లీపర్‌సెల్స్‌కి డబ్బులు ఇచ్చే ఆర్థిక లావాదేవీలు భారీ ఎత్తున సాగిస్తోంది. వీటన్నింటినీ కూడా భారత్ నిఘా సంస్థలు సత్వరమే గుర్తించాయి. లష్కరే తాయిబా లాగే జైషమ్మద్‌కు కూడా ఇలాంటి నెట్‌వర్క్ ఉన్నట్లు భారత నిఘా ఏజెన్సీలు పసిగట్టాయి. ఇక హాఫీజ్‌కు భారీభద్రతను కల్పించిందంటే పహల్గాంవ్ దాడి సూత్రధారి అని నిర్ధారణ అయింది. అందువల్లనే ఏ నిమిషంలో అయినాసరే హాఫీజ్ ప్రాణాలకు ముప్పు ఉంటుందన్న సందేహాలు పాక్‌ను చుట్టుముడుతున్నాయి. అందువల్లనే ఆతడి రక్షణ బాధ్యతను కూడా షెహబాజ్‌షరీఫ్ సర్కారు చేపట్టింది. కిలోమీటరు దూరం వరకూ ఆతని ఇంటిమీదుగా ఎలాంటి రాకపోకలు సాగించేందుకు వీలులేని పటిష్టమైన భద్రతా వలయాన్ని సృష్టించింది. హాఫీజ్ ఇంటి పరిసరాల్లో డ్రోన్ల కదలికలుకూడా నిషేధించారు. లష్కరే అనుబంధంగా పనిచేస్తున్నది రెసిస్టెన్స్ ఫ్రంట్ ఈపహల్గాంవ్ ఉగ్రదాడి చేసిందని తేల్చిన ఎన్ఐఎ ఇపుడు హాఫీజ్, ఈ అనుబంధసంస్థ కార్యకలాపాలపైనే ఫోకస్ పెంచింది. ఏ నిమిషంలో ఏరూపంలో భారత్ తమపైకి వస్తుందో అన్న భయంలో అల్లాడుతున్న పాకిస్థాన్‌కు ఇప్పుడు తమ దేశంలో ఆశ్రయం పొందుతున్న కీలక ఉగ్రనెట్‌వర్క్‌ల చీఫ్‌లను కూడా రక్షించుకోవడం ప్రధాన బాధ్యతగా మారింది. అయితే ఇప్పటివరకూ కాశ్మీర్ భూభాగమే ప్రధాన అజెండాగా కొనసాగించిన ఈ లష్కరే చీఫ్ ఎంతోమంది ముష్కరులను తయారుచేసి భారత్‌పైకి వదిలాడు. జమ్ము కాశ్మీర్‌లోనే నిరుద్యోగ యువతను ఆకర్షించి వారిని సుశిక్షితులైన లష్కరే కమాండర్లుగా మార్చేస్తున్నట్లు కూడా దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. దీనికితోడు పాకిస్థాన్ ఐఎస్ఐ, ఆర్మీలు కూడా చొరబాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తుండటం వల్లనే భారత్‌లోకి చొరబడి భీభత్సం సృష్టిస్తున్నారు. పార్లమెంటుపై దాడి,ముంబయి ఉగ్రదాడులు వంటి వాటితో ప్రపంచానికి తెలిసిన హాఫీజ్‌కు భారీ భద్రతను ఏర్పాటు చేయడం ద్వారా ఆ చీఫ్‌కు భయం అంటే ఏమిటో తెలిసొచ్చేలా చేసింది భారత్. అనుక్షణం భయం గుప్పిట్లో బతుకుతున్న ఈ లష్కరేచీఫ్‌ను కాపాడుకోవడం పాకిస్థాన్‌కు కూడా రానున్నకాలంలో శిరోభారం అవుతుందనే చెప్పాలి. ఉగ్రవాద నిర్మూలనలో భారత్‌కు సహకరించాలని అమెరికా కూడా పదేపదే చెపుతూ వస్తోంది. ఈక్రమంలో పాక్‌కు ఇప్పుడు చైనా, రష్యా, గల్ఫ్‌దేశాల సాయం అనివార్యం అవుతోంది. అలాగే తూర్పున ఉన్న బంగ్లాదేశ్‌తో చెట్టాపట్టాల్ వేసుకుని తిరుగుతున్న సంగతి తెలిసిందే. ఇవన్నీ ఒక ఎత్తయితే తన ఛాందసవాద ఉగ్రవాదంతో నిత్యం భారత్‌కు కంట్లో నలుసుగా మారిన హాఫీజ్‌కు పహల్గాంవ్ ఉగ్రదాడితో ప్రాణభయం వెంటాడుతోందన్నది మాత్రం నగ్నసత్యం. ●

# హక్కులను ఉల్లంఘిస్తున్న ట్రంప్ నియంతృత్వ ధోరణులు



డా॥ కత్తి పద్మారావు

అమెరికా సామ్రాజ్యవాదం ప్రపంచాన్ని వణికిస్తుంది. ట్రంపు పరిపాలనా వ్యవస్థలో అమెరికాలో కూడా తిరుగుబాటు ప్రారంభమైంది. తిరుగుబాటును అణచడానికి డొనాల్డ్ ట్రంపు నియంతగా వ్యవహరిస్తున్నారు. ట్రంపు నియంతృత్వానికి అమెరికాలో కూడా తిరుగుబాట్లు ప్రారంభమయ్యాయి. ముఖ్యంగా అమెరికా నియంత సామ్రాజ్యవాది ఇతర దేశాలపై అతిగా పన్నులు విధించి దగ్గర దగ్గర విదేశీ వస్తు బహిష్కరణకు పాల్పడుతూ చైనాపై తీవ్రమైన పన్నులు విధిస్తూ భారతదేశ మేధో సంపన్నతను అడ్డుకుంటున్న డొనాల్డ్ ట్రంప్ విధానాలు ప్రపంచంలో మళ్లీ హిట్లర్ను గుర్తు చేస్తున్నాయి. నిజానికి ఇటీవల జరిగిన సంఘటన మానవ హక్కులపై ట్రంపుచేస్తున్న దాడిగా అభివర్ణిస్తున్నాయి. మానవ హక్కులను, పౌర హక్కులను ట్రంప్ తన నియంతృత్వ ధోరణిలో ఉక్కుపాదం మోపుతున్నాడు. పాలస్తీనాకు మద్దతుగా అమెరికాలో ప్రదర్శననిర్వహించిన కొలంబియా విశ్వవిద్యాలయ విద్యార్థి మహమూద్ ఖలీలను అధికారులు నిర్బంధించారు. పశ్చిమాసియాలో శరణార్థుల తోడ్పాటు కోసం ఏర్పాటైన ఐరాస సహాయ పునరావాస కార్యకలాపాల సంస్థ (యూఎస్‌ఆర్డబ్ల్యూఏ)తో తన అనుబంధాన్ని దాచి ఉంచారనే కారణంతో అతనిపై ఈ చర్య తీసుకున్నారు. యూఎస్ఆర్ డబ్ల్యూఏ సిబ్బంది కొందరు హమాస్ కోసం పని చేస్తున్నారంటూ ఇజ్రాయెల్ ఆ సంస్థను నిషేధించింది. రంజనీ శ్రీనివాసన్ న్యూయార్క్‌లోని కొలంబియా విశ్వవిద్యాలయంలో పరిశోధక విద్యార్థిని. పాలస్తీనా అనుకూల ప్రదర్శనల్లో పాల్గొన్నారనే నెపంతో ఆమె విద్యార్థి వీసాను రద్దు చేశారు. దీంతో విశ్వవిద్యాలయం ఆమె అడ్మిషన్‌ను ఉపసంహరించింది. రంజినీని వెనక్కిపంపారు. అమెరికాలో నివసించడానికి, చదువుకోడానికి వీసా పొందడం ఒక గొప్ప గౌరవమని... హింసకు, టెర్రరిజానికి అనుకూలంగా వాదించేవారు ఆ గౌరవంపొందే అర్హత కోల్పోతారని అమెరికా హోమ్ల్యాండ్ సెక్యూరిటీ విభాగానికి చెందిన ఒక అధికారి వ్యాఖ్యానించారు. మరో ప్రక్క ట్రంప్ భారతదేశం మీద చైనా మీద విపరీతమైన ద్వేషాన్ని ప్రకటిస్తున్నాడు. నిజానికి ఇండియా అమెరికాల వాణిజ్య భాగస్వామ్యం ఈనాటిది కాదు. అది దశాబ్దాలుగా జరుగుతుంది. ఒకనాడు అమెరికా స్వేచ్ఛకు,స్వాతంత్ర్యానికి, సౌభ్రాతృత్వానికి ఆదర్శంగా నిలిచింది. నిజానికి రెండు దేశాల మధ్య 202324లో సుమారు 119.7 బిలియన్ డాలర్ల వాణిజ్యం జరిగింది. ఈ కాలంలో అమెరికాకు ఇండియా 77.5 బిలియన్ డాలర్ల విలువైన ఎగుమతులు చేసింది. ప్రపంచ దేశాలన్నింటికీ భారత్ చేస్తున్న ఎగుమతుల్లో ఇది 17.7శాతం. అమెరికా నుంచి భారత్‌కు వచ్చిన దిగుమతుల విలువ 42.1బిలియన్ డాలర్లు. ఇది భారత్‌కు వచ్చిన మొత్తందిగుమతుల్లో 6,2శాతం, భారత్‌కు అమెరికా నుంచి వస్తున్న దిగుమతుల కంటే మనదేశం అగ్రరాజ్యానికి చేస్తున్న ఎగుమతులే అధికం. దీనివల్ల అమెరికాతోఇండియా వాణిజ్య మిగులు సాధిస్తోంది. అమెరికా దిగుమతుల్లో 17శాతం చైనా నుంచి, 13శాతం కెనడా నుంచి, 14శాతం మెక్సికో నుంచి మూడు శాతం భారత్ నుండి వస్తున్నాయి. అమెరికాకు బాగా ఎగుమతి అవుతున్న ఆరు ఉత్పత్తుల్లో చైనాదే పైచేయి. భారత్ ఎగుమతుల వాటా తక్కువే. ఇండియా ప్రధానంగా ఇంజినీరింగ్ వస్తువులు, బంగారు ఆభరణాలు, రత్నాలు, ఔషధాలు, పెట్రోలియం ఉత్పత్తులను అమెరికాకు ఎగుమతి చేస్తోంది. ట్రంప్ విధించిన సుంకాలు రెండంకెల స్థాయిలో ఉన్నరత్నాలు, ఆభరణాలు, ఖనిజాలు, ఇంధనాలు, ఔషధాలు, ఇనుము, ఉక్కు, అణురియాక్టర్లు, సేంద్రియ రసాయనాల ఎగుమతులపై ప్రభావం చూపే అవకాశం ఉంది. అలాగే నాలుగంకెల స్థాయిలోఉన్న వజ్రాలు, ఔషధాలు, పెట్రోలియం ఇంధనాలు, ఆభరణాలు, వాహన విడిభాగాలు, సముద్ర ఆహారం, మొబైల్ ఫోన్లు, వ్యవసాయ రసాయనాలు, జౌళి, ఏరోస్పేస్ పరికరాల ఎగుమతులు కూడా ఒక మోస్తరుగా సవాళ్లను ఎదుర్కొనే అవకాశం ఉంది. అమెరికాలో ట్రంప్‌కు వ్యతిరేకంగా



దేశవ్యాప్తంగా మానవ హక్కుల కోసం అంతర్గతంగాను, బహిర్గతంగాను జరుగుతున్న అణచివేతల మీదయువకులు, విద్యార్థులు మేధావులు ఆలోచనాపరులు, ప్రొఫెసర్లు వీళ్ళు అంతా కూడా ట్రంప్ పరిపాలనలోని ఆరాచకాలకు వ్యతిరేకంగా తీవ్రమైన పోరాటాలు చేస్తున్నట్లు వాషింగ్టన్ పత్రికలు తెలుపుతున్నాయి. తాజాగా అమెరికాలో రాజులు లేరు అన్న నినాదంతో ర్యాలీలు చేపట్టారు. బ్యానర్లు, ప్లకార్డులతో వేలాది మంది వీధుల్లోకి వచ్చారు. ట్రంప్ విధానాలతో ప్రజాస్వామ్యానికి ముప్పు అంటూ నినదించారు. రాజ్యాంగానికి వ్యతిరేకంగా సాగుతున్న ట్రంప్ పాలనతో ప్రజాస్వామ్యానికి ముప్పు ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఫెడరల్ ప్రభుత్వంలో ఎలన్ మస్క్ పాత్రకు కొన్ని చోట్ల ఆందోళనలు నిర్వహించారు. కాగా, పౌర హక్కుల కార్మిక సంఘాలు, ఎల్జీబీటీక్యూ సంస్థలు,న్యాయవాద సంఘాలు, వృద్ధులు, ఎన్నికల సంస్కరణల సంఘ ఆధ్వర్యంలో 50 రాష్ట్రాల్లో హ్యాండ్సాఫ్ ఆందోళనల కొనసాగింపుగా తాజా నిరసనలు జరిగాయి. అమెరికా విధానాలు అమెరికాలోని మానవ హక్కులకే గాక అమెరికా రాజ్యాంగ సూత్రాలకే విఘాతం కలిగిస్తున్నాయనేది మనకు అర్థం అవుతుంది. నిజానికి ట్రంప్ హార్వర్డ్, కొలంబియా విశ్వవిద్యాలయాలపై నియంతృత్వ ఆంక్షలు విధించటమేగాక నిధులు కూడా ఆపే ప్రయత్నాన్ని ప్రపంచమంతా దుయ్యబడుతుంది. జాన్డ్యూయి వంటి మేధావి ఆవిర్భవించినటువంటి కొలంబియా విశ్వచ విద్యాలయం డా॥ బి.ఆర్. అంబేడ్కర్ వంటి భారతీయ మేధావులెందరో అధ్యయనం చేసిన కొలంబియా విశ్వ విద్యాలయం మీదే ఆంక్షలు విధించటాన్ని ప్రపంచ మేధావులు తప్పు పడుతున్నారు. ప్రపంచం మొత్తంగా జాన్ డ్యూయి ప్రజాస్వామ్య విధానాలను అనుసరిస్తున్న ఈ సందర్భంలో అమెరికాలోనే విద్యపై, జ్ఞానంపై దాడి జరగటం బాధాకరమైన విషయం. ఈ సందర్భంగా అమెరికా మేధావులు, పూర్వమంత్రులు ట్రంప్ విధానాలను దుయ్యబడుతున్నారు. గత సంవత్సరం అక్టోబర్ 7వ తేదీన ఇజ్రాయెలికి వ్యతిరేకంగా ఆందోళనలు ప్రారంభమైన తర్వాత కేంద్రంగా ఈ యూనివర్శిటీ పనిచేస్తోంది. ఈ యూనివర్శిటీకి గల 400 మిలియన్ డాలర్ల నిధులను ప్రభుత్వం స్తంభింపజేసింది. ఖలీ కొలంబియాలో చట్టపరంగానేనివసిస్తున్నాడు. అతడు ఇమ్మిగ్రేషన్ అధికారుల అదుపులో ఉన్నాడు. ఈ యూనివర్శిటీలో ఆందోళనలను నిర్వహించినందుకు అతడిని స్వదేశం పంపేందుకు ప్రభుత్వం రంగాన్ని సిద్ధం చేసింది. కొలంబియాలో నిరసన తెలిపేవారు ముఖాలకు ముసుగు వేసుకోరాదనీ, వారు తమ ముఖాలు కనిపించేట్టు ఉండాలనీ, అడిగినప్పుడు గుర్తింపు కార్డులను చూపాలని బీబీసీ పేర్కొంది. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగానే తాము గత విద్యా సంవత్సరంలో ఎటువంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకున్నామనీ, స్టాఫ్ సభ్యులు, విద్యార్థులు సురక్షితంగా ఉన్నారని తమ యూనివర్శిటీ ఆవరణ అంతా ప్రశాంతంగా ఉందని తాత్కాలిక అధ్యక్షుడు కట్రినా ఆర్మ్ స్ట్రాంగ్ ఈమెయిల్లో తెలియజేశారు. ఉన్నత విద్యా సంస్థల నిర్వహణలో ప్రభుత్వం జోక్యం చేసుకోవడం సముచితం కాదని ఆయన అన్నారు. ట్రంప్ ప్రభుత్వం ప్రిన్స్‌టన్ యూనివర్శిటీలో 210 మిలియన్ డాలర్ల రిసెర్చ్ గ్రాంట్లను నిలిపివేసినట్టు యాహు. కామ్ వెల్లడించింది. ఇలాంటి బెదిరింపులు ఇతర యూనివర్శిటీలకు కూడా వస్తున్నాయి. భూతాపంపై పరిశోధనకు సంబంధించి నాలుగు మిలియన్ డాలర్ల నిధులను ప్రభుత్వం నిలిపివేసింది. ఈ యూనివర్శిటీ గత ఏడాది (2024లో) 455 మిలియన్ డాలర్ల నిధులను ప్రభుత్వం నుంచి స్వీకరించింది. అయితే, ట్రంప్ డిమాండ్లకు తాము తలొగ్గబోమని ఈస్గూబర్‌స్పష్టం చేశారు. ట్రంప్ ప్రభుత్వం తీరుతెన్నులు 1950వ దశకం తర్వాత దేశంలో యూనివర్శిటీల స్వేచ్ఛా నిర్వహణకు ముప్పుగా తయారయ్యాయని ఆయన అట్లాంటిక్‌లో రాసిన వ్యాసంలో పేర్కొన్నారు. స్టాన్ఫోర్డ్ యూనివర్శిటీ కూడా హార్వార్డ్ యూనివర్శిటికి మద్దతుగా నిలిచింది. ప్రపంచ దేశాలు అన్ని ట్రంప్ ఆదేశాలు ఏవిధంగా తమకు హాని చేస్తాయో అని భయపడుతున్నారు. ఈసందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా మానవ హక్కులపోరాటం సమైక్యంగా సముజ్వలంగా ప్రపంచ మానవాళి అంతా కలిసి చేయవలసిన చారిత్రక సందర్భం వచ్చింది. ప్రపంచం ఇటువంటి నియంతలను ఎంతోమందిని ఎదుర్కొని ముందుకువెళ్ళింది. ప్రపంచ చరిత్రను మార్చ గల్గినవారు ప్రపంచ మానవులే. ●



## ప్రపంచ పెద్దావిడగా ఇంగ్లండ్ మహిళ

**లండన్, మే 3:** ప్రపంచంలోనే అత్యధిక వయసు కలిగిన వ్యక్తిగా ఇంగ్లండ్‌కు చెందిన ఏథెల్ కేటర్‌హామ్(115) నిలిచారు. 116 ఏళ్లు జీవించిన సిస్టర్ ఇనా కనబారో లుకాస్ ఇటీవల కన్నుమూయడంతో ఇపుడు ఏథెల్‌కు ఈఘనత దక్కింది. ఆమె 1909 ఆగస్టు 21న జన్మించారు. ప్రస్తుతం ఆమె కేంబెర్లీలోని విలాసవంతమైన హాల్‌మార్క్ లేక్‌వ్యూ నర్సింగ్‌హోమ్‌లో నివసిస్తున్నారు. ఎవరితోనూ వాదనలకు దిగకుండా ప్రశాంతంగా గడపడమే తన సుదీర్ఘజీవిత రహస్యమని ఏథెల్ చెప్పారు. 18 ఏళ్ల వయసులో ఆమె భారత్‌కు వచ్చి ఒక బ్రిటిష్ కుటుంబంలో మూడేళ్లపాటు పిల్లల సంరక్షకురాలిగా కూడా పనిచేసారు.

# శిర్గాంవ్ ఆలయంలో తొక్కిసలాట

## ఆరుగురు మృతి, 50 మందికి గాయాలు

**పనాజి, మే 3:** గోవాలో తీవ్ర విషాదం జరిగింది. శిర్గావ్‌లోని ఓ ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు మృతి చెందారు. మరో 50 మందికి పైగా భక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ఘటనాస్థలాన్ని పరిశీలించిన గోవా సీఎం ప్రమోద్ సావంత్ తొక్కిసలాటలో గాయపడిన వారిని పరామర్శించారు. ఈ ప్రమాదంపై రాష్ట్రపతి, ప్రధానమంత్రి స్పందించారు. శిర్గావ్‌లోని శ్రీ లైరాయ్ ఆలయంలో శుక్రవారం నుంచి వార్షిక జాతర ప్రారంభమైంది. దీంతో లైరాయ్ అమ్మవారిని దర్శించుకునేందుకు గోవా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఆ ఆలయంలో అనాదిగా వస్తున్న నిప్పులపై నడిచే ఆచారం ఉంది. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో వేలాది మంది పాల్గొన్నారు. ఆ సమయంలో ఒక్కసారిగా రద్దీ కావడం వల్ల భక్తులు ఒకరినొకరు తోసుకోవడంతో తొక్కిసలాట జరిగింది. ఈ ప్రమాదంలో ఆరుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు నార్త్ గోవా పోలీసులు వెల్లడించారు. సమాచారం తెలుసుకున్న ఎమర్జెన్సీ సర్వీసెస్ సిబ్బంది, పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపు తెచ్చేందుకు ప్రయత్నించారు. సహాయక



చర్యలు చేపట్టి క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. జాతర దృష్ట్యా వచ్చే రద్దీని నియంత్రించేందుకు ఆలయ నిర్వాహకులు ఎలాంటి ఏర్పాట్లు చేయకపోవడం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని పోలీసులు అనుమానిస్తున్నారు. తొక్కిసలాట ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయపడిన వారు తర్వగా కోలుకోవాలని ఆశిస్తున్నట్లు ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. ఈ ఘటనపై గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆస్పత్రికి తొక్కిసలాటలో గాయపడిన వారిని పరామర్శించారు. అంతేకాకుండా ఘటనాస్థలాన్ని కూడా పరిశీలించారు. అయితే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తనకు ఫోన్ చేసిన తొక్కిసలాట ప్రమాదంపై ఆరా తీసినట్లు పేర్కొన్నారు. అన్ని విధాలా అండగా ఉంటామని కేంద్రం భరోసా ఇచ్చినట్లు తెలిపారు.



# డ్రాగన్ రహస్యాలు చెప్పండి

## జిన్‌పింగ్ అసంతృప్తులకు యుఎస్ఎ ఆఫర్

**వాషింగ్టన్, మే 3:** చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ పాలనలో అణచివేతను ఎదుర్కొంటున్న అక్కడి ప్రభుత్వ ఉద్యోగులను ఉద్దేశిస్తూ అమెరికా నిఘా సంస్థ సిఐఎ సంచలన ప్రకటన చేసింది. 'రండి.. మాతో కలిసి పనిచేయండి' అంటూ మాండరిన్ భాషలో రిక్రూట్‌మెంట్ విడియోలను విడుదల చేసింది. సైనిక పరంగా, వ్యూహాత్మకంగా చైనా తమకు అతిపెద్ద విరోధిగా భావిస్తున్న అగ్రరాజ్యం బీజింగ్ చేపడుతున్న గూఢచర్య ఆపరేషన్లకు ప్రతిచర్యగా ఈ నియామకాలు చేపట్టినట్లు తెలుస్తోంది. చైనా అధికారుల నుంచి రహస్యాలు సేకరించేందుకే ఈ విడియోలని సిఐఎ డైరెక్టర్ జాన్ రాట్‌క్లిఫ్ చెప్పడం గమనార్హం. 'నిఘా వ్యవస్థలో మానవ వనరులను పెంచుకోవడంతో పాటు చైనాపై మరింత దృష్టి పెట్టేందుకు ఈ చర్యలు చేపట్టాం. ఆర్థికంగా, సైనికపరంగా, సాంకేతికతంగా ప్రపంచంపై ఏకఛత్రాధిపత్యం చెలాయించాలని చైనా భావిస్తోంది. ఆ దేశం నుంచి మాకు గూఢచర్యం ముప్పు పొంచి ఉంది. దాన్ని పరిష్కరించుకునేందుకే ఈ విడియోలు విడుదల చేశాం. చైనా అధికారుల నుంచి రహస్యాలు సేకరించడమే వాటి లక్ష్యం' అని రాట్‌క్లిఫ్ వెల్లడించారు. అమెరికా సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ (సిఐఎ) యూట్యూబ్, 'ఎక్స్' ఖాతాల్లో ఈ రెండు విడియోలను విడుదల చేయగా గంటల వ్యవధిలోనే 50 లక్షలకు పైగా వ్యూస్ వచ్చాయి.

రెండు నిమిషాలకుపైగా నిడివి ఉన్న ఈ విడియోల్లో అధ్యక్షుడు జిన్‌పింగ్ కమ్యూనిస్టు పార్టీలో అవినీతి వ్యతిరేక ఉద్యమం పేరుతో రాజేసిన నిప్పును ఉదహరిస్తూ సినిమాటిక్ సన్నివేశాలను జోడించారు. నిజాయితీగా పనిచేస్తున్న ఓ పార్టీ నాయకుడు అధికార ఒత్తిళ్లకు తలొగ్గాల్సిన పరిస్థితిలో ఉంటాడు. దాన్ని అంగీకరించలేక, భయంతో బతకలేక సిఐఎను ఆశ్రయిస్తున్నట్లుగా ఆ విడియోలో ఉంది.

'నా జీవితాన్ని, నా భవిష్యత్తును నా కంట్రోల్‌లో ఉంచుకోవాలంటే సిఐఎలో చేరాలి' అనే క్యాప్షన్‌తో అమెరికా సంస్థ ఈ విడియోలను విడుదల చేసింది. చైనా అధికారులకు మరింత చేరువవ్వాలనే ఉద్దేశంతో మాండరిన్ భాషలో రూపొందించింది. ప్రస్తుతం ఈ విడియోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. వీటిపై చైనా ఇంకా స్పందించలేదు.

# రామ్ దర్బార్‌లో దేవతామూర్తుల విగ్రహాలు

**అయోధ్య, మే 3:** అయోధ్య రామాలయ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. రామాలయం మొదటి అంతస్తులోని రామ దర్బార్‌లో దేవతా విగ్రహాలను ప్రతిష్ఠించేందుకు ముహూర్తం ఖరారైంది. పవిత్రమైన గంగా దసరా రోజున జూన్ 5న దేవతామూర్తులను ప్రతిష్ఠించనున్నారు. తర్వాతి రోజు (జూన్ 6) నుంచి రామయ్య దర్శనం కోసం భక్తులను అనుమతించనున్నారు. జూన్ 3 నుంచి అయోధ్య రామమందిరంలో మూడు రోజులపాటు మతపరమైన కార్యక్రమాలు జరుగుతాయి. అన్ని విగ్రహాల ప్రాణ ప్రతిష్ఠ వేడుకలు జూన్ 5తో ముగుస్తాయి. ఆ తర్వాత రామ భక్తులకు దర్శనం లభిస్తుంది. రామదర్బార్‌లో రామయ్య, సీత, లక్ష్మణుడు, ఇతర దేవుళ్ల దర్శనం కోసం శ్రీరామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు కీలక నిర్ణయం తీసుకుంది. ముందుకుగా వచ్చేవారి కోసం 750 పాస్‌లను జారీ చేయాలని నిర్ణయించింది. దేవాలయ



ప్రాంగణంలో సమావేశమైన ఆలయ కమిటీ ఈ మేరకు వెల్లడించింది. రామాలయ నిర్మిస్తున్న ఎల్ అండ్ టీ, టాటా ఇంజినీర్లతో కలిసి ఆలయ కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా నిర్మాణ పనులను పరిశీలించారు. ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న పనుల పురోగతిపై ఆందోళన వ్యక్తం చేశారు.

ఆలయ సముదాయంలో నిర్మిస్తున్న ఏడు దేవాలయాల పనులు మే నెల చివరినాటికి పూర్తవ్వాలని ఆదేశించారు. ఇప్పటికే రామాలయ సముదాయంలోని రెండు దేవాలయాల్లో మినహా అన్నింట్లోనూ ఉత్సవమూర్తులను ప్రతిష్ఠించారని నృపేంద్ర మిశ్రా తెలిపారు. మే 23న రామ దర్బార్ గర్భగుడిలో విగ్రహాలు ప్రతిష్ఠిస్తామని వెల్లడించారు. మే 30కంటే ముందే లక్ష్మణుడి విగ్రహాన్ని శేషావతార్ ఆలయంలో ప్రతిష్ఠ చేస్తామని పేర్కొన్నారు. అన్ని దేవాలయాలలో విగ్రహాలను ప్రతిష్ఠించిన తర్వాత పూజలు స్పష్టం చేశారు. జూన్ 3, 5 వరకు అయోధ్య రామాలయంలో మతపరమైన కార్యక్రమాలు జరుగుతాయి. ఆ తర్వాత భక్తుల దర్శనానికి ఏర్పాట్లు చేస్తాం. మొదటి అంతస్తులో భక్తుల బరువు, రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయాన్ని నిర్మించాం. మొదటి అంతస్తులోకి భక్తుల ప్రవేశం ఆధారంగా సీబీఆర్ఐ రూర్కీ మూడు నెలల పాటు అధ్యయనం నిర్వహిస్తుంది. ఆలయంలోని రాళ్లు ఏమైనా దెబ్బతిన్నాయా లేదా అని పరిశీలిస్తుంది. అందుకు ఆలయంలో 10 సెన్సార్లు ఏర్పాటు చేశామని నృపేంద్ర మిశ్రా తెలిపారు.



# పర్వతాల్లో సరదా హైకింగ్..

## కాళ్ల కింద రూ. 2.87కోట్ల నిధి

**ప్రాగ్వే, మే 3:** ప్రకృతిని ఆస్వాదిద్దామని హైకింగ్‌కు వెళ్లిన ఇద్దరు వ్యక్తులకు అనూహ్యంగా కోట్లాది రూపాయల సంపద దొరికింది. చెక్ రిపబ్లిక్‌లోని ఈశాన్య పర్వతాల్లో ఈ సంఘటన వెలుగుచూసింది. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం చెక్ రిపబ్లిక్‌లోని పోడ్క్రోక్నోసి పర్వతాల్లో ఇటీవల ఇద్దరు పర్యాటకులు హైకింగ్‌కు వెళ్లారు. అలా వారు ముందుకు వెళ్తుండగా ఆ ప్రాంతంలో 598 బంగారు నాణేలు, ఆభరణాలు, పొగాకు సంచులు కనిపించాయి. అంత మొత్తాన్ని అక్కడ చూసిన పర్యాటకులు ఆశ్చర్యపోయారు. ప్రస్తుతం ఈ సంపద అంతా ఈస్ట్ బొహెమియన్ మ్యూజియంలో ఉంది. ఇది జరిగింది ఫిబ్రవరి నెలలో అయినా తాజాగా మ్యూజియం ఆ విషయాన్ని ఇప్పుడు వెల్లడించింది. స్వాధీనం చేసుకున్న నాణేలు 1808 కాలం నాటివిగా గుర్తించినట్లు తెలిపింది. ఫ్రాన్స్, బెల్జియం, ఒట్టోమాన్ సామ్రాజ్య కాలం నాటి ఆ నాణేలు 1921 తర్వాత ఎవరైనా దాచిపెట్టి ఉంటారని అధికారులు భావిస్తున్నారు. వంద సంవత్సరాల క్రితమే వాటిని భూమిలో దాచిపెట్టినట్లు అంచనా వేస్తున్నారు. 'హైకర్స్ ఆ సంపదను చూపించినప్పుడు నేను ఎంతో ఆశ్చర్యపోయా. వీటిని ఇంకా విశ్లేషించాల్సి ఉంది. అయితే ఆ విలువైన లోహాల ప్రారంభ విలువే రూ. 2.87కోట్లు (340,000 డాలర్లు)గా ఉండొచ్చు. భూమిలో విలువైన వస్తువులను నిధుల రూపంలో నిల్వ చేయడం ప్రీహిస్టారిక్ సమయంలో ఒక ఆచారంగా ఉండేది. అనిశ్చిత పరిస్థితులు నెలకొన్న సమయంలో దానిని భూమిలో దాచి, తర్వాత వచ్చి దానిని తీసుకుందామనుకునే ఉద్దేశమే ఈ నిధి వెనక కారణం కావొచ్చు'అని మ్యూజియం ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. రెండో ప్రపంచయుద్ధ సమయంలో నాజీలు ఈనిధిని దాచి ఉండొచ్చన్న వాదనా ప్రచారంలో ఉంది. అయితే చెక్ రిపబ్లిక్ చట్టాల ప్రకారం ఆ నిధిలో పదిశాతం హైకర్స్‌కు దక్కొచ్చుని ఉందని మీడియా కథనం పేర్కొంది.

# ఖండాంతర క్షిపణిని పరీక్షించిన పాక్



**న్యూఢిల్లీ, మే 3:** సర్ఫేస్ టు సర్ఫేస్ అబ్దలి బాలిస్టిక్ క్షిపణిని పాకిస్థాన్ పరీక్షించింది. శనివారం ఆ పరీక్ష జరిగింది. సుమారు 450 కిలోమీటర్ల దూరం ఆ క్షిపణి ప్రయాణించగలదు. పెహల్గామ్ ఉగ్రదాడి ఉద్రిక్తతల నేపథ్యంలో పాకిస్థాన్ ఆర్మీ సైనిక విన్యాసాలు చేపడుతున్నది. దానిలో భాగంగా క్షిపణి పరీక్ష జరిగినట్లు తెలుస్తోంది. అబ్దలి వెపన్ సిస్టమ్‌ను పాకిస్థాన్ టెస్ట్ చేసింది. ఇండస్ విన్యాసాల్లో భాగంగా ఆ వెపన్ వ్యవస్థను పరీక్షించినట్లు ఇస్లామాబాద్ ఓ ప్రకటనలో పేర్కొన్నది. యుద్ధ సన్నద్ధతలో భాగంగా ఆ క్షిపణి పరీక్షించినట్లు ఐఎస్పీఆర్ పేర్కొన్నది. ఆర్మీ స్ట్రాటజీ ఫోర్సెస్ కమాండ్ ఆ పరీక్షను ప్రత్యక్షంగా వీక్షించింది. క్షిపణి పరీక్ష సక్సెస్ కావడంతో ప్రెసిడెంట్ అసిఫ్ అలీ జర్దారి, ప్రధాని షెహబాజ్ షరీఫ్‌లు శుభాకాంక్షలు తెలిపారు. ఇండస్ కసరత్తుల్లో భాగంగానే ప్రయోగించామని పాక్ చెపుతోంది. సైనికుల కార్యాచరణ, సంసిద్ధతను నిర్ధారించడం, క్షిపణుల అధునాతన నావిగేషన్ వ్యవస్థ సహా కీలకమైన సాంకేతిక పరిమితులను ధృవీకరించడమే లక్ష్యంగా ఈప్రయోగంచేసినట్లు ప్రకటించింది. గతనెల 24,25 తేదీల్లో కరాచీ తీరం వెంబడి ఎకనామిక్ ఎక్స్‌క్లూజివ్‌జోన్‌లో భూతలం నుంచి గగనతలంపైకి క్షిపణి ప్రయోగాలు నిర్వహించేందుకు పాక్ నోటిఫికేషన్ విడుదలచేసింది. తర్వాత గతనెల 26,27 తేదీల్లో మరోసారి మళ్లీప్రకటనచేసింది. తాజాగా గతనెల 30, మే 2 మధ్య మరోసారి పరీక్షలుచేపడుతున్నట్లు ప్రకటించింది. అయితే పాక్ తరచూ ఇలాంటి ప్రకటనలు చేస్తూ భారత్‌ను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే గడచిన తొమ్మిది రోజులుగా వాస్తవాధీనరేఖ వెంబడి పాక్ సైన్యం వరుసగా కాల్పులు జరుపుతోంది. ఉగ్ర దాడి తర్వాత భారత్ తమపై ప్రతీకార దాడిచేసే అవకాశం ఉందని పాక్ మంత్రులు అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు. ఈ క్రమంలో అక్కడి ప్రభుత్వం సరిహద్దుల్లో భారీ సైన్యాన్ని మోహరిస్తున్నది.



## పెళ్లికాబోతున్న యువతిపై యాసిడ్ దాడి

**ఆజమ్‌ఘర్, మే 3:** ఉత్తరప్రదేశ్‌లో దారుణం జరిగింది. 25 ఏళ్ల యువతిపై ఓ వ్యక్తి యాసిడ్‌తో దాడి చేశాడు. ఆ దాడిలో ఆమె ముఖం, భుజం, మెడ, శరీర పైభాగం తీవ్రంగా కాలాయి. వివరాల్లోకి వెళ్తే ఈ ఘటన యూపీలోని మో జిల్లాలో జరిగింది. రీమాకు ఇటీవలే పెళ్లి ఫిక్సైంది. ఆ పెళ్లి కోసం ఆమె ఏర్పాట్లు చేసుకుంటోంది. ఖర్చుల కోసం బ్యాంక్‌కు వెళ్లి డబ్బులు తీసుకువస్తున్న సమయంలో బైక్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు ఆమెను అడ్డగించారు. దాంట్లో ఓ వ్యక్తి యాసిడ్ తీసి ఆమెపై చల్లాడు. నువ్వు నాకు దక్కకుంటే, ఇంకెవ్వరికీ దక్కవద్దు అంటూ వార్నింగ్ ఇచ్చాడు. నిందితుడిని రామ్ జనమ్ సింగ్ పటేల్‌గా గుర్తించారు. అతను రిమాతో కొన్నాళ్ల రిలేషన్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే మరో వ్యక్తితో పెళ్లి కుదుర్చుకోవడాన్ని అతను వ్యతిరేకించాడు. మే 27వ తేదీన రీమా పెళ్లి జరగాల్సి ఉన్నది. యాసిడ్ దాడితో తీవ్ర గాయాలైన ఆమెను ప్రస్తుతం ఆస్పత్రిలో చేర్పించారు. ఆజమ్‌ఘర్‌లోని గ్లోబల్ ఆస్పత్రిలో ఆమెకు చికిత్స చేస్తున్నారు. నిందితుడు పటేల్‌తో పాటు మరో బైకర్‌ను అరెస్టు చేశారు. దాడికి వాడిన బైక్‌ను కూడా సీజ్ చేశారు. నిందితుడు తాను కేవలం రీమా వెనుక భాగంలో యాసిడ్ చల్లాలనుకున్నట్లు చెప్పాడు. ఒకవేళ ఆమె పెళ్లి ఆగిపోతే అప్పుడు ఆమెను పెళ్లి చేసుకోవచ్చు అన్న ఉద్దేశాన్ని అతను వ్యక్తం చేశాడు.



# సిఐఎలో భారీగా ఉద్యోగాలకు కత్తెర

**వాషింగ్టన్, మే 3:** అమెరికాలో ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్యను తగ్గించడమే లక్ష్యంగా పెట్టుకున్న ట్రంప్ యంత్రాంగం భారీ ఎత్తున ఉద్యోగాల్లో కోత విధిస్తున్న విషయం తెలిసిందే. ఈ ఉద్యోగాల తొలగింపు ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది. ఇందులో భాగంగా అమెరికా ప్రభుత్వం తాజాగా సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీలో సంస్కరణలకు సిద్ధమైంది. ఏజెన్సీలోని 1200 మంది ఉద్యోగులను తొలగించడానికి కసరత్తు జరుగుతున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. ఇదే పంథాలో మరికొన్ని ఏజెన్సీలలోనూ వేలాది ఉద్యోగుల తొలగింపులు ఉంటాయని వెల్లడించాయి. అయితే ఈ నివేదికలపై సిఐఎ ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో స్పందించాల్సి ఉంది.


సిఐఎలోని ప్రణాళికాబద్ధమైన కోతల గురించి అమెరికా ప్రభుత్వం చట్టసభ సభ్యులకు తెలియజేసినట్లు సమాచారం. ఏజెన్సీలో ఇకపై నియామకాల తగ్గింపునకు నిర్ణయాలు తీసుకుంటున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఏజెన్సీలో కొత్త శక్తిని నింపడానికి మరింత మెరుగ్గా మార్చడానికి చేపట్టిన సమగ్ర వ్యూహంలో భాగంగా కొన్ని మార్పులు చేస్తున్నట్లు సిఐఎ ప్రతినిధి రాట్‌క్లిఫ్ తెలిపారు. తన నేతృత్వంలో సిఐఎ వ్యక్తిగత పక్షపాతాలు లేకుండా నిష్పాక్షికంగా పని చేస్తోందన్నారు. ఎంత కష్టమైనప్పటికీ తాము ప్రపంచంలో ఎవరూ వెళ్లలేని ప్రదేశాలు వెళ్లి ప్రతి మూలలోని నిఘా సమాచారాన్ని సేకరిస్తామన్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల కోతల్లో భాగంగా ట్రంప్ యంత్రాంగం అక్కడి ప్రభుత్వ విభాగాలపై కొరడా ఝుళిపిస్తోంది. ఇందులో భాగంగా ఆరోగ్య శాఖలో 10వేల ఉద్యోగాలు, రెవెన్యూ సర్వీసులో 20 వేల ఉద్యోగాలు, 24వేల సైనిక ఉద్యోగాలు తొలగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కార్మిక శక్తిని 82 వేల నుంచి 62 వేలకు తగ్గించుకోనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఉద్యోగాల తొలగింపునకు ట్రంప్ సర్కారు బైఅవుట్‌ను అస్త్రంగా చేసుకుంది. ఈ మేరకు ఒక ఈమెయిల్ 20 లక్షల మంది ఉద్యోగులకు పంపారు. స్వచ్ఛందంగా ఉద్యోగాలను వదులుకొంటే ఎనిమిది నెలల జీతం ఇస్తారని అందులో పేర్కొన్నారు.

ఉద్యోగాలు మానేద్దామని అనుకొని ఆగిపోయిన వారు దీనిని ఎంచుకోవచ్చు. దీని ద్వారా ఇప్పటివరకు దాదాపు 40వేల మంది ఉద్యోగాల నుంచి తప్పుకున్నట్లు తెలుస్తోంది. దేశంలో అనవసర ఖర్చులు తగ్గించడమే లక్ష్యంగా ట్రంప్ డోజ్ విభాగాన్ని ఏర్పాటు చేశారు. ఉద్యోగాల కోత విషయంలో మస్క్ నేతృత్వంలోని డోజ్ విభాగం కీలక పాత్ర పోషించింది. ఈ ఉద్యోగాల తొలగింపు వల్ల అమెరికాకు వేల బిలియన్ డాలర్లు ఖర్చు మిగులుతుందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నారు.

# దేశంలో పలు రాష్ట్రాల్లో పిడుగుల వానలు

**న్యూఢిల్లీ, మే 3:** దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో పిడుగుల తో కూడిన వర్షం పడే అవకాశం ఉందని భారత వాతావరణ కేంద్రం ఇండియన్ మెటియరోలాజికల్ డిపార్టుమెంట్ హెచ్చరించింది. ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తప్పనిసరిగా అవసరమైన ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించింది. రాజస్థాన్, మధ్యప్రదేశ్,విదర్భ, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, ఒడిశా, బీహార్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో పిడుగులతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని తెలిపింది. తూర్పు రాజస్థాన్ మొదలు పశ్చిమ మధ్యప్రదేశ్, తూర్పు మధ్యప్రదేశ్, విదర్భ, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, ఒడిశా, బీహార్ మీదుగా గంగా పరివాహక పశ్చిమబెంగాల్ వరకు పిడుగుల వాన పడే ప్రమాదం ఉందని ఐఎండీ పేర్కొంది. పైన పేర్కొన్న అన్ని ప్రాంతాల్లో వడగండ్ల వాన కూడా పడే అవకాశం ఉందని తెలిపింది. అదేవిధంగా అసోం, కర్ణాటక, ఉత్తరాఖండ్‌లోని వేర్వేరు ప్రాంతాల్లో జల్లులు కురుస్తాయని వెల్లడించింది. ఆయా ప్రాంతాల్లో గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని తెలిపింది.



## కూలి కుటుంబాన్ని చిదిమేసిన భారీ వర్షం



**న్యూఢిల్లీ:** ఆకస్మికంగా కురిసిన భారీ వర్షం ఒక వ్యక్తి జీవితాన్ని అతలాకుతలం చేసింది. చెట్టు కూలి అతడి ఇంటిపై పడింది. దీంతో కుటుంబంలోని వారంతా మరణించారు. భార్యా పిల్లలు చనిపోయారు. పేద కూలీ అయిన అతడు మాత్రమే బతికిబయటపడ్డాడు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ విషాద సంఘటన జరిగింది. శుక్రవారం ఢిల్లీలో కుండపోతగా వర్షం కురిసింది. నజాఫ్‌గఢ్‌లోని ఖర్ఖరి నహర్ గ్రామంలో నివసిస్తున్న 30ఏళ్ల పేద కూలీ అజయ్ ఇంటిపై వేప చెట్టు కూలింది. ఆ ఇంట్లో నిద్రిస్తున్న అతడి భార్య 28 ఏళ్ల జ్యోతి, ముగ్గురు పిల్లలైన ఏడేళ్ల ఆర్యన్, ఐదేళ్ల రిషబ్, ఏడు నెలల ప్రియాంష్ మరణించారు. గాయపడిన అజయ్ ఆసుపత్రిలో చికిత్స పొంది డిశ్చార్జ్ అయ్యాడు. అకాల వర్షం వల్ల కుటుంబంలోని వారందరినీ కోల్పోయిన అతడు ఒంటరిగా మిగిలాడు. కాగా, ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్ జిల్లాకు చెందిన అజయ్ పేద వ్యవసాయ కూలీ. ఢిల్లీలోని ఖర్ఖరి నహర్ గ్రామంలోని శిథిలావస్థకు చేరిన చిన్న ఇంట్లో ఐదేళ్లుగా ఒంటరిగా నివసిస్తున్నాడు. పొలంలో పనులు చేసి జీవిస్తున్నాడు. కష్టపడిన డబ్బును సొంతూరిలో ఉంటున్న భార్యకు పంపేవాడు.

మరోవైపు అజయ్ ఇటీవల ఉత్తరప్రదేశ్‌లోని సొంత గ్రామానికి వెళ్లాడు. భార్య, ముగ్గురు పిల్లలతో కలిసి ఢిల్లీలోని గ్రామంలో నివసిస్తున్న ఇంటికి తిరిగి వచ్చాడు. ముగ్గురు కొడుకులకు మంచి భవిష్యత్తు ఇవ్వాలన్న ఉద్దేశంతో వారిని స్కూల్‌లో చేర్పించాడు. ఆర్థికంగా నిలదొక్కుకున్న తర్వాత మంచి ఇంట్లోకి మారాలని భావించాడు. కాగా, శుక్రవారం తెల్లవారుజా మున కురిసిన భారీవర్షానికి పాతఇంటిపై చెట్టు పడింది. ఆ ఇల్లు కూలడంతో అందులో నిద్రిస్తున్న అజయ్ భార్య, ముగ్గురు పిల్లలు మరణించారు. గాయాలతో బయటపడిన అతడు మాత్రమే ప్రాణాలు దక్కించుకున్నాడు. మరో వైపు కుటుంబ సభ్యులందరినీ అజయ్ కోల్పోవడం చూసి ఇరుగుపొరుగు వారు చలించి పోయారు. వర్షం అతడి కుటుంబానికి తీవ్ర నష్టం కలిగించిందని వాపోయారు. పొలంలో కష్టపడి పని చేసే పేద కూలీ, ఇతరులకు సహాయం చేసే అతడికి విధి ఇంత దారుణం చేస్తుందని ఎవరూ ఊహించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులతోపాటు సర్వం కోల్పోయిన అజయ్‌ను ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు అభ్యర్థించారు.

## ఒక్కరూపాయి, కొబ్బరికాయతో వివాహం

**సహరాన్‌పూర్(యుపి),మే 3:** వరకట్నం కోసం వేధింపులు జరుగుతున్న ఈ కాలంలోనూ ఓ యువకుడు పెద్ద మనసును చాటుకున్నాడు. పెళ్లి సందర్భంగా అత్తామామలు ఇచ్చిన రూ.31 లక్షల వరకట్నాన్ని వాళ్లకే తిరిగి ఇచ్చేసి తోటి యువతకు ఆదర్శంగా నిలిచాడు. వరుడి సూచన మేరకు కేవలం ఒక రూపాయి నాణెం, ఒక కొబ్బరికాయతో మొత్తం వివాహ క్రతువును పూర్తి చేశారు. ఈ ఘటన హరియాణాలోని కురుక్షేత్రలో ఏప్రిల్ 30న జరిగింది. ఉత్తర్ ప్రదేశ్‌లోని సహరాన్‌పూర్ జిల్లా భాబ్సి రాయ్‌పూర్ గ్రామానికి చెందిన శ్రీపాల్ రాణా కుమారుడు వికాస్ రాణా యువ న్యాయవాది. అభ్యుదయ భావాలు కలిగిన వ్యక్తి. ఆయన తండ్రి శ్రీపాల్ రాణా బీఎస్పీ టికెట్‌పై యూపీలోని కైరానా లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేశారు. అయితే, శ్రీపాల్ రాణా కుమారుడు వికాస్ రాణాకు హరియాణాలోని లుఖ్ఖి గ్రామానికి చెందిన అగ్రికా తన్వర్‌తో పెళ్లి సంబంధం కుదిరింది. వివాహ ముహూర్తం ప్రకారం ఏప్రిల్ 30న వికాస్ రాణా కుటుంబం ఊరేగింపుగా హరియాణాలోని కురుక్షేత్రకు వెళ్లారు. ఆ నగరంలోని ఒక హోటల్‌లో అట్టహాసంగా వివాహ వేడుకకు ఏర్పాట్లు చేశారు. ఇందులో భాగంగా తిలకం వేడుక జరుగుతున్న సమయంలో వధువు తల్లిదండ్రులు, పెళ్లికొడుకు వికాస్ రాణాకు వరకట్నంగా రూ.31లక్షల నగదును ఇచ్చారు.



అయితే వరుడు వికాస్, వరకట్నం తీసుకోకుండా పెద్ద మనసును చాటుకున్నాడు. వరకట్నం తీసుకోవడం, ఇవ్వడం సామాజిక దురాచారం అని చెబుతూ, ఆ డబ్బు తీసుకోవడానికి నిరాకరించాడు. ఆ డబ్బును పెళ్లి కూతురి తల్లిదండ్రులకు తిరిగి ఇచ్చేశాడు. తమకు వధువే ఒక కట్నం అని వికాస్ రాణా అన్నారు. దీంతో వికాస్ రాణా, అగ్రికా తన్వర్‌ల పెళ్లి వేడుకను కేవలం ఒక కొబ్బరికాయ, ఒక రూపాయి నాణెంతో జరిపించారు. కట్నం తీసుకోకపోవడం ద్వారా వికాస్ రాణా సభ్య సమాజానికి, ఈతరం యువతకు గొప్ప సందేశాన్ని ఇచ్చారు. నా కొడుకు వికాస్ రాణా కర్ణాటక హైకోర్టులో న్యాయవాది. కోడలు అగ్రికా తన్వర్ పోస్ట్ గ్రాడ్యుయేట్. అభ్యుదయ భావంతో నా కుమారుడు వరకట్నం తీసుకోలేదని శ్రీపాల్ రాణా చెప్పారు. ఇలాంటి ఘటనలు వరకట్నం కోరుకునే యువతకు చెంపదెబ్బ లాంటివని అంటున్నారు.

# సింధుజలాల మళ్లింపు నిర్మాణాలను పేల్చేస్తాం



## పాక్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ ప్రేలాపనలు

**ఇస్లామాబాద్, మే 3:** పహల్గాంవ్‌లో పర్యాటకులపై ఉగ్రదాడితో భారత్ పాకిస్థాన్‌ల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఆ దాడి తర్వాత పాక్ నడ్డివిరిచేలా కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంది. అందులో సింధుజలాల ఒప్పందం అమలు నిలిపివేత కూడా ఒకటి. దీని గురించి మాట్లాడుతూ తాజాగా పాక్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ ప్రేలాపనలు చేసారు. సింధుజలాలను మళ్లించేందుకు భారత్ ఏ నిర్మాణం చేపట్టినా ధ్వంసం చేస్తామంటూ ప్రేలాపనలు చేసారు. పహల్గాంవ్‌లోని బైసారన్ లోయలో గతనెల 22న పర్యాటకులపై ఉగ్రవాదులు పాశవిక దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇలా ఇరుదేశాలమధ్య వైషమ్యాలు తారస్థాయికిచేరిన సందర్భాలు అనేకం ఉన్నాయి. అయితే ఇందుకు ప్రతిగా నదీజలాల ఒప్పందాన్ని పక్కనపెట్టడం ఇదేప్రథమం. పాకిస్థాన్ ఆర్థికవ్యవస్థపై ఈ నిర్ణయం తీవ్ర ప్రభావంచూపిస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

ఈ ఒప్పందం నిలిపివేత పాక్ నేతలు పలుమార్లు భారత్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసారు. పాక్ మాజీ విదేశాంగమంత్రి పిపిపి చీఫ్ భిలాలవల్ భుట్టో జర్దారీ నోరు పారేసుకున్నారు. సింధునదిలో నీరు పారకపోతే రక్తం పారుతుందంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసారు. సింధూనది తమదేనని ఆ నాగరికతకు నిజమైన సంరక్షకులం తామేనంటూ పలు అసందర్భపు వ్యాఖ్యలు చేసారు.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# కూటమి ప్రభుత్వంలో రైతు సంక్షేమం మహర్దశకు చేరుకుంది

## మంత్రి రామానాయుడు

**పోడూరు, మే-03, ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వంలో రైతు సంక్షేమ మహర్దశకు చేరిందని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు అన్నారు. మన రైతు మన రామానాయుడు కార్యక్రమంలో పాలకొల్లు నియోజకవర్గంలో అరటి కట్ల, కొమ్ముచిక్కాల గ్రామాల్లో కోటి ఎనిమిది లక్షలతో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. 23.70 లక్షలతో కొమ్ము చిక్కాల గ్రామంలో కర్ణాల పుంత దగ్గర లో రాపాక చానెల్ పై గ్రావెల్ రహదారుల పనులు, 27.70 లక్షలతో గ్రామ పంచాయతి దగ్గరలో రాపాక చానెల్ పై గ్రావెల్ రహదారి నిర్మాణ పనులకు, రూ.15.00 లక్షలతో అరట్లకట్ట గ్రామంలో అరట్ల కట్ట బ్రాంచ్ చానల్ పై గ్రావెల్ రహదారి నిర్మాణ పనులకు రూ. 41.50 లక్షలతో రాపాక చానెల్ పై గ్రావెల్ రహదారి నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. ముందుగా ఆయా గ్రామాల్లో మంత్రి రామానాయుడుకు పెద్ద సంఖ్యలో రైతులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ రైతుల కష్టం కన్నీళ్లు తెలిసిన వాడిగా నిరంతరం రైతుల అభివృద్ధి సంక్షేమం కోసం పనిచేస్తున్నానని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వంలో నా నియోజకవర్గ పరిధి కొమ్ముచిక్కాల నుంచి తిల్లపూడి పాలెం శివారు వరకు రాపాక ఛానల్ వెంబడి నాలుగైదు సార్లు పాదయాత్ర జరపగా గట్టు వెంబడి వెళ్లే పరిస్థితి లేక సమీప కొబ్బరి తోటలు, పుంతలు,



రైల్వే ట్రాకుల గుండా వెళ్ళవలసి వచ్చింది అన్నారు. రైతులు నడవడానికి కాకుండా పండిన ధాన్యాన్ని తెచ్చుకునే పరిస్థితులు లేవని చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కోడి విజయభాస్కర్, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, తుల రామలింగేశ్వరరావు, ఉనమట్ల కబర్ధి పోత్తూరి కుమార్ స్వామి రాజు, చింతపల్లి సత్యనారాయణ పోత్తూరి విజయకుమార్ రాజు, కోడేటి రాంబాబు, చింతపల్లి శ్రీనివాసు, చింతపల్లి లక్ష్మీ కుమార్ ఇ జక్క%శీ% శెట్టి సత్యనారాయణ, రామకృష్ణ, , అందే కోటి వీరభద్రం, సాగర్ సత్యనారాయణ తదితర నాయకులు పాల్గొన్నారు.



# శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి

## ప్రత్యేక పూజలు నిర్వహణ

**మొగల్తూరు మే 3 (ప్రభాతవార్త)** కేపీ పాలెం నార్త్ గ్రామంలో వెలసియున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో కేపీ పాలెం నార్త్ గ్రామానికి చెందిన కొబ్బరికాయలు వ్యాపారి కొండేటి నాగేశ్వరరావు సూర్యవతి కొండేటి వెంకటేశ్వరరావు లక్ష్మి కొండేటి ఏడుకొండలు పార్వతి దంపతులచె శనివారం శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకములు నిర్వహించారు అనంతరం వారి ఆర్థిక సహాయంతో ఆర్థిక సహాయం ఆలయ ఆవరణలో భారీ అఖండ అన్న సమారాధన నిర్వహించారు కావున భక్తులు పలు గ్రామాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని అన్న సమారాధన స్వీకరించారు కమిటీ వారు భక్తులకు ఎటువంటి అసౌకర్యములు కలుగకుండా దగ్గరుండి చూసుకున్నారు



# నాలుగు గ్రామాల్లో అభివృద్ధి పనులకు నిధులు

**ప్రభాతవార్త నర్సాపురం :** నర్సాపురం నియోజకవర్గంలో నూతన అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం. నర్సాపురం నియోజకవర్గంలోని నరసాపురం మండలంలో పలుచోట్ల ముఖ్యమైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాల్లో నర్సాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ మరియు భీమవరం నియోజకవర్గం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు ) మరియు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రారంభించిన ముఖ్యమైన అభివృద్ధి పనులు: బైనపాలెం, ఎల్.బి.చెర్ల పంచాయతీలో నూతన అంగన్వాడీ పాఠశాల భవనం (రూ. 16.00 లక్షలు) చిల్లపాలెం, ఎల్.బి.చెర్లలో అంతర్గత సిమెంట్ కాంక్రీట్ రోడ్డు నిర్మాణం (రూ. 10.00 లక్షలు) కొప్పర్రు గ్రామం వినాయకుని గుడి సమీపంలో అంగన్వాడీ పాఠశాల భవనం (రూ. 12.00 లక్షలు) కొప్పర్రు పంచాయతీ పరిధిలో మూడు ప్రదేశాల్లో కొత్త అంగన్వాడీ భవనాలు (ప్రతి ఒక్కటి రూ. 12.00 లక్షల చొప్పున) కొప్పర్రు గ్రామంలోని పీతలవాని గరువులో అంగన్వాడీ భవనం (రూ. 12.00 లక్షలు) కొప్పర్రు గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో సిసి రోడ్ల నిర్మాణం (రూ. 40.00 లక్షలు) కొప్పర్రు పి.డబ్ల్యూ.ఎస్ స్కీమ్ దగ్గర జల జీవన్ మిషన్ పనులు (రూ. 86.10 లక్షలు) ఈ అభివృద్ధి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపర్చే దిశగా ముఖ్యమైన అడుగులుగా నిలవనున్నాయి. ప్రభుత్వ సంకల్పంతో ప్రజల నిత్యజీవితాన్ని మెరుగుపర్చేలా ఈ పనులు చేపట్టడం జరగడం గర్వకారణమని శాసనసభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆకన చంద్రశేఖర్, పోలిశెట్టి శ్రీనివాస్, వాతాడి ఉమా ,బొక్క రాధాకృష్ణ, సోనీ, వలవల నాని, ప్రత్తి లక్ష్మీ సంపూర్ణ , రావూరి సురేష్, మైల వసంతరావు, కటకం శెట్టి సంజీవరావు, నిప్పులేటి





తారకరామారావు మరియు నియోజవర్గ జనసేన టిడిపి బిజెపి బిజెపి నాయకులు జన సైనికు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి

## ఎల్ఓసి అందజేసిన రాష్ట్ర మంత్రి కొలుసు

**నూజివీడు,మే 03:ప్రభాతవార్త** రాష్ట్రంలో ఏ ఒక్క పేదవాడు మెరుగైన వైద్యానికి దూరం కాకూడదనీ రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు.శనివారం ఆగిరిపల్లి మండలం ఆగిరపల్లి గ్రామానికి చెందిన పి.నాగరాజు అనారోగ్యంతో బాధపడుతున్నారని వారి మెరుగైన చికిత్స కోసం కొంత ఆర్థికసహాయం కోసం కుటుంబసభ్యులు మంత్రి కొలుసు పార్థసారథి దృష్టికి తీసుకురాగా కేవలం 24 గంటల్లో శనివారం చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ,2లక్షల రూపాయల ఎల్ వో సి మంజూరు పత్రాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.అపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సిఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎల్ఓసిని మంజూరు చేయించిన రాష్ట్ర మంత్రి



కొలుసు పార్థసారథికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కేవలం 24 గంటల్లో ఆర్థిక సహాయం అందడంతో బాధిత కుటుంబం సమయానికి దేవుడిలా మంత్రివర్యులు అదుకొన్నారని తమ కృతజ్ఞతను తెలిపారు.

# శతక పద్యాలు నేర్చుకోండి.

**అత్తిలి - మే 3 ( ప్రభాత వార్త ):** విద్యార్థులు వేమన వంటి మహా కవుల శతక పద్యాలను నేర్చుకోవాలని రిసోర్స్ పర్సన్ కె. సత్యనారాయణ అన్నారు. అత్తిలి శాఖా గ్రంధాలయంలో వేసవి శిక్షణలో భాగంగా విద్యార్థులకు వేమన శతక పద్యాలు చెప్పి వాటి అర్థాలు చెప్పారు. అక్బర్ బీర్బల్ ఖాతాలను చెప్పారు. విద్యార్థులకు చెస్ ఆటలో మెళుకువలు తెలిపారు. రిటైర్డ్ గ్రంధాలయాధికారి గంధం శేష వేంద్రరావు , గ్రంధాలయాధికారి డి. కృష్ణారావు, వి లక్ష్మణరావు , ఆర్. దాన కృష్ణ , ఎం. శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



# చాట్రాయి మండలం లో కొలువు తీరిన సమస్య

## - మంత్రిగారు దృష్టిపెట్టండి

**ప్రభాతవార్త చాట్రాయి :** వెనుకబడిన చాట్రాయి మండలంలో అనేక సమస్యలు ఉండగా ప్రజల గోడు పట్టించుకోవటం లేదని పలువురు అంటున్నారు.మెట్ట ప్రాంతమైన చాట్రాయి మండలంలో అనేక సమస్యలు కొలువుతీరి ఉన్నాయి. ముఖ్యంగా చింతలపూడి ఎత్తిపోతల పథకం పేజ్2 పనులను నిలిపివేయటం వల్ల మెట్ట ప్రాంత రైతాంగానికి తీరని లోటు జరిగిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేలాది ఎకరాలకు నీరు అందే విధంగా నాడు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని రూపొందిస్తే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎక్కడ పనులు అక్కడే చతికిల పడ్డాయి. సాగునీటిని అందించే పథకాలను నిర్వీర్యం చేయటంపై ఈ ప్రాంత రైతాంగం వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేసి రైతు వ్యతిరేక ప్రభుత్వంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలన కొనసాగిందని రైతాంగానికి ఎటువంటి మేలు చేయకుండా కాలక్షేపం చేశారని కోపంతో ఆ ప్రభుత్వంపై కక్ష తో తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి పది మాసాలు పూర్తి అవుతున్నా ఎప్పటికప్పుడు ఎంత లోపలి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తామని చెప్పడమే తప్ప అధికారులు వచ్చిన దాఖలాలు లేవు.ఇదిఇలా ఉండగా మండల కేంద్రంలో బస్టాండ్ లేక ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం మండల కేంద్రానికి వందలాదిమంది ప్రజలు వస్తూ ఉంటారు. బస్టాండ్ లేకపోవడంతో నిలువు కాళ్ళ మీద నడిరోడ్డు మీద నిలబడి ఉండాల్సిన దుస్థితి ఏర్పడింది. మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని గత 20 సంవత్సరాల నుండి మండల ప్రజలు కోరుతున్నప్పటికీ పట్టించుకునే నాధుడే కరువయ్యారనే పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాడు స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా ప్రతి మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతో తాహసిల్దార్ కార్యాలయం వద్ద స్థలం కూడా చేయడం జరిగింది. ఫైర్ స్టేషన్ నిర్మాణం చేయాలని నాడు నూజివీడు



శాసనసభ్యులుగా ఉన్న డాక్టర్ చిన్నం రామకోటయ్య ప్రభుత్వానికి పలుమార్లు విజ్ఞాపనలు చేశారు. కానీ నాటి నుండి నేటి వరకు ఆ సమస్య పరిష్కారం కాలేదు. మండలంలో అన్ని గ్రామాల్లో డ్రైనేజీ సమస్య ఎక్కువగా ఉండటంతో మురుగునీరు నిల్వ ఉండి దోమలు అధికమై ప్రజలు జ్వరాలు బారిన పడుతున్నారు. ఈ విధంగా చాట్రాయి మండలంలో అనేక సమస్యలు ఉన్నప్పటికీ పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఈనెల 5వ తేదీ నుండి ఆధార్ మొబైల్ క్యాంపులు

**పెనుమంట్ర మే-3, ప్రభాతవార్త:** ఈనెల 5వ తేదీ నుండి 14వ తేదీ వరకు ఆధార్ మొబైల్ క్యాంపులు నిర్వహించబడునని మండల పరిషత్ అభివృద్ధి అధికారి తెలిపారు. ఈనెల 5, 6 తేదీలలో జుత్తిగ, బట్లమోగుటూరు, వోడూరు, 7, 8 తేదీలలో నాత్తా రామేశ్వరం, వెలగల వారి పాలెం, సత్యవరం, 12, 13 తేదీలలో మాముదూరు, మల్లిపూడి, వెలగలేరు, 14, 15 తేదీలలో పాలమూరు-01, సోమరాజు ఇల్లందులపర్రు, నెగ్గిపూడి గ్రామాలలో ఈ ఆధార్ క్యాంపులు రెండేసి రోజులు చొప్పున జరుగునని తెలిపారు. కావున ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# శాఖ గ్రంధాలయంలో

## స్పోకెన్ ఇంగ్లీష్ పై అవగాహన

**పెనుమంట్ర, మే-03, ప్రభాతవార్త:** మండలంలోని మార్టేరు శాఖా గ్రంధాలయంలో వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా 5 వ రోజు శనివారం పిల్లలకు పి సువర్ణ గౌరి పిల్లల చేత స్పోకెన్ ఇంగ్లీష్ మాట్లాడం, పిల్లల చేత పేపర్ క్రాఫ్ట్ మీద అవగాహన కల్పించడం జరిగినట్లు గ్రంథ పాలకుడు పి టి ఎస్ కుమార్ తెలిపారు. రామక్రిష్ణ సేవా సమితి లో మానవత ఆధర్యంలో నిర్వహించే పిల్లలకు చిర్ల సూర్య నారాయణరెడ్డి పిల్లలకు భగవద్గీత శ్లోకాలు నిర్వహించడం జరిగింది. విశ్రాంత పీఎంఓ వి రామ కృష్ణ పిల్లలకు ఆరోగ్యం సంబంధించి మంచి విషయాలు చెప్పడం జరిగినది. ఈ వేసవి విజ్ఞాన శిబిరంలో



విద్యార్థుల ఎం కార్తీక్ స్వరూప్ రెడ్డి, డి జయంత్, జస్వంత్, కే తనుజ, ఎస్ ఎస్ టి రెడ్డి, ఎన్ లోహిత, ఎం అనీష్, ఎస్ గంగా శ్రీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి ప్రజా రాజధాని అమరావతి - తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి

**తణుకు, మే 3 ( ప్రభాత వార్త) :** నాటి ఘన చరిత్ర పునరావృతం అయ్యేలా, నవ్యాంధ్ర ప్రగతి ప్రజా రాజధాని అమరావతికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అమరావతి పునఃప్రారంభోత్సవానికి జరిగిన శంకుస్థాపన అత్యంత వైభవంగా విజయవతం అయ్యిందని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. దేశ ప్రధాని నరేంద్రమోదీ పాల్గొన్న ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న జిల్లా, నియోజకవర్గ ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో ప్రతి పౌరుడు సగర్వంగా నా రాజధాని అమరావతి అని చెప్పుకునేలా నిర్మాణం చేపడతానని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పడం అభినందనీయమన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో బలమైన భారత్ ఆవిష్కృతమై ప్రపంచ ఆర్థిక శక్తిగా ఎదిగేందుకు మద్దతు తెలపడం వెనుక చంద్రబాబు పట్టుదల కనబడుతోందని చెప్పారు. సరిలేరు చంద్రబాబుకు అంటూ ప్రధాని మోదీ ప్రశంసలత ముంచెత్తారని గుర్తు చేశారు. అమరావతి రాజధానికి అభవృద్ధితోపాటు పోలవరం ప్రాజెక్టును త్వరితగతిన పూర్తయ్యేలా తాను సహకరిస్తానని మోదీ హామీ ఇవ్వడం హర్షణీయమన్నారు. రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, ప్రధాని నరేంద్రమోదీ సహకారంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరింత అభవృద్ధి సాధిస్తుందని ఎమ్మెల్యే రాధాకృష్ణ ఆశాభావం వ్యక్తం చేశారు.



# రెడ్ క్రాస్ సేవలు విస్తృతం చేయాలి

**భీమవరం మే 3 ప్రభాతవార్త :** జిల్లాలో రెడ్ క్రాస్ సేవలను మరింత విస్తృతం చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు అన్నారు.శనివారం జిల్లా కలెక్టరేట్ పి.జి. ఆర్.ఎస్ సమావేశ మందిరంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పశ్చిమగోదావరి జిల్లా శాఖ వార్షిక సర్వసభ్య సమావేశంను జిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. డిఆర్ఓ మాట్లాడుతూ రెడ్ క్రాస్ ఎక్కడ ఉన్నా నిస్వార్ధ సేవా కార్యక్రమాలు చేపడుతుందన్నారు. జిల్లాలో గత మూడు సంవత్సరాలుగా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జరిగిన సేవా కార్యక్రమాలు, ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాలు గురించి రెడ్ క్రాస్ సిబ్బందిని అభినందించారు. జిల్లాలో రెడ్ క్రాస్, జిల్లా అధికారులు అందిస్తున్న సేవలకు గుర్తుగా వరుసగా మూడు సంవత్సరాలుగా జిల్లా గోల్డ్ మెడల్ కు ఎంపిక కావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో తల సేమియా, ఐ బ్యాంక్ సెంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు



మరిన్ని సేవా కార్యక్రమాలు త్వరలో ఏర్పడే నూతన కమిటీ ఆధ్వర్యంలో జరగాలని డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు సూచించారు. నూతన కమిటీ ఎంపిక ప్రక్రియను త్వరలో పూర్తి చేయడం జరుగుతుందని డిఆర్ఓ ఈ సందర్భంగా తెలిపారు.సమావేశంలో రెడ్ క్రాస్ పశ్చిమగోదావరి జిల్లా శాఖ చైర్మన్ మంతెన శివరామభద్రిరాజు, రెడ్ క్రాస్ జీవిత కాలసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ఆఖండ అన్న సమారాధన నిర్వహణ

**మొగల్తూరు మే 3 (ప్రభాతవార్త):** కేపీ పాలెం నార్త్ పంచాయతీ పరిధిలో కందుల పాటి వారిమెరక లో వెలసియున్న శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయమునందు శనివారం ఉదయం స్కంద షష్టి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకములు ఆలయ నిర్మాత కందుల పాటి ముత్యాలరావు ఆధ్వర్యంలో భక్తులు ఘనంగా నిర్వహించారు అనంతరం ఆలయ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో భారీ అఖండ అన్న సమారాధన నిర్వహించారు కావున భక్తులు పలు గ్రామాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని అన్న సమారాధన స్వీకరించారు కమిటీ భక్తులకు ఎటువంటి అసౌకర్యములు కలుగకుండా దగ్గరుండి చూసుకొన్నారు



# ప్రభుత్వ కార్యాలయాల్లో మోడీ ఫోటో మరిచారు

ప్రభాతవార్త చాట్రాయి : అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటోలు తో పాటు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటో కూడా తప్పనిసరిగా పెట్టాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినప్పటికీ చాట్రాయి మండలంలో ఏ ప్రభుత్వ కార్యాలయంలో మోడీ ఫోటో కానరావడం లేదు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ ఫోటో తప్ప నరేంద్రమోడీ ఫోటో పెట్టేందుకు అధికారులు ఇష్టపడటం లేదని తెలుస్తోంది. ప్రధానమైన కార్యాలయాల్లో అయినా ఫోటో పెట్టకపోవడం పై పలువురు విమర్శలు చేస్తున్నారు. మండల పరిషత్, తహసీల్దార్ వంటి ప్రధాన కార్యాలయంలో కూడా ఫోటో కానరావడం లేదు. రాష్ట్ర సమాచార శాఖ మంత్రిగా నూజివీడు నియోజకవర్గ శాసనసభ్యులు కొలుసు పార్థసారథి దీనిపై స్పందించాల్సిన అవసరం ఉందని పలువురు అంటున్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి కొట్లాది రూపాయలు నిధులు వస్తున్నట్లు



సాక్షాత్తు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనేక ప్రకటనలు చేస్తున్నప్పటికీ ఫోటో ఏర్పాటుపై ఎందుకు దృష్టి పెట్టడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దీనిపై దృష్టి సారించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటో ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# యోగాతో మానసిక వత్తిడి నుంచి దూరం:జె.సి. రాహుల్ కుమార్ రెడ్డి

భీమవరం మే 3 ప్రభాతవార్త :ఉద్యోగులు మానసిక ఒత్తిడిని అధిగమించి విధులను మరింత ఉత్సాహంగా నిర్వహించేందుకు యోగ అభ్యసనం ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం భీమవరం కాస్మోపాలిటీ క్లబ్ ఆడిటోరియంలో ఈషా ఫౌండేషన్, భీమవరం వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగులకు యోగ, ప్రాణాయం, మెడిటేషన్ పై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉద్యోగులు ఎంతో ఒత్తిడికి గురి అవుతుంటారని, ఒత్తిడి నుండి ఉపశమనం పొందేందుకు యోగా చక్కటి మార్గం అన్నారు. ఆరోగ్యవంతమైన ఆహారం స్వీకరించలేకపోవడం, సరైన వ్యాయామం లేకపోవడం, ఒత్తిడిని కలిగి ఉండటంతో షుగరు, బిపి, తదితర వ్యాధులతో ఎక్కువ మంది ఇబ్బంది పడుతున్నారని, వీటిని జయించాలంటే తేలికగా ఇంటి వద్దనే యోగా అభ్యసనం చేస్తే అన్నింటికీ పరిష్కారం లభిస్తుందన్నారు. సద్గురు వాసుదేవ్ చే స్థాపించిన లాభాపేక్షలేని, ఆధ్యాత్మిక సంస్థ ఇషా ఫౌండేషన్ అన్నారు. యోగా వలన శారీరక శ్రమ, ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగి లంబార్ ప్రాంతాన్ని ఉత్తేజితం చేస్తుందని, వెన్నెముకతో పాటు కండరాలను కూడా బలోపేతం చేస్తుందన్నారు. హైదరాబాద్ కి చెందిన ఏషాంగ్ రవి చంద్రారెడ్డి ఉద్యోగులను వివిధ యోగాసనాలు వేసే విధానాలను, ప్రాణాయం,నాడి శుద్ధి ప్రక్రియ విధానాలను డిజిటల్ స్క్రీన్ ద్వారా తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు, డీఈవో ఈ నారాయణ, డిపిఓ బి అరుణశ్రీ, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, భీమవరం మున్సిపల్ కమిషనర్ కే.రామచంద్రారెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ శాఖల ఉద్యోగులు, భీమవరం ఇషా కోఆర్డినేటర్



మరియు గైనకాలజిస్ట్ డాక్టర్ డి.విజయ, ఇషా వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వరాల వెంకన్న ను దర్శించుకున్న భక్తులు.

అత్తిలి – మే3:( ప్రభాత వార్త ): అత్తిలి మండలం ఈడూరు గ్రామం లోగల వరాల వేంకటేశ్వరస్వామిని అత్యధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఆలయ అర్చకుడు వాడపల్లి శేఖరాచార్యులు ఆధ్వర్యంలో సుప్రభాత సేవ , తోమాల సేవ , విశేష అర్చనలు జరిపారు. భక్తులకు దేవాలయ కమిటీ సహకారం తో అన్నదానం జరిపారు. అత్తిలి రైల్వే స్టేషన్ రోడ్డులో గల బాలాజీ వేంకటేశ్వరస్వామి వారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వాడపల్లి సత్యనారాయణాచార్యులు , వల్లి వెంకటేష్ , సూర్య తేజ ఆధ్వర్యంలో స్వామి వారికి తోమాల సేవ , కర్పూర తిలక ధారణ కార్యక్రమాలు , అర్చనలు జరిపారు. స్వామి వారిని విశేషంగా అలంకరించారు. భక్తులకు ప్రసాద వితరణ జరిపారు.



# బడిఈడు పిల్లలను పనిలో పెట్టుకోవద్దు



తణుకు, మే 3 (ప్రభాత వార్త): లేబర్ డే వారోత్సవాల్లో భాగంగా లేబర్ డిపార్ట్‌మెంట్ అధికారులు, న్యాయవాదులు, చైల్డ్ డెవలప్‌మెంట్ విభాగం సిబ్బంది, పోలీసు సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు తణుకు పట్టణ పరిధిలో ఆయా దుకాణాల్లో బాల కార్మికులను గుర్తించే కార్యక్రమం నిర్వహించారు. 14 ఏళ్ల లోపు పిల్లలను పనిలో పెట్టుకోరాదని పిల్లలను పనిలో పెట్టుకుంటే అందుకు శిక్ష, జరిమానా ఉందని, 14 ఏళ్ల లోపు పిల్లలను బడికి పంపాలని తెలిపారు. న్యాయవాదులు కౌరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎవరైనా 14 ఏళ్ల లోపు పిల్లలను పనికి పెట్టుకుంటే చైల్డ్ లైన్ 1098, పోలీసు టోల్ ఫ్రీ 100 లేదా ఉచిత న్యాయ సేవల సంస్థ టోల్ ఫ్రీ నంబర్ 15100 కు తెలియ చేయాలని కోరారు. న్యాయవాది కామన మునిస్వామి మాట్లాడుతూ మండల న్యాయ సేవల కమిటీ తణుకు వారి ద్వారా ప్రతి రోజూ ఉచిత న్యాయ సలహాలు, న్యాయ సహాయం, సేవలు అందిస్తారని చెప్పారు. సంవత్సర ఆదాయం రూ. 3 లక్షల లోపు ఉన్నవారు ఉచిత న్యాయ సహాయానికి అర్హులని తెలిపారు. ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో లేబర్ ఆఫీసర్ కిరణ్ కుమార్, సీనియర్ న్యాయవాదులు టి.సత్యనారాయణ రాజు, ఎ.అజయ్ కుమార్, పారా లీగల్ వాలంటీర్లు వెంకటగిరి, కె.నరసన్న, కె.అరుణ్ బాబు, ఎం.శ్రీదేవి, కె.నాగమల్లీశ్వరి, పోలీసు సిబ్బంది, సీడీపీవో సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయం నందు ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవవేడుకలు నిర్వహణ



మొగల్తూరు మే 3 (ప్రభాతవార్త) మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు శనివారం ప్రపంచం పత్రిక స్వేచ్ఛ దినోత్సవ వేడుకలు ఎంపీడీవో సిహెచ్ త్రిశూలపాణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అనంతరం మొగల్తూరు గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు జివిఎస్ ఎస్వీ సూర్యనారాయణ రావుకు పూల బొకే ఇచ్చి అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా నిస్వార్ధముగా తమ గళంతోను కలంతోను తెలియజేస్తూ ప్రజలను మరియు ప్రజాప్రతినిధులను చైతన్య పరుస్తూ విశిష్టమైన సేవలందిస్తున్న జర్నలిస్టు సోదరులందరికీ వారు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్ త్రిశూలపాణ మండల జనసేన పార్టీ అధ్యక్షుడు కొల్లాటి గోపికృష్ణ జనసేన పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు ఉప్పులూరి రాంబాబు జనసేన పార్టీ నాయకులు అందే రంగబాబు ఎంపీడీవో కార్యాలయం సూపర్డెంట్ శ్రీనివాస్ కార్యాలయ సిబ్బంది మారంపూడి మౌనిక బాలాజీ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# హెూమియో వైద్య శిబిరం

అత్తిలి – మే 3 ( ప్రభాత వార్త ):శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం పిఠాపురం వారి ఆధ్వర్యంలో ఉమర్ అలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ వారు బల్లిపాడు గ్రామం దత్తత తీసుకున్న డాక్టర్ దండు పద్మావతి సౌజన్యంతో ఆశ్రమ శాఖలో ఉచిత హెూమియో వైద్య శిబిరం నిర్వహిం చారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో33 మందికి ఉచిత బీపీ పరీక్షలు,హెూమియో మందులు అందించారు. నలుగురు వైద్య బృందం సేవలు అందించారు. పీఠం ట్రస్ట్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి..



**ఏలూరు,మే,3: ప్రభాతవార్త :** జిల్లాలో ధరల నియంత్రణ కొరకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో జెసి పి. ధాత్రిరెడ్డి అధ్యక్షతన ధరల నియంత్రణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యవసర వస్తువులు, కూరగాయల ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. హెూల్ సేల్ , రిటైల్ రంగంలో ధరలను విశ్లేషించాల్సిన అవసరం ఉందన్నారు. వినియోగదారులకు కూరగారయలు, నిత్యవసరాల ధరలు అందుబాటులో ఉండేలా పర్యవేక్షించాలని అధికారులకు స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వై. ప్రతాప్ రెడ్డి, జిల్లా ఉద్యనవాన శాఖ అధికారి ఎస్. రామ్మోహన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి హబీబ్ భాషా, జిల్లా వ్యవసాయ వాణిజ్య, మార్కెటింగ్ అధికారి వి. మహేంద్రనాద్, జిల్లా డిప్యూటీ కంట్రోలర్ (లీగల్ మెట్రాలజీ) అధికారి బి.వి. హరిప్రసాద్, ఎపిఎంఐపి ప్రాజెక్టు డైరెక్టర్ రవికుమార్, జిల్లా లోని రైతు బజారులోని ఎస్టేట్ అధికారులు, రైతులు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ శ్రీనివాస రాజుకు సత్కారం

**భీమవరం మే 3 ప్రభాతవార్త :** ఎన్ని అవరోధాలు, ఇబ్బందులు ఎదురైనాకానీ పత్రికా స్వేచ్ఛకు ప్రతీకగా జర్నలిస్టులు నిలుస్తున్నారని మీకోసం స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ అన్నారు. భీమవరం మెంటేవారి తోటలో పత్రిక స్వేచ్ఛ దినోత్సవాన్ని పురస్కరించుకుని మీకోసం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో భీమవరం జర్నలిస్ట్ పత్సమట్ల శ్రీనివాస రాజును సత్కరించారు. వారు మాట్లాడుతూ కచ్చితమైన సమాచారాన్ని నిర్భయంగా అధించడంలో మీడియా ప్రధాన పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రజాస్వామ్యానికి మూలస్థంభాలలో పత్రిక స్వేచ్ఛ ఒకటి అని అన్నారు. అనంతరం సభ్యులు మద్దాల



సాయిబాబు, ఈమని పవన్ శర్మ, జ్యోతి, ఆరుద్ర, తిరుమల, రాజేష్, పండు, రాము తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోకి భయపడుతున్న ఉపాధి హామీ శ్రామికులు

**వేలేరుపాడు, ఏప్రిల్ 3, ప్రభాత వార్త :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం శ్రామికులకు కనీస వేతనాన్ని రూపాయల 263 నుంచి 300కు ఏప్రిల్ 10 నుండి పెంచటం జరిగింది. బోగస్ మాస్టర్లకు అడ్డుకట్ట వేయడంతో పాటు పనివేళ్లలో మార్పులు చేశారు. బోగస్ మాస్టర్ల ఏరివేత కోసం తీసుకువచ్చిన ఎన్.ఎం.ఎం.ఎస్ హాజరుతోనే అసలు చిక్కు మొదలైంది. ఉదయం 6 గంటల నుండి 7గంటల30 నిమిషాల మధ్య కాలంలో ఒక ఫోటో 11 గంటలకు మరో ఫోటో అప్లోడ్ చేయాల్సి వస్తుంది. కొన్ని మొబైల్స్ లో ఫొటోస్ తీసుకోకపోవడం, పనిచేసే ప్రదేశంలో సిగ్నల్స్ మళ్లీమళ్లీ వచ్చి పోవడం, గ్రూపులో ఉన్నటువంటి పదిమందిని ఫోటో తీస్తే అది కొంతమందిని మాత్రమే తీసుకోవడం, ఫొటోస్ సేవ్ అవ్వకపోవడం, ఫోటో క్యాప్చర్ అవ్వకపోవడం అంటే సమస్యలు ఎదురవుతున్నాయి. ఫీల్డ్ అసిస్టెంట్లు రెండవసారి ఫోటో తీసుకోకపోతే నెక్స్ట్ డే యాప్ లో ప్రాబ్లమ్స్ చూపిస్తుంది. హాజరు టైం లో ఫోటో క్యాప్చర్ అవ్వకపోవడం, సర్వర్ బిజీ రావటం వంటివి జరుగుతూ ఉన్నాయి. ఒకవక్క వేసవికాలంలో ఎండలు బెంబెలెత్తిస్తుంటే మరొకపక్కా ఈ ఫోటోలతో ఉపాధి హామీ శ్రామికులు భయపడిపోతున్నారు . ఎన్.ఎం.ఎం.ఎస్ లో హాజరు పడకపోతే వారికి కనీస వేతనం అందుతుందో లేదో అని చాలామంది భయానికి గురవుతున్నారు. ఆఫ్ లైన్ లో పని చేయడం వల్ల డబ్బులు పడతాయా లేదా అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఉదయం హాజరుతో ఇబ్బంది లేకపోయినప్పటికీ వయస్సు ఎక్కువ ఉన్నవారికి బీపీ షుగర్ వంటి సమస్యలు ఉన్నవారికి రెండవసారి హాజరుతో చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి



వస్తుంది కాబట్టి ఉపాధి హామీ శ్రామికులు ఈ రెండవ సారి హాజరు విషయంలో మినహాయింపు ఇవ్వాలని కోరుచున్నారు.

# సమ్మర్ క్యాంప్ లను సద్వినియోగం చేసుకోవాలి

భీమవరం మే 3 ప్రభాతవార్త : సమ్మర్ క్యాంప్ లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఈది ఫౌండేషన్ ఫౌండర్ ఈది రవికుమార్ అన్నారు. భీమవరం పెదపేట ఏదోను ప్రార్ధన మందిరంలో సండే స్కూల్ విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఫౌండేషన్ ద్వారా సుమారు 300 విద్యార్థులకు నెలరోజుల పాటు డాన్స్, పాటలు, మానసిక ధైర్యంపై అవగాహన వంటి విపిసి శిక్షణ అందించబడునని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో శాంతకుమారి, ఫిలిం శేఖర్, గాతల సందీప్, ఆదర్ రాజు, భీమవరం, ఉండి నియోజకవర్గ సండే స్కూల్



విద్యార్థులు పాల్గొన్నారు.

# ధాన్యం తూకాల్లో మోసాలను అరికట్టాలి -ఏపీ రైతు సంఘం

పెనుమంట్ర, మే–03, ప్రభాతవార్త: మండలంలోని జుత్తిగ రైతు సేవ కేంద్రం వద్ద ధాన్యం తూకాల్లో మోసాలు అరికట్టాలని, వెంటనే గోనెసంచులు ఇవ్వాలని ఏపి కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో రైతుసేవా కేంద్రానికి తాళం వేసి ధర్నా చేశారు. దీంతో సంఘటనా స్థలానికి తహశీల్దార్ రవికుమార్, ఏఒ జ్యోషిల వచ్చి కౌలురైతులతో మాట్లాడారు. ఈసందర్భంగా కౌలురైతుల సంఘం జిల్లా అధ్యక్షులు కూసంపూడి సుబ్బరాజు అధికారులతో మాట్లాడుతూ ఒకప్రక్క వాతావరణం బాగోలేదని దీంతో రైతులు ధాన్యం మాసూలు చేసి ఆందోళనతో రోజులు తరబడి సంచికోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. సంచి సమస్యపై రైతుసేవా అధికారులతో కౌలురైతులు మాట్లాడుతుంటే సమాధానం చెప్పడం లేదని అన్నారు. పీఆర్ 126 రకం మీరు బయటకు అమ్మేసికోండని చెప్పడం దారుణమన్నారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు మాట్లాడుతూ ధాన్యం తూకాల్లో సంచికి అదనంగా ధాన్యం తూయడం, తేమశాతం, నూకశాతం పేరుతో దోచుకుంటూ




మిల్లర్లు వేలాది రూపాయలు కట్టించు కుంటున్నారని ఆరోపించారు. జుత్తి గ గ్రామానికి చెందిన పోతంశెట్టి సాయిరెడ్డి, ద్వారంపూడి రామిరెడ్డి, గుత్తుల నర్సింమూర్తి, వీరవల్లి రాంబాబు, తుపాకుల సోమయ్య అనే రైతులు 40 కేజీల సారమూటలు 574 లంకలకోడేరు లోని సాయిపవన్ మోడరన్ రైస్ మిల్లుకి తీసుకెళ్ళారన్నారు. రైతులు సంచికి అదనంగా 600 గ్రాములు చొప్పున 574 మూటలకు 3 క్వింటాల 50 కేజీలు తీసుకెళ్ళారన్నారు. అయినా తరుగు పేరుతో మిల్లరు 4000/– రూపాయలు, ధాన్యం నూక అయిపోతుందని 13000/– రూపాయలు కట్టించు కున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈసమస్యను తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్తె డబ్బులు కట్టేశాక మేమేమీ చేయలేమని చెప్పడం దారుణమన్నారు. జిల్లా అంతా ఇదే పరిస్థితి ఉందని జిల్లా ఉన్నత అధికారులు పట్టించుకున్న పరిస్థితి లేదన్నారు. తక్షణం మిల్లర్ల దోపిడిని ఆపాలని పూర్తి స్థాయిలో సంచులు ఇచ్చి వెంటనే ధాన్యం కొనుగోలు చేయాని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కౌలురైతులు, రైతులు గుత్తుల వెంకటేశ్వరరావు, బొక్కా రాము,కర్రి వెంకటరెడ్డి, గొలుగూరి భాస్కర్ రెడ్డి, కడలి బాలకృష్ణ, సత్తు మల్లేశ్వర రెడ్డి, గుత్తుల పురుషోత్తం, కర్రి వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మద్దిలో పంచామృత అభిషేకం

జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త: మండలంలోని గుర్వాయిగూడెం శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి ఆలయం వద్ద ప్రతి శనివారం నిర్వహించు అభిషేక సేవ సందర్భంగా ఆలయ ముఖ మండపంపై స్వామివారి ఉత్సవ మూర్తికి అర్చక స్వాములు పంచామృత అభిషేకం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం వరకు దేవస్థానంకు వివిధ సేవల విరాళాల ద్వారా రూ. 1,41,401లు సమకూరింది. నిత్యాన్నదాన సత్రంలో భక్తులు అన్నప్రసాదలు స్వీకరించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ పర్యవేక్షకులు కురగంటి రంగారావు పర్యవేక్షణలో తగిన



ఏర్పాట్లు చేశామని ఆలయ కార్యనిర్వాహణాధికారిణి ఆర్ వి చందన తెలిపారు.

## ప్రధాని మోదీ పర్యటనకు విచ్చేసిన ప్రజలకు కృతజ్ఞతలు



జంగారెడ్డి గూడెం, ప్రభాత వార్త: అమరావతికి విచ్చేసిన ప్రధాని నరేంద్రమోదీ పర్యటనకు చింతలపూడి నియోజకవర్గం నుండి విశేషంగా తరలి వెళ్లిన ప్రజలకు, వారిని తీసుకుని వెళ్ళె విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకొని వారికి కావలసిన బస్సు సౌకర్యం,ఫుడ్,బట్టర్ మిల్క్,స్నాక్స్, వాటర్ బాటిల్స్ ఏర్పాటు చేసిన ప్రభుత్వానికి,ఏర్పాట్లు అన్ని దగ్గర ఉండి చూసుకున్న నాలుగు మండలాల అధికారులకు,కూటమి నాయకులకు,కార్యకర్తలకు,బస్సు ఇంఛార్జులకు, ఈ కార్యక్రమం కోసం నియమితులైన నియోజకవర్గ పరిశీలకులు అల్లాడ స్వామి నాయుడు కు చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.



కోవెలలో జరుగుతున్న ఉత్సవాల్లో శనివారం స్వామి వారు శేష వాహనంపై దర్శనం ఇచ్చారు.
ప్రభాతవార్త నరసాపురం

## 6న భీమవరంలో 110 మంది ప్రతిభవంతులకు పురస్కారాలు..



భీమవరం మే 3 ప్రభాతవార్త :ఈనెల 6వ తేదీన భీమవరం త్యాగరాజ భవనంలో శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ఈ విద్యా సంవత్సరంలో ప్రతిభ కనబరిచిన 110 మంది ప్రతిభవంతులకు పురస్కారాలను అందిస్తున్నట్లు శ్రీవిజ్ఞానవేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, కంతేటి వెంకటరాజు తెలిపారు. శుక్రవారం హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీపద్మావతి వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. భీమవరం పట్టణ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల, కళాశాలలో పదో తరగతి, ఇంటర్ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన 110 మంది విద్యార్థులకు సర్టిఫికేట్స్, మెడల్స్ తో పురస్కారాలను అందిస్తామని తెలిపారు. గత 27 ఏళ్లుగా శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ప్రతిభ వంతులను ప్రోత్సహిస్తూ ఈ పురస్కారాలను అందిస్తున్నామని, ఉదయం 9 గంటలకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరవుతున్నారని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో మందిర కార్యదర్శి కుక్కల బాల, అరసవల్లి సుబ్రమణ్యం, మడిపల్లి చంద్రశేఖర్, పుప్పాళ్ళ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో పోటెత్తిన పారిజాత గిరి

జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: జంగారెడ్డిగూడెంలోని గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వార్కి ప్రీతికరమైన రోజు శనివారం కావడంతో భక్తులతో ఆలయం పోటెత్తింది. స్వామివార్కి పలు పూజా కార్యక్రమాలు జరిగాయి. భక్తులకు వేసవికాలం సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణాధికారి మానికల రాంబాబు పర్యవేక్షణలో మజ్జిగ చలివేంద్రం రెడ్డి రంగ ప్రసాద్ వారి కుటుంబ సభ్యులు దాతలుగా వ్యవహరించారు. ఉచిత అన్న ప్రసాదములు కీర్తిశేషులు గద్దె సీతారామచంద్రరావు,గద్దె నాగభూషణం వారి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు అన్నప్రసాద వితరణ చేశారు. దాతలను ఆలయ అర్చకులు నల్లూరి రవికుమారాచార్యులు,ఋషికేష్ ఆచార్యులు,కుమారాచార్యులు, రాఘవాచార్యులు ఆలయ మర్యాదలతో సన్మానించారు. ఆలయ



అభివృద్ధి కమిటీ పర్యవేక్షణలో ఆలయ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమాల్లో సభ్యులు పేరిచర్ల జగపతి రాజు, దండు ధనరాజు,వాసవి సాయి నగేష్,గద్దె మురళికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కామవరపుకోట ఏంపిడిఓగా సుజాత

జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త: కామవరపుకోట ఎంపిడిఓ గా వై.సుజాత శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆమె దెందులూరు ఎం.పి.డి.ఓ కార్యాలయంలో అడ్మిని స్ట్రేటివ్ అధికారిగా పని చేస్తూ పదోన్నతపై ఇక్కడకు వచ్చారు. ఇప్పటి వరకు ఇంచార్జి గా ఎం. పి.డి. ఓ గా పని చేసిన ముళ్ళగిరి సరళ కుమారి ఈఓపిఆర్డి గా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా నూతన ఎం.పి.డి. ఓ పదవీ బాధ్యతలు నిర్వహించిన సుజాతకు స్వాగతం పలికి, పుష్పగుచం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. కామవరపుకోట మండలంలోని ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలను అందచేయటానికి కృషి చేస్తానని ఎం.పి.డి.ఓ సుజాత తెలిపారు.

## అమరావతి సభ బస్సులు ప్రారంభం .

అత్తిలి – మే 3 ( ప్రభాత వార్త ):అమరావతి పునః నిర్మాణ పనులు ప్రారంభ కార్యక్రమానికి దేశ ప్రధాని మోడీ విచ్చేస్తున్న సందర్భముగా తణుకు నియోజకవర్గ శాసన సభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ పిలుపు మేరకు అమరావతి పునః ప్రారంభోత్సవ కార్యక్రమానికి అత్తిలి మండలం నుండి బయలుదే రే బస్సులను మండల తెలుగుదేశం జనసేన బీజేపీ పార్టీల అధ్యక్షులు ఆనాల ఆదినారాయణరావు , దాసం ప్రసాద్ ఎం. నాగబాబు జెండా ఊపి ప్రారంభించారు.

# గిరిజన శాఖ మంత్రి సంధ్యారాణి తో ట్రైకర్ చైర్మన్ బొరగం భేటీ

జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త : గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యా రాణిని పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిసి గిరిజన సమస్యలపై మంత్రికి వివరించారు.



# ఇండియన్ సెన్సిబిలిటీస్‌తో ఇంటర్నేషనల్ ఫిలిం..అల్లు అర్జున్

భారతదేశ సినీ ప్రేమికులతో పాటు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ అభిమానులు ఎదురుచూస్తున్న అత్యంత సన్సేషనల్ కాంబో అల్లు అర్జున్, స్టార్ దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో సన్ పిక్చర్స్ సంస్థ నిర్మించనున్న అత్యంత భారీ చిత్రం, సన్సేషనల్ చిత్రం ప్రకటన ఇటీవల అధికారికంగా వచ్చేసింది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా సన్‌పిక్చర్స్ సంస్థ ఈ భారీ ప్రకటనను ఎంతో ప్రస్టేజియస్‌గా విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఇండియన్ సినిమా పరిశ్రమనలొ నూతన ఉత్తేజాన్ని నింపిన ఈ భారీ ప్రాజెక్ట్‌ను ప్రముఖ ఎంటర్టైన్‌మెంట్ సంస్థ సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ సమర్పణలో పాన్ ఇండియా స్థాయిలో రూపొందనున్న అంతర్జాతీయ ప్రాజెక్ట్ ఇది. లాస్ ఏంజెల్స్‌లోని ఓ స్టూడియోలో ప్రత్యేకంగా హీరో అల్లు అర్జున్, హాలీవుడ్ టెక్నిషియన్స్, దర్శకుడు అట్లీలపై చిత్రీకరించిన ఓ ప్రత్యేక వీడియోద్వారా ఈ అనౌన్స్‌మెంట్‌ను చేసి అందర్ని సర్‌ప్రైజ్ చేసిన సంగతివిదితమే. కాగా ఈ వీడియోకు వచ్చిన స్పందన అంతా ఇంతా కాదు. ఈ ఇద్దరి సన్సేషన్ కలయికలో రాబోతున్న సినిమా ఎలా వుండబోతుందనే ఓ ఊహకు ఈ వీడియో ఊతం ఇచ్చింది. ఈ వీడియో చూసిన వాళ్లందరూ ఎదో అద్భుతంగా జరగబోతుందని ముందే ఊహిం చేసుకున్నారు. ఇప్పటివరకు టైటిల్ ఖరారు కాని ఈ పాన్ఇండియా చిత్రంతో, మూడు ముఖ్యమైన సృజనాత్మక శక్తులు ఏకమవుతున్నాయి: భారీ బ్లాక్‌బస్టర్ చిత్రాల దర్శకుడు అట్లీ (జవాన్, థెరి, బిగిల్, మెర్సల్ వంటి చిత్రాలతో ప్రఖ్యాతి గాంచిన వాడు), పుష్ప చిత్రంతో దేశవ్యాప్తంగా అభిమానుల్ని సంపాదించిన, జాతీయ అవార్డు గ్రహీత ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, భారతదేశం లోని అగ్రగణ్య మీడియా సంస్థలలో ఒకటైన సన్ టీవీ నెట్‌వర్క్‌కు చెందిన సన్ పిక్చర్స్. ప్రస్తుతం ప్రాజెక్ట్ ఎ22ఎక్స్ ఎ6గా పిలవబడుతున్న ఈ చిత్రం, భారతీయ విలు వలతో కూడిన కథనంతో కూడిన ఓ భారీ ఎమోషనల్ యాక్షన్ ఎంటర్టైనర్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది. అంతర్జాతీయ స్థాయిలో ఆకర్షణ కలిగించేలా రూపొందించనున్న ఈ సినిమా, భావోద్వేగాలు, మాస్ యాక్షన్, పెద్ద స్కేలు నిర్మాణంతో ఓ చారిత్రక సినిమాగా నిలవనుందని చెప్ప బడుతోంది. ఈప్రత్యేక వీడియో చూసిన అందరూ ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్, స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో ఓ మ్యాజిక్ జరగబోతుంది.



# దాదా సాహెబ్ ఫాల్కే ఫిల్మ్ ఫెస్టివల్‌లో 'రజాకార్'

భారతదేశంలో స్వతంత్ర, ప్రభుత్వేతర, లాభాపేక్షలేని, వాణిజ్యేతర చలనచిత్రోత్సవంగా 2011నుంచి దాదా సాహెబ్ ఫాల్కే ఫిల్మ్ ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్నారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 30న జరిగే ఈ ఉత్సవం, భారతీయ సినిమా పితామహుడిగా గౌరవించబడే దాదా సాహెబ్ ఫాల్కే అని ప్రేమగా పిలుచుకునే దివంగత శ్రీ ధుండిరాజ్ గోవింద్ ఫాల్కే వారసత్వాన్ని గౌరవిస్తుంది. యువ, అనుభవజ్ఞులైన చిత్ర నిర్మాతల నుండి వినూత్నమైన, ఆలోచనలను రేకెత్తించే, ప్రగతిశీల చిత్రాలను గుర్తించి ప్రోత్సహించడం దీని లక్ష్యం. ఈ క్రమంలో రజాకర్ ఉత్తమ తొలి దర్శకుడు, ఉత్తమ సినిమాటోగ్రాఫర్ అవార్డులను గెల్చుకుంది. తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటకలోని 16 జిల్లాలలో విస్తరించి ఉన్న నిజాం రాజ్యాన్ని మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ పాలించారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత, చాలా రాజ్యాలు ఐక్యంగా ఉండగా, నిజాం రాజ్యం మాత్రం ప్రతిఘటించింది. తుర్కిస్తాన్ పేరుతో సార్వభౌమత్వాన్ని కోరింది. అన్ని రాజ్యాల్ని భారతదేశంలో విలీనం చేయడానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ నడుం బిగించారు. ఈ క్రమంలో ఒక స్టాండ్‌స్టిల్ ఒప్పందం ప్రజలు నిర్ణయించుకోవడానికి ఒక సంవత్సరం సమయం ఇచ్చారు. కానీ నిజాం మాత్రం ఖాసిం రజ్వీ నేతృత్వంలోని ప్రైవేట్ సైన్యమైన రజాకర్‌ను ఏర్పాటు చేసి బలవంతపు మతమార్పిడులు, హింసాత్మక ఆక్రమణలకు ప్రయత్నించాడు. పెరుగుతున్న అశాంతి మధ్య పటేల్ ఆపరేషన్ పోలోతో నిజాంను ఓడించారు. సెప్టెంబర్ 17, 1948న హైదరాబాద్ భారతదేశంలో విలీనం అయ్యింది. ఈ చరిత్ర ఆధారంగానే రజాకార్ చిత్రాన్ని తీశారు.



ఈ తరం యువత తమ చరిత్రను అర్థం చేసుకోవాల్సిన ముఖ్యమైన అవసరాన్ని గుర్తించి ఈ సినిమాను తీశారు. సీనియర్ జర్నలిస్ట్, దర్శకుడు యాట సత్యనారాయణ తెలంగాణ ప్రజలకు హృదయపూర్వక నివాళిగా రజాకార్ చిత్రాన్ని అందంగా చిత్రీకరించారు. దాదా సాహెబ్ ఫాల్కే ఫిల్మ్ ఫెస్టివల్‌లో కుశేందర్ రమేష్ రెడ్డికి ప్రతిష్టాత్మకమైన ఉత్తమ సినిమాటోగ్రాఫర్ అవార్డు లభించింది. అతని అసాధారణ సాంకేతిక ప్రతిభకు గుర్తింపుఅని చెప్పుకోవచ్చు. రజాకార్ విజువల్స్ ప్రేక్షకులపై శాశ్వత ప్రభావాన్ని చూపింది. ప్రేక్షకుల్ని లీనమయ్యేలా అద్భుతమైన విజువల్స్ అందించారు. యాట సత్యనారాయణ విజన్‌కు ప్రాణంపోశారు. ప్రతి షాట్ ఆలోచనాత్మకంగా రూపొందించారు. చరిత్ర పట్ల లోతైన మక్కువ, తన జన్మస్థలం పట్ల గర్వంతో నిర్మాత గూడూరు నారాయణ రెడ్డి తెలంగాణా అన్ సంగ్ హీరోలను గౌరవించటానికి ఈ చిత్రాన్ని నిర్మించారు.

# 'హిట్ 3' కి అంచనాలకు మించి ఆడియన్స్..

నేచురల్ స్టార్ నాని సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ హిట్: దిథర్డ్ కేస్. శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటించింది. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని వాల్ పోస్టర్ సినిమా, నాని యూనానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. మే 1న పాన్ ఇండియా గ్రాండ్‌గా రిలీజ్ అయిన హిట్: ది థర్డ్ కేస్ అందరినీ ఆకట్టుకొని బ్లాక్ బస్టర్ సక్సెస్‌ని అందుకొని సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా డైరెక్టర్ శైలేష్ కొలను విలేకరలు సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు. **నానిని ఎంత వైలెంట్‌గా చూపించాలని దసరా చూసిన తర్వాత అనిపించిందా?**



హిట్ సెకండ్ పార్ట్‌లోనే నాని క్యారెక్టర్ ఎలా ఉండబోతుందో చివర్లో ఒక గ్లింప్స్ లాగా చూపించా. అర్జున్ సర్కార్ ఎలా ఉంటాడో అప్పుడే ఆడియన్స్ కి ఒక అవగాహన వచ్చింది. ఈ తరహా పాత్రకు ఎలాంటి క్యారెక్టరైజేషన్ కావాలో అలా డిజైన్ చేయడం జరిగింది. **ఇందులో డార్క్ వెబ్‌ని ఎక్స్‌ప్లోర్ చేశారు కదా.. దాని గురించి?** డార్క్ వెబ్ బిగ్ ప్రాబ్లమ్ ఇన్ ఇండియా. చాలా ఇల్లీగల్ యాక్టివిటీస్ జరుగుతున్నాయి. సైబర్ డిపార్ట్మెంట్ దీని మీద వర్క్ చేస్తోంది. ఈ సినిమా కోసం కూడా తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ పోలీస్ డిపార్ట్మెంట్ వారు చాలా హెల్ప్ చేశారు. డార్క్ వెబ్ గురించి చాలా ఇన్ఫర్మేషన్ ఇచ్చారు. **హిట్ 4లో కార్తీ గారిని ఎలా చూపించబోతున్నారు?** క్యారెక్టర్ ఏంటి అనేది నాకు ఐడియా ఉంది. ఆల్రెడీ సినిమాలో చూపించాం తనకి క్రికెట్ అంటే ఇష్టం బెట్టింగ్స్ వేస్తుంటాడు. ఆ క్యారెక్టర్ కొంచెం రూటేడ్‌గా ఉండబోతుంది. క్యారెక్టర్‌లో ఫన్ కూడా ఉంటుంది. **రావు రమేష్ గురించి?** రావు రమేష్ చాలా కైండ్. ఆయన హిట్ 2లో చేశారు. ఆ డివిజన్‌కి అయిన హెడ్ కాబట్టి ఆ క్యారెక్టర్‌నే చూపించాలి. ఆయన కథ కూడా వినకుండా ఎంత చిన్న క్యారెక్టర్ అయినా వచ్చి చేస్తానని చెప్పారు. **చాగంటి వారి వాయిస్ ఎవరి గురించి?** చాగంటి వాయిస్ ఓవర్ వాడడం వలన సినిమాకి ఒక ఇంట్రెస్టింగ్ టింజ్ వచ్చింది. నిజంగా క్వైట్ కాంట్రస్ట్ ఇమేజ్‌కి ఆ వాయిస్ వాడడం ఒక గూస్ బంప్ మూమెంట్. ఈ సినిమా ఐడియా చాగంటికి చెప్పాను.

నివేత థామస్ నయా లుక్



# 'గుర్రం పాపిరెడ్డి' మోషన్ పోస్టర్ రిలీజ్

నరేష్ అగస్త్య, ఫరియా అబ్దుల్లా జంటగా నటిస్తున్న సినిమా గుర్రం పాపిరెడ్డి. ఈ చిత్రాన్ని డా. సంధ్య గోలీ సమర్పణలో ప్రొడ్యూసర్స్ వేను సద్ది, అమర్ బురా, జయకాంత్ (బాబీ) నిర్మిస్తున్నారు. డార్క్ కామెడీ కథతో ఇప్పటి వరకు మనం తెరపై చూడని కాన్సెప్ట్‌తో దర్శకుడు మురళీ మనోహర్ రూపొందిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ తుది దశలో ఉన్న గుర్రం పాపిరెడ్డి సినిమా మోషన్ పోస్టర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. గుర్రం పాపిరెడ్డి మూవీ మోషన్ పోస్టర్ పూర్తిగా కొత్తగా ఉండి ఆకట్టుకుంటోంది. పర్ఫెక్ట్ డార్క్ కామెడీ మూవీ ఎలా ఉండబోతుందో ఈ మోషన్ పోస్టర్ చూపిస్తోంది. డిఫరెంట్‌గా డిజైన్ చేసిన క్యారెక్టర్స్‌ను హైదరాబాద్ సిటీ బ్యాక్ డ్రాప్‌లో కాంటెం



పరరీగా, స్టైలిష్‌గా ప్రెజెంట్ చేశారు దర్శకుడు మురళీ మనోహర్. మోషన్ పోస్టర్‌లోని సర్‌ప్రైజింగ్ ఎలిమెంట్స్, కామెడీ హైలైట్‌గా నిలుస్తున్నాయి. నటీనటులు: నరేష్ అగస్త్య, ఫరియా అబ్దుల్లా, బ్రహ్మానందం, యోగి బాబు, రాజ్ కుమార్ కాసిరెడ్డి, జీవన్ కుమార్, వంశీధర్ కోసిగి, జాన్ విజయ్, మొట్ట రాజేంద్రన్, తదితరులు. టెక్నికల్ టీమ్: సమర్పణ: డా.సంధ్య గోలీ
పీఆర్ఓ: జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్)
నిర్మాతలు: వేను సద్ది, అమర్ బురా, జయకాంత్ (బాబీ)
రచన, దర్శకత్వం: మురళీ మనోహర్.

# 'కింగ్‌డమ్' ఫస్ట్ సాంగ్ విడుదల

కింగ్‌డమ్ చిత్రం నుండి ఇటీవల విడుదలైన హృదయం లోపల ప్రోమోకి విశేష స్పందన లభించింది. తక్కువ వ్యవధిలోనే 20 మిలియన్లకు పైగా వీక్షణలు సాధించి, పూర్తి గీతం కోసం అందరూ ఎదురు చూసేలా ఉంది. తాజాగా హృదయం లోపల గీతం విడుదలైంది. విడుదలైన నిమిషాల్లోనే ఊహించిన దానికంటే భారీ స్పందనను సొంతం చేసుకుంది. అనిరుధ్ రవిచందర్ తన మనోహరమైన సంగీతంతో హృదయం లోపల గీతాన్ని అందంగా మలిచారు. గాయని అనుమిత నదేశన్‌తో కలిసి అనిరుధ్ స్వయంగా ఈ పాటను ఆలపించడం విశేషం. వీరి మధుర గాత్రం పాటకు మరింత అందాన్ని తీసుకొచ్చింది. ఈ గీతానికి కెకె కవితాత్మకమైన సాహిత్యాన్ని అందించారు. దార్ గై తనదైన కొరియోగ్రఫీతో పాటలోని భావోద్వేగానికి దృశ్యరూపం ఇచ్చారు. హృదయం లోపల గీతం విడుదల సందర్భంగా సంగీత దర్శకుడు అనిరుధ్ కి కథానాయకుడు విజయ్ దేవరకొండ తన సామాజిక మాధ్యమం ఖాతా అయిన ట్విట్టర్ ద్వారా భావాలను పంచుకున్నారు. నటుడు కావాలనే నా కల నెరవేరితే, అతనితో కలిసి పని చేయాలి అనుకున్నాను. పదేళ్ల తర్వాత, నా పదమూడో సినిమాకి ఇది సాధ్యపడింది. మా కలయికలో మొదటి గీతం విడుదల కావడం చాలా సంతోషంగా ఉంది. అని విజయ్ దేవరకొండ రాసుకొచ్చారు. కథానాయకుడు విజయ్ దేవరకొండ, దర్శకుడు గౌతమ్ తిన్ననూరి, సంగీత దర్శకుడు అనిరుధ్ త్రయం చేతులు కలిపితే అంచనాలు ఏ స్థాయిలో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆ అంచనాలకు ఏ మాత్రం తగ్గకుండా హృదయం లోపల గీతం ఉంది. కింగ్‌డమ్ రూపంలో ఓ మంచి ఆల్బమ్‌ని అందించబోతున్నట్లు తొలి గీతంతోనే ఈ త్రయం హామీ ఇచ్చింది. వీడియో సాంగ్‌లో విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. కథ లోతును తెలియజేస్తూ.. సినిమా పట్ల ఆసక్తిని, అంచనాలను రెట్టింపు చేస్తున్నాయి. ప్రేక్షకుల్లో ఉన్న అంచనాలకు తగ్గట్టుగా, ఎక్కడా రాజీ పడకుండా సినిమాని భారీస్థాయిలో రూపొందిస్తున్నారని విజువల్స్‌ని బట్టి అర్థమవుతోంది. జోమోన్ టి. జాన్ మరియు గిరీష్ గంగాధరన్ ఛాయాగ్రహణం అత్యున్నత స్థాయిలో ఉంది.



జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఈ చిత్ర ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. దర్శకుడు గౌతమ్ తిన్ననూరి అద్భుతమైన కథను, అంతే అద్భుతంగా తెరకెక్కిస్తూ కింగ్‌డమ్‌తో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించడానికి సిద్ధమవుతున్నారు.

# నేహ శెట్టి ట్రెడిషనల్ లుక్

టాలీవుడ్‌లో ఉన్న హీరోయిన్లలో అందంలో తిరుగులేని బ్యూటీ నేహా శెట్టి. గతేడాది గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి, టిల్లు స్క్వేర్ చిత్రాలతో ఆడియన్స్ ముందుకు వచ్చింది నేహా. ఇందులో టిల్లు స్క్వేర్‌లో కేమియోనే చేసింది. ఈ రెండూ నేహాకి మంచి సక్సెస్‌నే ఇచ్చాయి. కానీ ఆ తర్వాత కొత్త సినిమా అయితే ఏం ప్రకటించలేదు ఈ బ్యూటీ. నేహా శెట్టి ట్రెడిషనల్ లుక్.. ఫొటోల్లో మాత్రం గ్లామర్ కిక్



మెహబూబా చిత్రంతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది నేహా శెట్టి. ఆ తర్వాత పలు సినిమాలు చేసినా డీజే టిల్లుతో బ్లాక్ బస్టర్ కొట్టేసింది. ఈ సినిమాలో రాధికగా నేహా అందాలకి ఆడియన్స్ ఫ్యాన్స్ అయిపోయారు. ఇక తాజాగా లెహంగాలో అందాలు ఆరబోస్తూ కిక్కిచ్చింది ఈ బ్యూటీ. ఈ ఫొటోల్లో నేహా అందాలకి ఫ్యాన్స్ ఆహా అనదే. ఈ ఫొటోలు మీరూ చూసేయండి.

# 'రెట్రో' మూవీ ఈవెంట్ వ్యాఖ్యలపై విజయ్ దేవరకొండ అపాలజీ

సూర్య హీరోగా నటించిన రెట్రో మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ లో తన వ్యాఖ్యలపై క్లారిటీ ఇచ్చారు హీరో విజయ్ దేవరకొండ. ఈ ఈవెంట్ లో విజయ్ దేవరకొండ మాటల్లో ట్రైబ్ అనే పదం వచ్చింది. ఈ మాటను కొందరు అపార్థం చేసుకుని హర్ట్ అయ్యారు. ఈ విషయం తన దృష్టికి రావడంతో విజయ్ దేవరకొండ తన మాటలపై స్పష్టత ఇచ్చారు. ట్రైబ్ అని తను వాడిన పదం వెనక ఉద్దేశం భూమ్మీద తొలినాళ్లలో మనమంతా తెగలుగా, జాతులుగా ఉన్నామని చెప్పడమే కానీ అందులో షెడ్యూల్ ట్రైబ్స్ గురించి కాదని విజయ్ వివరణ ఇచ్చారు. షెడ్యూల్ ట్రైబ్స్ వారిని తాను ఎంతగానో గౌరవిస్తానని, ప్రేమిస్తానని, వారూ మన సమాజంలో ఒక ముఖ్య భాగమని భావిస్తానని విజయ్ దేవరకొండ తన తాజా సోషల్ మీడియా పోస్ట్ ద్వారా వెల్లడించారు. విజయ్ దేవరకొండ స్పందిస్తూ రెట్రో ఈవెంట్‌లో నేను మాట్లాడిన మాటలు కొందరిని ఇబ్బంది పెట్టాయనే విషయం నా దృష్టికి వచ్చింది. కానీ నా మాటల్లో ఎవరినీ బాధ పెట్టాలనే ఉద్దేశం ఏమాత్రం లేదు. షెడ్యూల్ ట్రైబ్స్ అంటే నాకు ఎంతో గౌరవం, ప్రేమ. నేను మన సమాజంలో ఐక్యత ఉండాలి, ఒక్కటిగా మనమంతా ముందుకెళ్లాలనే చెప్పాను. దేశమంతా ఒక్కటిగా నిలబడాలని మాట్లాడాను. మానవ జాతి తొలినాళ్లలో ట్రైబ్స్, క్లాన్స్‌గా ఉండేవాళ్లం. ఆ ఉద్దేశంతో ట్రైబ్ అనే మాట వాడాను. ఈ మాటకు ఎవరైనా హర్ట్ అయితే చింతిస్తున్నాను. శాంతి, పురోభివృద్ధి, ఐక్యత కోసం నా సినిమా మీడియంను ఉపయోగిస్తాను అన్నారు.



# క్రేజీ బ్యూటీ అయేషా ఖాన్..

అయేషా ఖాన్ తెలుగు, హిందీ చిత్రాలతో పాపులర్ అయింది. ముంబైలో జన్మించిన ఈ ముద్దుగుమ్మ సోదరుడు షహాబాజ్ ఖాన్ ఇండియన్ మర్చంట్ నేవీలో అధికారి. ఈ అమ్మడు తన అందం, అభియనంతో ఆకట్టుకుంటుంది. అయేషా 2020లో ఏక్తా కపూర్ యొక్క డైలీ సోప్ కసౌతీ జిందగీ కేలో జూనియర్ ఆర్టిస్ట్‌గా తన కెరీర్‌ను ప్రారంభించింది. అయేషా ఖాన్ తెలుగు, హిందీ చిత్రాలతో పాపులర్ అయింది. ముంబైలో జన్మించిన ఈ ముద్దుగుమ్మ సోదరుడు షహాబాజ్ ఖాన్ ఇండియన్ మర్చంట్ నేవీలో అధికారి. ఈ అమ్మడు తన అందం, అభినయంతో ఆకట్టుకుంటుంది. అయేషా 2020లో ఏక్తా కపూర్ యొక్క డైలీ సోప్ కసౌతీ జిందగీ కేలో జూనియర్ ఆర్టిస్ట్‌గా తన కెరీర్‌ను ప్రారంభించింది. 2019లో బాలవీర్ రిటర్న్స్ షోలో బిర్బా పాత్రలో నటించి గుర్తింపు పొందింది. 2022లో తెలుగు చిత్రం ముఖచిత్రం ద్వారా సినీ రంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత ఓం భీమ్ బుష్, గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి, మనమే వంటి విజయవంతమైన చిత్రాల్లో నటించింది. ఓం భీమ్ బుష్లో ఆమో గ్లామరస్ పాత్రకు మంచి గుర్తింపు లభించింది. 2023లో హిందీ బిగ్‌బాస్ సీజన్ 17లో కంటెస్టెంట్‌గా పాల్గొని, స్టార్‌డమ్‌ను సంపాదించింది. ఈ షో ఆమెను దేశవ్యాప్తంగా గుర్తించేలా చేసింది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ మ్యూటీ సిజ్లింగ్ డ్యాన్స్ రీల్స్ ద్వారా సోషల్ మీడియా సంచలనంగా మారింది. అయేషా అభిమానులను ఆకర్షిస్తుంది. తాజాగా చీరకట్టులోనూ ఓ బ్యూటీ నటించి మెప్పిస్తుంది.



# ముఖంపై మెరుపుకోసం..



శరీరానికి ముఖమే ప్రాధాన్యం. ఎవరికైనా ముఖం అందంగా ఉండాలని ఉంటుంది. ముఖానికి అందంగా చేసుకునేందుకు ఎన్నో చిట్కాలు, మరెన్నో ఉపాయాలు ఉన్నాయి. పాలను ముఖానికి అప్లై చేసుకొని పావుగంటయ్యాక కడిగేసుకోవాలి. తద్వారా చర్మంపై జిడ్డుదనం తొలగుతుంది. జిడ్డుకు కారణమయ్యే సీబమ్ ఉత్పత్తి కూడా అదుపులోకొస్తుంది. తేనెతోనూ ముఖంపై జిడ్డుదనాన్ని తొలగించచ్చు. ఇందుకోసం తేనెను ముఖానికి పూతలా వేసుకోవాలి. 15 నిమిషాల తర్వాత కడిగేసుకోవాలి. ఇలా చేయడం వల్ల ఫలితం ఉంటుంది. ముఖాన్ని శుభ్రపరుచుకునే నీళ్లలో నిమ్మరసం కలుపుకొన్నా, నిమ్మరసంతో తయారుచేసిన ఐస్‌క్యూబ్‌తో ముఖాన్ని రుద్దుకున్నా చక్కటి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు. గుడ్డులోని తెల్లసొన, ద్రాక్షరసం, నిమ్మరసం.. ఈ మూడింటినీ కొద్ది మొత్తాల్లో తీసుకొని మిశ్రమంగా చేసుకోవాలి. దీన్ని ముఖానికి పూసుకొని పావుగంట తర్వాత కడిగేసుకోవాలి. నిమ్మరసం సహజసిద్ధమైన క్లెన్సర్‌గా పనిచేస్తుంది, గుడ్డులోని తెల్లసొన చర్మం బిగుతుగా మారడానికి, ద్రాక్షరసం చర్మం మృదువుగా మారడానికి ఉపకరిస్తాయి. కొబ్బరి పాలను ముఖానికి రాసుకొని అరగంటయ్యాక శుభ్రం చేసుకుంటే జిడ్డుదనం తగ్గుతుం

సాధారణంగా ఆయిలీ స్కిన్ ఉన్నవారు ఎక్కువసార్లు ముఖం కడుక్కుంటూ ఉంటారు. ఇది మంచిది కాదు. ఎందుకంటే ఈ క్రమంలో పదే పదే సోప్ లేదా ఫేస్‌వాష్ వాడితే..వాటిలో ఉండే రసాయనాలు చర్మాన్ని పొడిబారేలా చేస్తాయి. కాబట్టి సాధారణ నీటితో రోజుకు రెండు లేదా మూడుసార్లు ముఖం శుభ్రం చరేసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. తద్వారా కూడా జిడ్డుదనం అదుపులోకొస్తుందంటున్నారు. నీళ్లలో చెంచా ఉప్పు కలిపి ఒక స్ప్రే బాటిల్‌లో పోసుకుని దగ్గర పెట్టుకోండి. రోజులో ఒకటి లేదా రెండుసార్లు ఆ నీటిని ముఖం మీద స్ప్రే చేసుకుని ముఖం అంతా సమానంగా పరచాలి. కాసేపు అలాగే ఆరనివ్వాలి. దీనివల్ల కూడా జిడ్డుదనం క్రమంగా తగ్గుముఖం పడుతుంది.

# మన సహవాసం దేవుడితోనే..



'ఆయనతో (దేవుని) సహవాసము చేసినయెడల నీకు సమాధానము కలుగును. అలాగున నీకు మేలు కలుగును'. (యోబు 22:21). నిజమే దేవుడితో మనకు నిత్యం సహవాసం కలిగి ఉంటే చాలు సమాధానంతో జీవిస్తాం. 'సమాధానం' అంటే మనసులో నెమ్మది, శాంతి, నిర్మలత్వం. కోపాలు, ద్వేషాలు వంటి భావోద్వేగాలతో నలిగి పోతున్నాం. నెమ్మదిలేక, విశ్రాంతి లేక, శాంతిలేక జీవిస్తున్నవారు ఎందరో. ఇంకా కొందరైతే వీటిని పొందేందుకు ఎక్కడికెక్కడికో వెళ్లిపోతున్నారు. అలాగని మన పనులన్నీటిని వదిలిపెట్టి దేవుడు తనవద్ద గడపమని అడగడు. కానీ మన మొదటి ప్రాధాన్యత మాత్రం దేవుడికే ఇవ్వాలి అనేది ప్రభువు కోరుతున్నాడు. ఎందుకంటే మొదట ప్రభువుకు ప్రాధాన్యత అంతేకాదు ఓ నిశ్చయత కలిగి ఉంటాం. సరే దేవుడితో సహవాసం ఉండాలంటే ఏం చేయాలి? ఏవిధంగా ఆయనతో సహవాసం చేయగలం? ప్రార్థన చేయడం, బైబిల్ చదవడం, చర్చికి వెళ్లి దేవుడి వాక్యాన్ని వినడం ఇలా రోజులో మనకు అవకాశం దొరికినంత సమయం దేవుడితోనే మన సహవాసం ఉండేందుకు ప్రయత్నించాలి. నేటి కాలంలో మనకు అన్నింటికి టైమ్ ఉంది కానీ, దేవుడి సన్నిధిలో గడిపేందుకు మాత్రం టైమ్ లేదు అనుకుంటాం. అందుకే మన జీవితంలో నిత్యం పోరాటాలు, ఇచ్చినప్పుడు మన జీవితంలో ఎలాంటి సమస్యలు, ఒడిదుడుకులు ఎదురైనా వాటిని చక్కటి పరిష్కరించుకుంటాం..కాదు దేవుడే పరిష్కరిస్తాడు. లేదా వాటి నుంచి బయటపడే మార్గాలను, తెలివితేటలను దేవుడు అనుగ్రహిస్తాడు.

కాబట్టి ఉదయం నిద్రలేచిన వెంటనే, రాత్రి నిద్రపోయేముందు దేవుడి సన్నిధిలో కొద్దిసేపు గడిపేందుకు ప్రతిఒక్క విశ్వాసి స్థిరమైన నిర్ణయం తీసుకోవాలి. అప్పుడే మన ఆధ్యాత్మిక జీవితం బాగుంటుంది. ఇతరులకు ఆదర్శవంతంగా, దేవుడికి మహిమకరంగా ఉండగలం.

**- పి.వాణిపుష్ప**

అంత ర్వాణి

# ఇంట్లో ఒంటరిగా..

కొంతమంది తాము చేసే ప్రతి పనిని ఇతరులకు తెలియజేయాలనే ఆత్రుతతో సోషల్ మీడియాలో పోస్ట్‌లు పెడుతుంటారు. ఒక్కోసారి ఇవే ప్రమాదకరంగా మారుతుంటాయి. ఇదే విషయాన్ని మీ పిల్లలకు తెలియజేయండి. మీరు మీ పిల్లలను ఇంట్లో వదిలి వెళ్లినప్పుడు వారు ఒంటరిగా ఉన్నారని తెలియజేసే విధంగా ఎలాంటి పోస్టులు పెట్టద్దని చెప్పండి. ఇలాంటిపోస్టులు పెట్టడం వల్ల కలిగే ప్రమాదాన్ని ఉదాహరణ రూపంలో వివరించండి. వారొస్తే డోర్ తీయద్దు.. సాధారణంగా పిల్లలను అపరిచితులకు దూరంగా ఉంచుతుంటాం. అలాగే వారు ఏది ఇచ్చినా తీసుకోవద్దని చెబుతుంటాం. ఇదే పద్ధతిని మీరు ఇంట్లో లేని సమయంలోనూ పాటించమని చెప్పాలి. అలాంటి వారెవరైనా వస్తే డోర్ తీయవద్దని చెప్పాలి. దీనికోసం మీ ఇంటి చుట్టూ సెక్యూరిటీ కెమెరాలను పెట్టండి. ఇలా చేయడం వల్ల ఎవరు డోర్ బెల్ కొట్టారో సులభంగా తెలుసు కోవచ్చు. అలాగే మీరు ఎక్కడున్నా సరే మధ్యమధ్యలో ఈ కెమెరాల మధ్య వాళ్లు ఎలా ఉన్నారో చెక్ చేయడం మర్చిపోవద్దు.

అత్యవసర నంబర్లు చెప్పండి.. అత్యవసర పరిస్థితుల్లో ఎవరికి ఫోన్ చేయాలో ముందుగానే



చెప్పండి. వాటిని ఎమర్జెన్సీ నంబర్లుగా వారి ఫోన్లో సేవ్ చేయండి. మీ సన్నిహితులు, ఇంటి పక్కన ఉన్నవారి నంబర్లను కూడా వారికి చెప్పండి. ఎమర్జెన్సీ లైట్లకు ఎప్పుడూ ఛార్జింగ్ ఉండేలా చూసు కోవాలి. దానిని ఎలా ఉపయోగించాలో పిల్లలకు చెప్పండి. ఎప్పుడైనా కరెంట్ లేనప్పుడు ఇది బాగా ఉపయోగపడుతుంది.

కొంచెం పెద్దవారైతే ఇంటర్నెట్‌ని ఎక్కువగా ఉపయోగి స్తుంటారు. అలాంటి వారికి ఇంటర్నెట్ వాడకానికి సంబంధించిన జాగ్రత్తలను వివరించండి. ఫోన్‌లో లొకేషన్‌ని ఆఫ్ చేయడం, సోషల్ మీడియాలో వ్యక్తిగత విషయాలను పంచుకోకుండా ఉండడం. వంటివి ఇందులో భాగమే. పిల్లలు ఆడుకుంటూ దెబ్బలు తగిలించుకోవడం సహజంగా జరుగు తుంటుంది. ఒకవేళ ఈరు లేనప్పుడు ఇలా జరిగితే వారే సొంతంగా ఫస్ట్ ఎయిడ్ చేసుకునే శిక్షణ ఇవ్వండి. ఇది చాలా సందర్భాల్లో ఉపయోగపడుతుంది. ఇంట్లో ఉండే ముందులను వారికి దూరంగా ఉంచండి.

**కాలిఫ్లవర్‌ను నీళ్లలో ఉడికించి ఆ నీళ్లు తాగితే గుండె బలపడి రక్తవృద్ధి జరిగి రోగి త్వరగా కోలుకుంటాడు**

**తేనె వేడిచేసి పోటు ఉన్న చెవిలో రెండు చుక్కలు వేస్తే నొప్పి తగ్గుతుంది**

# పోహా పులావ్

**కావలసినవి:** మందంగా ఉండే అటుకులు: ఒకటి న్నర కప్పు, నూనె రెండు చెంచాలు, పచ్చిమిర్చి : మూడు, యాలకులు: రెండు,లవంగాలు : మూడు, అనాస పువ్వు : ఒకటి, దాల్చిన చెక్క: చిన్న ముక్క, ఉల్లిపాయల ముక్కలు, కప్పు, పుదీనా: పావుకప్పు, అల్లం వెల్లుల్లీ పేస్ట్: చెంచా,పచ్చి బఠాణీలు : అరకప్పు, తరిగి పెట్టుకున్న పుట్టగొడుగు ముక్కలు : అరకప్పు, జీడిపప్పు, పావుకప్పు,ఉప్పు : తగినంత.



**తయారీ విధానం :** అటుకుల్ని కడిగి నీళ్లను వార్చి, పది నిమిషాలు పక్కన పెట్టుకోవాలి. స్టవ్ మీద కడాయి పెట్టుకుని అందులో నూనె వేసి యాలకులు, లవంగాలు, అనాసపువ్వు,దాల్చినచెక్కా, పచ్చిమిర్చి వేసి అరనిమిషంపాటు వేయించాలి. ఆ తర్వాత అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి అది కూడా వేగాక పుదీనా, ఉల్లిపాయ ముక్కలూ వేసి మళ్లీ వేయించుకోవాలి. ఆ తర్వాత పుట్టగొడుగులూ,జీడిపప్పు, పచ్చిమిర్చి పేస్ట్ వేసి అది కూడా వేగాగా, పుదీనా, ఉల్లిపాయ ముక్కలూ వేసే మళ్లీ వేయించుకోవాలి. ఆ తర్వాత పుట్టగొడుగులూ, జీడిపప్పు, పచ్చిబఠానీలూ బాగా వేగి మెత్తబడ్డాక నానబెట్టి ఉంచుకున్న అటుకులు వేసి బాగా కలియ తిప్పుతుంటే రుచికరమైన పోహా పులావ్ సిద్ధం.

# బంతిలాంటి చామంతి!

చైనా అధికార చిహ్నంగా చెప్పుకునే ఈ పూలు క్రిశాంతమమ్స్. అవే మన భాషలో చామంతులు! గ్రీకు భాషలో క్రిశాంత్ లేదా క్రుసోస్ అంటే బంగారం అని అర్థం. 15వ శతాబ్దం నుంచీ చైనాలో ఈ పూలని ఔషధంగా భావించేవారు. వాటి వేర్లూ ఆకులూ, పూలు అన్నింటినీ ఔషధాల్లో వాడేవారట. పండగపూట చామంతి టీ తాగడం గొప్పగా భావించేవారట. 18వ శతాబ్దం వరకూ చైనాకే పరిమితం అయిన ఈ పూలు అక్కడ నుంచీ యూరప్, ఆసియా దేశాలకూ పరిచయ మయ్యాయి. అలా ఆ స్టెరియాసియా అనే అతి పెద్ద పూల జాతి కుటుంబానికి చెందిన ఈ పూలల్లోని వందల రకాల గురించి ప్రపంచానికి తెలిసింది. అయితే, చైనా మాదిరిగా కాకుండా తక్కిన దేశాలు ఈ పూలని అలంకరణలో, దైనందిన కార్యక్రమాల్లో భాగం చేశాయి. అలా గులాబీల తర్వాత వాణిజ్యపరంగా అంతటి ప్రాముఖ్యత సంతరించుకున్న ఈ పూలల్లో రెండు వారాలపాటూ వన్నె తగ్గని పింగ్‌పాంగ్ పూల చామంతులది మరింత ప్రత్యేక స్థానం. ఇవి ప్రస్తుతం మన దేశంలోనూ సందడి చేస్తున్నాయి. చలికి పూలన్నీ వన్నె తగ్గిపోయి.చెట్లన్నీ ఆకులు రాల్చే సమయంలో ఈ పింగ్‌పాంగ్ క్రిశాంతమమ్స్ మాత్రం చూడక్కని రంగుల్లో.. చూపుతిప్పుకోనివ్వనంత అందంగా విరగబూయటం మొదలు పెడతాయి. అందుకే వీటిని 'క్వీన్ ఆఫ్ ఫాల్ ఫ్లవర్స్' అనీ నవంబర్ పూలనీ, ముద్దుగా మమ్స్ అని కూడా అంటారు. చూడ్డానికి టెన్నిస్ బంతిలా గుండ్రంగా ఉంటాయి. కాబట్టి పింగ్ పాంగ్ పామ్ పామ్ పూలని కూడా అంటారు. ఎటు నుంచి చూసినా ప్రతి రేకూ అందంగా ఉంటూ ఓ పద్ధతి ప్రకారం విచ్చుకుంటూ పూలు, మొదట్లో బంగారు వర్ణంలో మాత్రమే ఉండే ఈ పూలకి ప్రాధాన్యం పెరగడంతో- సాగులో అనేక మార్పులూ, పరిశోధనలూ మొదలై ప్రస్తుతం అనేక రంగుల్లో దొరుకుతున్నాయి. పసుపు, నారింజ,నీలం,ఉదా, తెలుపు, గులాబీ, ఎరుపు, పచ్చతోపాటు అన్నిరంగులూ కలిసిన రెయిన్‌బో



వర్ణాల్లోనూ లభిస్తున్నాయి. మన దేశంలో ఓ మాదిరిగానే చాలా ఆసియా దేశాల్లో చామంతులని అదృష్టానికీ, స్నేహానికి సౌభాగ్యానికి చిహ్నంగా భావిస్తారు. అందుకే గృహ ప్రవేశాలప్పుడు, పూలల్లో డైనింగ్ టేబుల్ అలంకరణల్లో, బొకేల్లో ఈ పూల వాడకం పెరుగుతూ వచ్చింది. కట్ చేసిన తర్వాత రెండువారాల పాటు వన్నె తగ్గని ఈ పూలు వేజుల్లోనూ అందంగా అమరిపోతాయి.

# అప్పుడు మట్టి - ఇప్పుడు సున్నం..

## అమరావతి సభపై - వైఎస్ షర్మిలసెటైర్లు



అమరావతి పనుల పునఃప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రధాని మోడీ హాజరైన అన్ని అబద్ధాలు చెప్పి వెళ్ళిపోయారని ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిళ ఆరోపించారు. ఎక్స్ వేదికగా ఆమె ప్రధాని పర్యటనంశాలపై పలు విమర్శలు చేసారు.ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 94(3) సెక్షన్ ప్రకారం నవ్యాంధ్ర నూతన రాజధాని నిర్మాణ భాధ్యత పూర్తిగా కేంద్రానిదేనని వైఎస్ షర్మిళ స్పష్టం చేశారు. నూతన రాజధానిలో మౌలిక సదుపాయాల కల్పన కేంద్రం కల్పించి ఇవ్వాల్సిందేనని తేల్చి చెప్పారు.విభజన చట్టంలో కేంద్రం విధులేంటే ఇంత స్పష్టంగా పేర్కొంటే...మరి ప్రధాని మోడీ రాష్ట్రానికి ఇచ్చింది ఏంటి? అని ప్రశ్నించారు. ఆనాడు 2015లో మట్టి కొట్టారు...నేడు సున్నం కొట్టి వెళ్ళారని విమర్శలు చేశారు. 10 ఏళ్ళ క్రితం ఏం చెప్పి ఆంధ్రులకు ప్రధాని తీరని ద్రోహం చేశారో...నేడు అవే అబద్ధాలను అందంగా చెప్పి ఘరానా మోసం చేశారని షర్మిళ విమర్శించారు. మళ్ళీ అభివృద్ధి చేస్తాం,భుజాలు కలుపుతాం అంటూ బూటకపు మాటలు చెప్పారని మండిపడ్డారు. 5 కోట్ల మంది కలల సౌధం అమరావతికి 2015 నుండి అన్నీ చేశామని పచ్చి అబద్ధాలు చెప్పారని మోడీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నీ ఇస్తే మాకు రాజధాని నిర్మాణం ఇంత వరకు ఎందుకు కాలేదని సూటిగా ప్రశ్నించారు.అమరావతి నిర్మాణానికి ఖర్చయ్యే లక్ష కోట్లలో ఒక్క రూపాయి అయినా సభా వేదికగా ప్రకటించారా? అంటూ ప్రధాని మోడీని షర్మిళ నిలదీశారు. రాజధాని నిర్మాణం కేంద్ర భాధ్యత అని హామీనిచ్చారా? అని ప్రశ్నించారు. కనీసం అమరావతికి చట్టబద్ధత ఇస్తున్నామని చెప్పారా? అంటూ ఫైర్ అయ్యారు. పోనీ విభజన హామీలపై టైమ్ బాండ్ క్లారిటీ ఇచ్చారా?అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. అటు సిఎం చంద్రబాబు సైతం ఈ విషయంలో ఆత్మ పరిశీలన చేసుకోవాలని షర్మిళ అన్నారు. ప్రధాని మోడీని నమ్మి మళ్ళీ మళ్ళీ మోసపోతున్నట్లు తెలుసుకోవాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ తరపున సిఎం చంద్రబాబును సైతం పలు అంశాలపై షర్మిళ సూటిగా ప్రశ్నించారు. రాజధానికి కావాల్సింది అప్పులు కాదు.నిధులు అంటూ స్పష్టం చేశారు. రాష్ట్రం రూ.10 లక్షల కోట్ల అప్పుల్లో ఉందన్న షర్మిళ...అప్పు పుట్టనిదే జీతాలకు దిక్కులేదని తేల్చి చెప్పారు. ఈ విషయాన్ని పదే పదే చెప్పే చంద్రబాబు రాజధాని నిర్మాణానికి ఎవరిని అడిగి రూ.60వేల కోట్లు అప్పు తెస్తున్నారని ప్రశ్నించారు. వడ్డీల భారం మోసేదెలా?వరల్డ్ బ్యాంక్,ఎడిబి,కెఎఫ్‌డబ్లు,హడ్కోల దగ్గర రాష్ట్రాన్ని ఎందుకు తాకట్టు పెడుతున్నారు. అంటూ నిలదీశారు. ప్రభుత్వ భూములు అంటే ప్రజల ఆస్థి వాటిని అమ్మి రాజధాని ఎలా కడతారు?అంటూ ఫైర్ అయ్యారు. కేంద్రం మెడలు వంచే దమ్ములేక భావితరాల మీద ఎందుకు అప్పు భారం మోపుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు.

# సీమలో ఈదురు గాలులు, వర్షాలకు దెబ్బతిన్న విద్యుత్ రైలుమార్గం

**గుంతకల్లు రైల్వే,మే 3,ప్రభాతవార్త** రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో శుక్రవారం రాత్రి భారీగా వీచిన ఈదురు గాలులు,వర్షానికి విద్యుత్ రైలు మార్గం దెబ్బతింది. దీంతో రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో నంద్యాల-ఎర్రగుంట్ల రైలు మార్గంలోని నంద్యాల జిల్లా సంజామల-నొస్సం మధ్య రాత్రి 7.40గంటల ప్రాంతంలో ఆర్‌టిపిఎం లోకో ఇంజన్ నెంబర్లు 33937/32691 సంజామల రైల్వే స్టేషన్ దాటాక సెక్షన్ మద్యలో 65/14కి.మీ వద్ద విద్యుత్ శక్తిని వినియోగించే పరికరం (పాంటోగ్రాఫ్) తీవ్రంగా వీచిన ఈదురు గాలులు, వర్షానికి జారిపోవడంతో విద్యుత్ రైలు మార్గం 64/10నుంచి 65/10 దెబ్బతింది. విషయం తెలుసుకున్న సంబంధిత ఉన్నతాధికారులు విద్యుత్ రైలు మార్గానికి విద్యుత్ సరఫరా నిలిపివేశారు. దీంతో కోయిలకుంట్లలోని విద్యుత్ రైలు మార్గాల నిర్వహణ (ఓహెచ్ఇ) సిబ్బంది టవర్ కార్‌లో వెళ్లి మరమత్తులు చేసి రాత్రి 10.25గంటలకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. అదేవిధంగా నంద్యాల-ఎర్రగుంట్ల రైలు మార్గంలోనే మరో సంఘటన కూడా చోటు చేసుకుంది. ప్రొద్దుటూరు-జమ్ములమడుగు మద్య కి.మీ





నెంబర్ 95/05-93/14మద్య మరో పాంటోగ్రాఫ్ దెబ్బతిన్న విషయాన్ని ఎం2 గూడ్స్ రైలు ఇంజన్ నెంబర్ 60393నిలిచిపోయింది. ఈ విషయాన్ని తెలుసుకున్న సంబంధిత ఉన్నతాధికారులు అక్కడి సిబ్బందిని అప్రమత్తం చేసి రైలు మార్గాలకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. రైలు సర్వీసులను డీజిల్ ఇంజన్‌లతో సాగనంపారు. దీని పర్యవసానంగా ధర్మవరం నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 17216ఎక్స్‌ప్రెస్‌ను ప్రొద్దుటూరులో గుంటూరు రెండుగంటల 20ని॥లు, గుంటూరు నుంచి తిరుపతి వెళే నెంబర్ 17261ఎక్స్‌ప్రెస్ మద్దూరులో మూడు గంటలు, తిరుపతి నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17262ఎక్స్‌ప్రెస్ ఎర్రగుంట్లలో మూడు గంటల 10ని॥లు, బళ్లారి ఎఫ్‌సిఐకి వెళ్తున్న నెంబర్ 38142గూడ్స్ రైలును బనగానపల్లెలో రాత్రి 8.40గంటల నుంచి నిలిపివేశారు. ఈ సంఘటనల కారణణగా ఆరు గంటల పాటు రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడగా ఓహెచ్ఇ పునరుద్ధరణకు అదనంగా మరో 5గంటల సమయం పట్టింది.

అదనపు డిఆర్ఎం సుధాకర్, సీనియర్ డిఇఇలు సుదర్శన్‌రెడ్డి, వీరయ్య,

ఆపరేటింగ్, విద్యుత్, కమర్షియల్ విభాగాలకు చెందిన సంబంధిత అధికారులు, సీనియర్ సబార్డినేట్లు డివిజనల్ నియంత్రణ కార్యాలయం నుండి పరిస్థితి సమీక్షిస్తూ ఎప్పటికప్పుడు తగు సలహా, సూచనలిస్తూ, ఆదేశాలిస్తూ రైలు సర్వీసులను నిర్ణీత వేగంతో సాగనంపారు.

# రేషన్‌కార్డు దారులకు ఇ కెవైసి గడువు పెంపు

**విజయవాడ,మే3,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో రేషన్‌కార్డు దారులకు ప్రభుత్వం మంచి కబురు తెలిపింది. ఈ కేవైసీనీ చేసుకునేందుకు గడువును పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ గడువును జూన్ 30 వరకు పొడిగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు చేసింది. ఆ గడువు లోపు ఈకేవైసీని పూర్తి చేయాలని స్పష్టం చేసింది. బోగస్ కార్డులను ఏరివేయడంతో పాటు రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ఉండేందుకు ఈ కేవైసీ ప్రక్రియను తీసుకువచ్చింది ప్రభుత్వం. అందులో భాగంగానే జనవరిలోనే ఈకేవైసీపీ ప్రక్రియను ప్రారంభించింది. ఈకేవీసీ పూర్తి చేసుకునేందుకు ఏప్రిల్ 30 వరకు గడువు విధిస్తూ.. ఆలోపు ఈ ప్రక్రియను పూర్తి చేయని పక్షంలో రేషన్ సరుకులు నిలిపివేస్తామని అధికారులు ప్రకటనలు ఇచ్చారు. రేషన్‌కార్డులు ఉన్న వారు రేషన్ డీలర్లు, ఎండీయూ వాహనాల వద్దకు వెళ్లి ఈ కేవైసీ చేసుకునేందుకు అవకాశం కల్పించారు. అలాగే ఆన్‌లైన్‌లో కూడా ఈ కేవైసీని చేసుకునే విధానాన్ని కూడా అమలులోకి తీసుకొచ్చారు. అయితే కొన్ని కారణాల వల్ల చాలా మంది ఈకేవైసీని పూర్తి చేయలేకపోయారు. అలాంటి వారి కోసమే మరో రెండు నెలల పాటు గడువును పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది ఏపీ ప్రభుత్వం. ఆన్‌లైన్‌లో ఈకేవైసీని చేసుకునేందుకే చాలా మంది ముందుకు వచ్చారు.

# ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి ఆదివాసీ హక్కులను కాపాడాలి

## ఆదివాసీ హక్కుల పోరాట సమితి విజ్ఞప్తి



**హైదరాబాద్, మే 3,ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వం చేపట్టిన అపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేసి నక్సలైట్లతో చర్చలు జరిపి ఆదివాసీ హక్కులను కాపాడాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి, (తుడుందెబ్బ) నేతలు డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్స పోచయ్య, రాష్ట్ర అధ్యక్షులు కోట్నాక విజయ్, ప్రధాన కార్యదర్శి సిద్దబోయిన లక్ష్మీనారాయణలు మాట్లాడారు. ఈసందర్భంగా వారు ఏప్రిల్ 12నుంచి 14వరకు అసిఫాబాద్ జిల్లా జోడేఘాట్‌లో జరిగిన ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) డిక్లరేషన్‌ను చదివి వినిపించారు. దేశవ్యాప్తంగా,

రాష్ట్రాల వారీగా ఆదివాసీల జీవన ప్రాంతాలల్లో "ఆపరేషన్ కగార్ " పేరు అల్లకల్లోలం సృష్టించి ఆదివాసీలను అడవుల నుంచి పంపించే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. చత్తీస్‌ఘడ్, బస్తర్ లాంటి ప్రాంతాల్లో ఆదివాసీలు తీవ్ర భయభ్రాంతులకు గురవుతూ బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారని కావునమావోయిస్టులు ప్రతిపాదించిన శాంతి చర్చలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి వారితో చర్చలు జరిపి అడువుల్లో ప్రశాంత వాతావరణం కల్పించేలా కృషి చేయాలన్నారు. అలాగే ఎస్టీ రిజర్వేషన్లు ఆదివాసీలకు అందకుండా చేస్తున్న లంబాడీ, బంజారా, నుగారీ, గోరు మాటీలను ఎస్టీ జాబితాలోంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అలాగే రాజ్యాంగం ఆదివాసీలకు కేటాయించి ప్రత్యేక షెడ్యూల్, అధికరణాల ప్రకారం 29 జీవోను చట్టం చేయాలన్నారు.

# మొగిలి గౌని చెరువులో గజరాజు మృతి

**బంగారుపాళ్యం, మే 3 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం మొగిలి గౌని చెరువులో శనివారం ఉదయం ఓ ఏనుగు మృతి చెందింది. మృతి చెందిన ఏనుగు వయస్సు సుమారు 5 సంవత్సరాలు వుంటుంది. గత నెల యాదమరి మండలం తాళ్ళమడుగు వ్యవసాయ పొలాల వద్ద అటవీ జంతువుల రక్షణ కోసం వుంచిన మందుగుండును ఏనుగుల గుంపులోని ఓ మగ ఏనుగు తిన్నది. ఆ సమయంలో తీవ్రంగా ఈ మగ ఏనుగు గాయపడింది. ఈ సమయంలో దంతము నాలుక మధ్యకు చొచ్చుకుని వెళ్ళడంతో ఆ మగ ఏనుగు తీవ్ర అస్వస్థత గురై ఆహారం తినలేక ఇబ్బంది పడింది. అప్పటి నుండి ఆహారం సక్రమంగా తీసుకోకపోవడంతో మగ ఏనుగు బక్క చిక్కిపోయింది. గౌని చెరువులో నీరు వుండటంతో ఈ మగ ఏనుగు చెరువులోకి దిగి నీరు తాగి బయటికి వెళ్ళే సమయంలో తీవ్ర అస్వస్థతకు గురై చెరువు గట్టుపై పడిపోయింది. కొద్ది సమయానికి అక్కడే ఏనుగు మృతి చెందింది. శనివారం ఉదయం పశువుల కాపర్లు పశువులను చెరువు వద్దకు నీరు తాపడానికి తీసుకెళ్ళగా ఏనుగు మృతి చెందిన విషయంను గుర్తించారు. వీరు వెంటనే సంబంధిత అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. పలమనేరు అటవీ సెక్షన్ కాలువపల్లి బీటుకు చెందిన ఎఎఫ్ఎస్ఓ రమేష్ వెంటనే ఈ విషయంను అటవీశాఖ ఉన్నత అధికారులకు సమాచారం ఇచ్చారు. తిరుపతి, అనంతపురం అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్లు సెల్వం, యశోదాభాయ్, చిత్తూరు జిల్లా అటవీశాఖ అధికారిణి భరణి, పలమనేరు ఎఫ్ఆర్ఓ నారాయణ, ఇతర సిబ్బంది ఏనుగు మృతి చెంది వున్న గౌని చెరువు వద్దకు చేరుకున్నారు. మృతి చెందిన ఏనుగును పరిశీలించి మృతికి గల కారణాలను పర్యవేక్షించారు. ఈ విషయంను తిరుపతి శ్రీ వెంకటేశ్వర జంతు ప్రదర్శనశాల వైద్యాధికారి డాక్టర్ అరుణ్‌కుమార్‌కు సమాచారం అందించారు. సంఘటనా స్థలంలోనే ఏనుగుకు పంచనామా నిర్వహించారు. ఈ క్రమంలో యాదమరి మండలం తాళ్ళమడుగు సమీపంలో ఏనుగు మందుగుండు తినడంతో ఏనుగు శరీరం ఇన్‌ఫెక్షన్‌కు గురైంది. ఏనుగుకు ఇన్‌పెక్షన్ ఎక్కువ కావడంతో తీవ్ర అనారోగ్యం గురై మృతి చెందిందని నిర్ధారించారు, అలాగే మృతి చెందిన ఏనుగు మృతదేహంను గౌనిచెరువు ఆవరణలోని



గౌని చెరువులో మృతి చెందిన మగ ఏనుగు

కట్టెలు, పెట్రోల్ పోసి ఖననం చేశారు. ఇందులో ఎఫ్ఎస్ఓ శేఖర్, ఎఫ్‌డిఓలు రాజశేఖర్, యుగంధర్, జయలక్ష్మి, హేమలత, కుసుమకుమారి, వేణుగోపాల్, ఇతర అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రై సిరీస్‌లో శ్రీలంక తొలి విజయం

## 5 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికా చిత్తు

**న్యూఢిల్లీ:** స్వదేశంలో జరుగుతున్న ముక్కోణపు వన్డే సిరీస్‌లో శ్రీలంక మహిళల జట్టు బోణీ కొట్టింది. కొలంబోలోని ప్రేమదాస స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో లంక 5 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికాను ఓడించింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 235 పరుగులు చేసింది. డెర్క్‌సెన్ (61), లారా (46) ఆ జట్టును ఆదుకున్నారు. లంక బౌలర్లలో మల్కి (4/50), విహంగ (3/41) రాణించారు. స్వల్ప ఛేదనను లంక 46.3 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి పూర్తి చేసింది. హర్షిత సమరవిక్రమ (77), కవిష (61) నాలుగో వికెట్‌కు 128 పరుగులు జోడించి లంక విజయంలో కీలకపాత్ర పోషించారు. ఈటోర్నీలో ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ సౌతాఫ్రికాకు ఇది రెండో పరాభవం.



మహిళల వన్డేల్లో శ్రీలంక తన నాల్గవ అత్యధిక పరుగుల వేటను పూర్తి చేసింది మరియు కొలంబోలో జరిగిన ముక్కోణపు సిరీస్‌లో దక్షిణాఫ్రికాను వరుసగా రెండవ ఓటమికి గురి చేసింది. కవిషా దిల్హరి మరియు హర్షిత సమరవిక్రమ మధ్య రికార్డు స్థాయిలో 128 పరుగుల భాగస్వామ్యం, ఇద్దరూ అర్ధ సెంచరీలు చేయడంతో, పిచ్ మందగించడం మరియు సిబ్బంది సమస్యలతో ఇబ్బంది పడుతున్న దక్షిణాఫ్రికా జట్టుపై శ్రీలంక కార్యకలాపాలను నియంత్రించింది. పదిహేడేళ్ల వికెట్ కీపర్ కరాబో మెసో దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌లో 14 ఓవర్ల తర్వాత అనారోగ్యంతో మైదానం నుండి నిష్క్రమించాల్సి వచ్చింది. ఇక ఎనిమిది ఓవర్ల బౌలింగ్ చేసిన తర్వాత 34 పరుగులకు 1 వికెట్ తీసుకున్న సునే లూస్ తన మోకాలిని టర్ఫ్‌లోకి లాక్కుని గాయాలపాలైంది, దీనితో ఆమె మైదానం నుండి బయటకు వెళ్లాల్సి వచ్చింది. శ్రీలంక జట్టులో అరంగేట్రం చేసిన ఆఫ్ స్పిన్నర్ దేవ్మి విహంగా తొలి వన్డేలోనే మూడు వికెట్లు తీసిన రెండో ఆఫ్ స్పిన్నర్‌గా రికార్డు సృష్టించింది, రెండో మ్యాచ్ ఆడుతున్న మల్కి మదారా 50 పరుగులకు 4 వికెట్లు పడగొట్టింది.అన్నెరి డెర్క్సెన్ తొలి వన్డే అర్ధ సెంచరీతో నిర్మించిన దక్షిణాఫ్రికా మొత్తం 235 పరుగులు, ఆటలో సగం వరకు పోటీతత్వంతో కనిపించింది, కానీ శ్రీలంక మూడో ఓవర్‌లో చమరి అథపత్తును కోల్పోయినప్పుడు, అది మ్యాచ్ విన్నింగ్ అయ్యే అవకాశం ఉందని అనిపించింది. దిల్హారి మరియు సమరవిక్రమ 21 బంతులు మిగిలి ఉండగానే విజయాన్ని నమోదు చేశారు.

# జింబాబ్వేతో టెస్టుకు ఇంగ్లండ్ జట్టు ఖరారు

**న్యూఢిల్లీ:** జింబాబ్వేతో ఏకైక టెస్టు మ్యాచ్‌కు ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు తమ జట్టును ఖరారు చేసింది. ఈ నెల 22 నుండి 25 వరకూ సొంత గడ్డపై ఇంగ్లండ్-జింబాబ్వే మధ్య నాలుగు రోజుల టెస్టు మ్యాచ్ జరగనుంది. ఇందుకు సంబంధించి 13 మందితో కూడిన వివరాలను వెల్లడించింది. ఈ జట్టులో 27 ఏళ్ల పేసర్ సామ్ కుక్‌కు తొలిసారి జాతీయ జట్టులో చోటు దక్కడం విశేషం. కుక్‌తో పాటు, జోర్డాన్ కాక్స్‌ను కూడా ఈ మ్యాచ్ ఎంపిక చేసిన ఇంగ్లిష్ జట్టు సెలెక్టర్లు జోష్ టంగ్‌ను కూడా తిరిగి తీసుకున్నారు. ఇక కౌంటీ క్రికెట్‌లో సామ్ కుక్ అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. నిలకడైన ఆటకు మారు పేరైన ఈ ఎస్సెక్స్ పేస్ బౌలర్ కౌంటీల్లో ఇప్పటికి 38 వికెట్లు తీశాడు. ఇక ఇంగ్లండ్ లయన్స్ తరఫున ఇండియా ఎ జట్టుతో మూడు మ్యాచ్‌లలో కలిపి సామ్ కుక్ 13 వికెట్లు పడగొట్టాడు. మరోవైపు జోర్డాన్ కాక్స్ 2024లోనే అరంగేట్రం చేయాల్సింది. న్యూజిలాండ్‌తో నవంబర్ నాటి మ్యాచ్‌లో ఆడాల్సి ఉండగా, ప్రాక్టీస్ సెషన్‌లో బొటనవేలి బొటన వేలికి గాయమైంది. దీంతో ఆ అవకాశం కోల్పోయిన అతడికి మళ్లీ సెలక్టర్లు పిలుపునిచ్చారు. జోష్ టంగ్ విషయానికి వస్తే 2023లో ఆస్ట్రేలియాతో యాషెస్ సిరీస్‌లో భాగంగా లార్డ్స్ టెస్టు తర్వాత మళ్లీ జాతీయ జట్టుకు ఆడ లేదు. ఇంగ్లండ్ జట్టులో బెన్ స్టోక్స్ (కెప్టెన్), జాక్ క్రాలే, బెన్ డకెట్, ఓలీ పోప్, జో రూట్, హ్యారీ బ్రూక్, జామీ స్మిత్ (వికెట్ కీపర్). జోర్డాన్ కాక్స్ (వికెట్ కీపర్), సామ్ కుక్, గస్ అడ్కిన్సన్, షోయబ్ బషీర్, మాథ్యూ పాట్స్, జోష్ టంగ్ ఉన్నారు.




ఆర్టిస్టిక్ ఛాంపియన్‌షిప్‌లో..

# తెలంగాణ అమ్మాయి నిష్కకు రజతం


**న్యూఢిల్లీ:** పుణే వేదికగా జరుగుతున్న జాతీయ జూనియర్, సీనియర్ ఆర్టిస్టిక్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ యువ జిమ్నాస్ట్ నిష్క అగర్వాల్ సత్తాచాటింది. జాతీయ సీనియర్ ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్ ఛాంపియన్‌షిప్ ఆల్‌రౌండ్ విభాగంలో హైదరాబాద్ అమ్మాయి నిషిక అగర్వాల్ రజతంతో మెరిసింది. ఈ పతకంతో ఆసియా జిమ్నాస్టిక్స్ ఛాంపియన్‌షిప్‌కు కూడా నిషిక అర్హత సాధించింది. పుణెలో జరిగిన ఈ పోటీల్లో నిషిక 43.750 స్కోరుతో ద్వితీయ స్థానంలో నిలిచింది. ఆసియా ఛాంపియన్‌షిప్ వచ్చే నెల 12 నుంచి 15వ తేదీ మధ్య కొరియాలో జరగనుంది. ఈ విభాగంలో సమత (రైల్వేస్ స్పోర్ట్స్ ప్రమోషన్ బోర్డ్, 43.900), స్నేహ తరియాల్ (ఢిల్లీ, 43.750) వరుసగా ఒకటి, మూడు స్థానాలు దక్కించుకున్నారు. జాతీయ టోర్నీలో రాణించడం ద్వారా కొరియా వేదికగా జూన్ 12 నుంచి మొదలయ్యే ఏషియన్ ఛాంపియన్‌షిప్ టోర్నీకి నిష్క ఎంపికైంది.


# ఐపిఎల్25లో సమ్‌థింగ్ స్పెషల్

## తొలుత సెంచరీ.. ఆపై డకౌట్

**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 2025లో 52 మ్యాచ్‌లు పూర్తవడంతో, ప్లేఆఫ్స్‌కు చేరుకునే జట్లపై ఉత్సుకత పెరిగింది. ఇదే సమయంలో ఈ టోర్నమెంట్‌లో ఇప్పటివరకు నలుగురు ఎడమచేతి వాటం బ్యాట్స్‌మెన్ సెంచరీలు సాధించడం విశేషం. ఈ 18వ సీజన్‌లో ఇప్పటి వరకూ





జరిగిన మ్యాచ్‌ల్లో యువ భారత క్రికెటర్లు అద్భుతంగా రాణిస్తుండగా, పలు చిరస్మరణీయ సంఘటనలు కూడా జరిగాయి. ఈ సీజన్‌లో ఇప్పటివరకు 4 సెంచరీలు నమోదయ్యాయి. అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే, ఈ నాలుగు సెంచరీలూ వివిధ జట్లకు చెందిన నలుగురు ఎడమచేతి వాటం బ్యాట్స్‌మెన్స్ సాధించారు. వారిలో, జీరోతో ప్రత్యేక సంబంధం ఉన్న ముగ్గురు బ్యాట్స్‌మెన్‌లు కూడా ఉన్నారు. ఈ సీజన్‌లో ఇషాన్ కిషన్, ప్రియాంష్ ఆర్య, వైభవ్ సూర్యవంశీ, అభిషేక్ శర్మల సెంచరీలు హైలైట్స్‌గా నిలిచినప్పటికీ, ఈ సెంచరీల తర్వాత లేదా అంతకు ముందు డకౌట్‌గా అవుట్ కావడం యాదృచ్ఛికం. సన్‌రైజర్స్ హైదరాబాద్ వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ ఇషాన్ కిషన్, ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ అభిషేక్ శర్మతో పాటు, పంజాబ్ కింగ్స్ ఓపెనర్ ప్రియాంష్ ఆర్య, రాజస్థాన్ రాయల్స్ 14 ఏళ్ల ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ కూడా ఈ సీజన్‌లో సెంచరీలు సాధించారు. ఈ ఆటగాళ్ళు సెంచరీ చేయడానికి ముందు లేదా తర్వాత డకౌట్ అయ్యారు. తొలిసారి సన్ రైజర్స్ హైదరాబాద్ తరపున ఆడుతున్న ఇషాన్ కిషన్ తన తొలి మ్యాచ్ లోనే సెంచరీ సాధించాడు. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను 47 బంతుల్లో 11 ఫోర్లు, 6 సిక్సర్లతో అజేయంగా 106 పరుగులు చేశాడు. ఈ సీజన్‌లో ఇది తొలి సెంచరీ. కానీ, తర్వాతి మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ గోల్డెన్ డక్‌కు బలయ్యాడు. అలాగే, కిషన్ బాట్ సెంచరీ చేసినప్పటి నుంచి మౌనంగా ఉన్నాడు. పంజాబ్ కింగ్స్ యువ బ్యాట్స్‌మన్ ప్రియాంష్ ఆర్య ఈ సీజన్‌లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. తన తొలి ఐపీఎల్ సీజన్‌లోనే సెంచరీ సాధించి అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఈ సీజన్‌లో మూడో మ్యాచ్‌లో, రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ప్రియాంష్ ఆర్య గోల్డెన్ డక్‌గా వెనుదిరిగాడు. చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన తదుపరి మ్యాచ్‌లో, ప్రియాంష్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి, 42 బంతుల్లో 7 ఫోర్లు, 9 సిక్సర్లతో 103 పరుగులు చేశాడు. ఈ సెంచరీ తర్వాత కూడా ప్రియాంష్ బ్యాట్ పరుగుల వర్షం కురిపిస్తూనే ఉంది. ఐపీఎల్‌లో ఆడిన అతి పిన్న వయస్కుడైన క్రికెటర్‌గా రికార్డు సృష్టించిన రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ తన మూడో మ్యాచ్‌లోనే సంచలన సెంచరీ సాధించాడు. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ కేవలం 38 బంతుల్లో 7 ఫోర్లు, 11 సిక్సర్లతో 101 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. దీనితో, అతను ఐపీఎల్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ చేసిన తొలి భారతీయుడిగా నిలిచాడు. అంతేకాకుండా, ఈ సెంచరీ ఐపీఎల్ చరిత్రలో రెండవ వేగవంతమైన సెంచరీగా కూడా నిలిచింది. కానీ ఈ సెంచరీ తర్వాత, ముంబై ఇండియన్స్‌తో జరిగిన తదుపరి మ్యాచ్‌లో అతను డకౌట్ అయ్యాడు.

# అమెరికాతో భారత్ ఢీ

## అక్టోబరు నుండి చెస్ టోర్నమెంట్

**న్యూఢిల్లీ:** ఈ ఏడాది భారత్, అమెరికా దేశాల మధ్య చెస్ టోర్నమెంట్ జరగనుంది. ఇరు దేశాలకు చెందిన టాప్ స్టార్ ప్లేయర్లు ఐదరూ ఈ టోర్నీలో పాల్గొనున్నారు. దీనికి సంబంధించిన డ్రా తదితర వివరాలను నిర్వహకులు వెల్లడించారు. అక్టోబరు 4న అర్లింగ్టన్‌లోని ఇ స్పోర్ట్స్ స్టేడియాంలో ఈ చెస్ టోర్నమెంట్ పోటీలు జరుగనున్నాయి. ఇరు దేశాల నుండి ఐదుగురు ఆటగాళ్లు చొప్పున ఈ టోర్నమెంట్‌లో పాల్గొంటారు. క్లాసికల్ ఫార్మాట్‌లో ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ దొమ్మరాజు గుకేశ్ భారత్ జట్టుకు నాయకత్వం వహించి ముందుండి నడిపించనున్నాడు. అమెరికన్ సూపర్ గ్రాండ్ మాస్టర్ హికారు నకమురను గుకేశ్ ఢీ కొంటాడు. గుకేశ్‌తో పాటు, తెలంగాణ గ్రాండ్ మాస్టర్ ఇరిగేసి అర్జున్, సాగర్ షా, ఎథన్ వాజ్‌తో పాటు, భారత్ మహిళా ప్లేయర్, అంతర్జాతీయ మాస్టర్ దివ్య దేశ్‌ముఖ్‌లు బరిలో ఉన్నారు. మొదటి బోర్డులో గుకేశ్, నకముర తలపడనుండగా, రెండో బోర్డులో అర్జున్ గ్రాండ్ మాస్టర్ ఫాబియానో కరువానాను ఎదుర్కొంటాడు. ఇక మూడో బోర్డులో సాగర్ షా, లెవి రొజ్మన్ పోటీపడనుండగా, మిగిలిన పోటీల్లో దివ్యతో కారిస్సా యిప్, ఎథన్ వాజ్‌తో టాని టొలువా అద్యూమి తలపడతారు. కాగా టోరఈనన నిబంధనల విషయానికి వస్తే బోర్డులోని ఇరు ఆటగాళ్ల మధ్య ఐదు రౌండ్ల గేమ్‌లు జరుగుతాయి. పది నిముషాల్లో గేమ్‌ను ముగించాల్సి ఉంటుంది. అప్పటికీ డ్రా అయితే మరో 5 నిముషాల ఆటను కొనసాగిస్తారు. షూటౌట్‌కు వస్తే మరో నిముషం అదనంగా కేటాయిస్తారు. అప్పటికీ సమ ఉజ్జీలుగా నిలిస్తే మాత్రం విజేత తేలేంత వరకూ పోటీ కానసాగుతుంది.

# వాణిజ్యం

# యుపిఐ సేవల్లో మరింత వేగం

**ముంబై, మే 3:** దేశంలో పెరిగిన యూపీఐ లావాదేవీల నేపథ్యంలో వినియోగదారు అనుభవాన్ని మెరుగుపరచడానికి, అలాగే జాప్యాలను తగ్గించడానికి నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కీలక చర్యలు తీసుకుంది. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) లావాదేవీలకు సంబంధించిన రెస్పాండ్ సమయాన్ని కఠినతరం చేసింది. ఇటీవల జారీ చేసిన సర్క్యులర్‌లో జూన్ 16, 2025 నుంచి వివిధ యూపీఐ సేవలలో వేగవంతమైన ప్రాసెసింగ్ ప్రమాణాలను అమలు చేయాలని ఎన్‌పీసీఐ బ్యాంకులు, చెల్లింపు యాప్‌లను ఆదేశించింది. చెల్లింపు ప్రాసెసింగ్, లావాదేవీల ధ్రువీకరణ, రివర్సల్స్‌లో జాప్యాలను తగ్గించడం ఈ చర్య లక్ష్యం. ముఖ్యంగా లావాదేవీ స్థితిని తనిఖీ చేయడానికి గతంలో 30 సెకన్ల సమయం ఉండగా దాన్ని 10 సెకన్లకు తగ్గించారు. లావాదేవీ రివర్స్ చేయడానికి గతంలో 30 సెకన్ల సమయం ఉండగా దాన్ని కూడా 10 సెకన్లకు తగ్గించారు. అలాగే యూపీఐ ఐడీను ధ్రువీకరించడానికి గతంలో 15 సెకన్ల సమయం ఉండగా దాన్ని కూడా 10 సెకన్లకు తగ్గించారు. ఏప్రిల్ 12న యూపీఐ లావాదేవీలకు చాలా అంతరాయం కలిగింది. ముఖ్యంగా ఎన్‌పీసీఐ సాంకేతిక సమస్యల కారణంగా పాక్షిక లావాదేవీ వైఫల్యాలను అంగీకరించింది. అలాగే త్వరిత పరిష్కారానికి హామీ ఇచ్చింది.




ఏప్రిల్ నెలలో దేశంలో రోజువారీ యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) లావాదేవీలు 600 మిలియన్ల మార్కును చేరుకున్నాయి. ఈ నెలలో 596 మిలియన్ల లావాదేవీలను నమోదు చేసింది. మార్చిలో ఇది 590 మిలియన్లు దాటిందని ప్రభుత్వం తెలుపుతుంది. యూపీఐ మార్చి, ఏప్రిల్ నెలల్లో అనేక అంతరాయాలను ఎదుర్కొంది.అందువల్ల జీపే, ఫోన్‌పే వంటి యాప్‌లలో తీవ్రమైన అంతరాయాలు ఏర్పడ్డాయి. ముఖ్యంగా మార్చి 26, ఏప్రిల్ 1, ఏప్రిల్ 12 తేదీల్లో వినియోగదారులకు పెద్ద అంతరాయాలు సంభవించాయి. నెలవారీ డిజిటల్ లావాదేవీల్లో దాదాపు రూ. 25లక్షల కోట్లను ప్రాసెస్ చేసే వ్యవస్థలోని కొన్ని ఇబ్బందులను ఈ అంతరాయాలు బయట పెట్టాయి.

# ప్రపంచంలోనే పెద్ద బ్యాంకులు ఇవే..

**న్యూఢిల్లీ, మే 3:** ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు మూలం బ్యాంకులే. ఆర్థికపరమైన పరిణామాలన్నీ బ్యాంకుల ద్వారానే జరుగుతాయి. అప్పు కావాలన్నా, సంపాదించిన సొమ్ము దాచుకోవాలన్నా అన్నింటికీ బ్యాంకులే ఆధారం. లక్ష కోట్ల డాలర్ల విలువైన ఆస్తులను నిర్వహించే సంస్థలతో ప్రపంచ బ్యాంకింగ్ పరిశ్రమ ఆధిపత్య ఉనికిని కొనసాగిస్తోంది. స్టాటిస్టా నివేదిక ప్రకారం 2025 నాటికి ఈ రంగం నికర వడ్డీ ఆదాయం 8.94 లక్ష కోట్ల డాలర్లకు పెరుగుతుందని అంచనా. మార్కెట్ కేపిటలైజేషన్ పరంగా అమెరికాకు చెందిన జెపి మోర్గాన్ ఛేజ్ ప్రపంచంలోనే అతిపెద్ద బ్యాంకు. మొత్తం ఆస్తులపరంగా ఇది అమెరికాలో అతి పెద్ద బ్యాంకు. ఈ ర్యాంకింగ్స్‌లో అమెరికన్ బ్యాంకులు ఆధిపత్యం కొనసాగిస్తుండగా, చైనా బ్యాంకులు టాప్ టెన్‌లో నాలుగింటిని ఆక్రమించాయి. ఇండస్ట్రియల్ అండ్ కమర్షియల్ బ్యాంకు ఆఫ్ చైనా ఆసియాలోనే అతిపెద్దదిగా అవతరించింది. మార్కెట్ కేపిటలైజేషన్ పరంగా టాప్ 10 బ్యాంకులలో ఓ భారతీయ బ్యాంకు కూడా చోటు దక్కించుకుంది. హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్‌తో విలీనం తర్వాత భారత్‌కు చెందిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు భారతదేశంలో అతిపెద్ద బ్యాంకుగా, ప్రపంచవ్యాప్తంగా పదో అతిపెద్ద బ్యాంకుగా మారింది. 2025 మే 2 నాటికి ఇది




184.44 బిలియన్ డాలర్లు అంటే రూ.1,553,706 కోట్లుగా మార్కెట్ టర్నోవర్ కలిగి ఉంది. జెపి మోర్గాన్ ఛేజ్ రూ.57,80,495 కోట్లు, ఇండస్ట్రియల్ అండ్ కమర్షియల్ బ్యాంకు ఆఫ్ చైనా రూ.2,696,421 కోట్లు, బ్యాంకు ఆఫ్ అమెరికా రూ.2,549,084కోట్లు, అగ్రికల్చరల్ బ్యాంకు ఆఫ్ చైనా రూ.2,163,540 కోట్లు, వెల్స్ ఫార్గో రూ.1,968,702 కోట్లు, చైనా కన్‌స్ట్రక్షన్ బ్యాంకు రూ.1,8,24,265 కోట్లు, బ్యాంకు ఆఫ్ చైనా రూ.1,745,070 కోట్లు, హెచ్‌ఎస్‌బిసి రూ.1,660,165కోట్లు, మోర్గాన్ స్టాన్లీ రూ.1,580,581కోట్లు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు రూ.1,553,706 కోట్లుగా ఉన్నాయి.

# ఐఒసి స్టాక్‌లో పెట్టుబడితో రాబడుల వెల్లువ..

**ముంబై, మే 3:** అధిక రాబడి అవకాశాల కోసం చూస్తున్న పెట్టుబడిదారులు ప్రభుత్వ మద్దతు ఉన్న స్టాక్‌ను ఎంచుకోవడం ఉత్తమమని నిపుణులు చెబుతున్నారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ కేవలం ఒక నెలలోనే 49 శాతం వరకు రాబడిని అందించిందని వివరిస్తున్నారు. ఈ కంపెనీ మార్చి త్రైమాసికంలో బలమైన పనితీరుతో మెరుగైన రాబడిని అందించింది. ముఖ్యంగా దాని శుద్ధి విభాగంలో ఇది లాభాలను, పెట్టుబడిదారుల విశ్వాసాన్ని గణనీయంగా పెంచింది. ప్రస్తుతం ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌ను 34 మంది విశ్లేషకులు కవర్ చేస్తున్నారు. వారిలో 22 మంది దీనికి కొనుగోల్లు రేటింగ్ ఇచ్చారు. ఏప్రిల్‌లో ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 10 డాలర్లు తగ్గితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో ఇండియన్ ఆయిల్ ఇన్వెంటరీ నష్టానికి దారితీయవచ్చని ఓ ప్రముఖ పరిశోధన సంస్థ తన నివేదికలో పేర్కొంది. రిఫైనింగ్ మార్జిన్‌లో కొంత బలహీనత ఉన్నప్పటికీ ఈ కంపెనీ మార్కెటింగ్ మార్జిన్‌లో గణనీయమైన పెరుగుదల కనిపించింది. మార్చి త్రైమాసికఫలితాల తర్వాత నిర్వహణ లాభం అంచనాలు వరుసగా 15 శాతం నుంచి 17 శాతం వరకు ఉండవచ్చని నిపుణులు చెబుతున్నారు. అలాగే ప్రముఖ బ్రోకరేజ్ సంస్థ మోర్గాన్ స్టాన్లీ కూడా ఈ స్టాక్‌కు కొను గోలు రేటింగ్ ఇచ్చి దాని ప్రస్తుత ధర కంటే దాదాపు 49శాతం ఎక్కువ ధరను రూ.205గా నిర్ణయించింది. ఇండియన్ ఆయిల్ స్టాక్‌ను వ్యూహాత్మకఆట్టగా మోర్గాన్ స్టాన్లీ కంపెనీ అభివర్ణించింది. ఈ స్టాక్ రాబోయే 30 రోజుల్లో గణనీయమైన లాభాలను అందిస్తుందని పేర్కొంటుంది.



# విద్యుత్ వాహనాల మార్కెట్లో టివిఎస్ హవా

**ముంబై, మే 3:** ఏప్రిల్ 2025 నాటికి భారతదేశ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన మార్కెట్లో టీవీఎస్ మోటార్ అగ్రగామిగా అవతరించింది. గతంలో అగ్రస్థానంలో బజాజ్ ఆటో, ఓలా ఎలక్ట్రిక్‌లను అధిగమించి మరీ టీవీఎస్ ఈ స్థానానికి చేరింది. గత నెలలో టీవీఎస్ 19,736 యూనిట్లను విక్రయించింది. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 154 శాతం సూచిస్తుందని, అలాగే పెరుగుదల 22 శాతం మార్కెట్ వాటాతో ఉందని నిపుణులు చెబుతున్నారు. అయితే ఓలా ఎలక్ట్రిక్ 19,709 యూనిట్లను విక్రయించింది. ఇది గత సంవత్సరం కంటే 42 శాతం తగ్గుదల, 21 శాతం మార్కెట్ వాటాతో కలిగి ఉంది. అలాగే బజాజ్ ఆటో 151 శాతం వృద్ధిని సాధించి 19,001 యూనిట్లకు చేరుకుంది. అలాగే 21 శాతం మార్కెట్ వాటాను పొందింది. అలాగే ఇటీవల అమ్మకాల్లో వృద్ధిని చూపుతున్న ఏథర్ ఎనర్జీ ఈవీ స్కూటర్ల అమ్మకాలు 31 శాతం పెరిగి 13,167 యూనిట్లకు చేరుకున్నాయి. అంటే దాదాపు 14 శాతం మార్కెట్‌వాటా ఏథర్ పొందింది. అలాగే హీరో మోటోకార్ప్ 6,123 యూనిట్లు అమ్ముడుపోయి 7 శాతం మార్కెట్ వాటాతో 540 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఓలా ఎలక్ట్రిక్ నెలనెలా తన మార్కెట్ వాటాను పెంచుకున్నప్పటికీ అమ్మకాలు తగ్గడానికి పెరిగిన పోటీ, వ్యూహాత్మక మార్పులే కారణమని నిపుణులు చెబుతున్నారు. భవిష్‌అగర్వాల్ నేతృత్వంలోని కంపెనీ మహారాష్ట్రతో సహా అనేక రాష్ట్రాల్లో ట్రేడ్ సర్టిఫికెట్లు, వాహన రిజిస్ట్రేషన్లకు సంబంధించిన ఉల్లంఘనల కారణంగా గణనీయమైన నియంత్రణ పరిశీలనలో ఉంది. ముఖ్యంగా చాలా వరకు షోరూమ్‌లను మూసేసే పరిస్థితికి వచ్చింది. అయితే మహారాష్ట్రలోని 100 కి పైగా షోరూమ్‌లను మూసివేయాలని ఆదేశించిందని వార్తలు గుప్పుమన్నాయి. అయితే అధికారిక నోటీసు గురించి తమకు తెలియదని కంపెనీల ప్రతినిధులు చెబుతున్నారు. అలాగే టీవీఎస్, బజాజ్, ఏథర్ వంటి ఈవీ స్కూటర్లకు పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో ఓలా అమ్మకాల్లో వెనుకబడింది. టీవీఎస్ ఏప్రిల్ నెలలో అత్యుత్తమ అమ్మకాలను సాధించి మొదటిసారిగా మార్కెట్‌లో అగ్రస్థానంలో నిలిచింది. బజాజ్ ఆటోపనితీరు దాని చేతక్ ఈస్కూటర్‌కు సంబంధించిన అమ్మకాలతో బలపడింది. ఈ కంపెనీ క్యూ4 2025ఆర్థిక సంవత్సరంలో అమ్మకాల్లో అగ్రస్థానంలో నిలిచింది.



# స్కైప్ సేవలకు మైక్రోసాఫ్ట్ స్వస్తి..

**న్యూఢిల్లీ, మే 3:** ప్రముఖ టెక్ దిగ్గజ సంస్థ మైక్రోసాఫ్ట్‌కు చెందిన వీడియో కాలింగ్ ప్లాట్‌ఫామ్ స్కూప్ సేవలకు శాశ్వతంగా నిలిచిపోతున్నాయి. ఈ నెల 5 నుంచి స్కైప్ సర్వీసులను నిలిపివేస్తున్నట్లు మైక్రోసాఫ్ట్ ప్రకటించింది.ప్రపంచవ్యాప్తంగా పాపులర్ అయిన స్కైప్‌కు కరోనా తర్వాత ఆదరణ తగ్గడం, మార్కెట్లో పోటీగా మెరుగైన ఇతర ప్రత్యామ్నాయాలు రావడంతో సంస్థ ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. దీనిని వాడుతున్న యూజర్లు టీమ్స్‌కు మారాల్సి ఉంటుందని తెలిపింది. 2003లో తొలుత తన సేవలను ప్రారంభించిన స్కైప్, విడియో కాలింగ్ ఇన్ స్టంట్ మెసేజింగ్‌లో విప్ల వాత్మక మార్పులు తీసుకొచ్చింది. 2011లో దీనిని మైక్రోసాఫక్ష్ కొనుగోలు చేసింది. 2017లో మైక్రోసాఫ్ట్ టీమ్స్‌ను లాంచ్‌చేసింది. నాటి నుంచి స్కైప్ అంతర్గతంగా పోటీ ఎదుర్కొంటుంది. అలాగే మెసేజింగ్, విడియో కాల్స్ ఇతర సర్వీసుల కోసం టీమ్స్‌ను ప్రాథమిక కేంద్రంగా సంస్థ పూర్తిగా దృష్టిపెడుతోంది. స్కైప్ నుంచి టీమ్స్‌కు మైగ్రేట్ అయ్యేందుకు మైక్రోసాఫ్ట్ యూజర్లకు చాలా నెలల సమయం ఇచ్చింది. టీమ్స్‌లోకి లాగిన కావడానికి ఇప్పటికే ఉన్న స్కైప్ ఐడీలను ఉపయోగించవచ్చని తెలిపింది. ఇది యూజర్ ట్రాన్స్‌పర్మేషన్‌ను సులభతరం చేసింది. చాట్ హిస్టరీలు, కాంటాక్ట్‌లను నిరాటంకంగా టీమ్స్‌కు బదిలీ చేస్తామని మైక్రోసాఫ్ట్ హామీ ఇచ్చింది. కాగా మార్కెట్లో టీమ్స్‌కు కూడా ప్రత్యామ్నాయాలున్నాయి. యూజర్లు వీడియో కాలింగ్ ఫీచర్లను




అందించే గూగుల్ మీట్, జూమ్ లేదా వాట్సాప్ వంటి సర్వీసులు

# ఈక్విటీలకు రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత వార్నింగ్!

**ముంబై, మే 3:** స్టాక్ మార్కెట్లలో చాలా మంది పెట్టుబడులు పెడుతుంటారు. డబ్బులు ఎక్కువ సంపాదించాలనే ఆశతో స్టాక్స్‌పై సరైన అవగాహన లేకపోయినా భారీగా డబ్బులు పెట్టుబడిగా పెడుతుంటారు. అలాంటి వారికే కాక.. స్టాక్స్‌లో ఇన్వెస్ట్ చేసే అందరికీ ఒక షాకింగ్ న్యూస్ చెప్పారు రిచ్ డాడ్ పూర్ డాడ్ పుస్తక రచయిత రాబర్ట్ కియోసాకి. సమీప భవిష్యత్తులో స్టాక్ మార్కెట్లు కుప్పకూలుతాయని అన్నారు. అయితే ఇలాంటి పరిస్థితుల్లో ఆందోళన చెందకుండా దీన్నో అవకాశంలా భావించాలని కూడా అంటున్నారు. ఇటీవలె ఆయన ఎక్స్‌లో ఒక పోస్ట్ చేశారు అందులో పలు విషయాలపై స్పందించారు.



నిరుద్యోగ భయం ప్రపంచవ్యాప్తంగా వైరస్ లాగా ఎలా వ్యాపిస్తుందో వివరించారు. జాగ్రత్తగా ఉండండి అని చెబుతూ నేటి ప్రపంచ ఆర్థికవ్యవస్థలో నిరుద్యోగ సమస్య వాస్తవికత గురించి చెప్పారు. రానున్న మహా మాంద్యం గురించి హెచ్చరించిన తన మునుపటి పుస్తకాన్ని ప్రస్తావిస్తూ పుస్తకంలో తాను పేర్కొన్నట్లు జరగకపోతే మంచిదని అన్నారు. నా అంచనా ప్రకారం ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోతుంది. స్టాక్ మార్కెట్లు క్రాష్ అవుతాయి. అందుకు భయపడొద్దు.. సిద్ధంగా ఉండాలి. దాన్ని ఒక అవకాశంలా భావించాలని అంటూ వెల్లడించారు. 2008 ప్రపంచ ఆర్థిక సంక్షోభాన్ని తిప్పికొట్టడానికి, దానిని సంక్షోభం కంటే కూడా ఒక అభ్యాస అవకాశంగా మార్చడానికి తాను ఒక మార్గాన్ని కనుగొన్నానని ఆయన తెలిపారు. సంక్షోభ సమయంలో తెలివిగా పెట్టుబడి పెట్టాలని అన్నారు. మార్కెట్ పతన సమయంలో నిజమైన ఆస్తులు అమ్మకానికి వస్తాయంటూ పేర్కొన్నారు. ప్రపంచంలోని అనేక అంశాలు స్టాక్ మార్కెట్లపై ప్రభావం చూపుతాయి కనుక మార్కెట్‌అల్లకల్లోల స్థితిలో పానిక్ సెల్లింగ్ ఒక సాధారణ విషయం అని అన్నారు. బిట్‌కాయిన్ ధర 300 డాలర్లకు పడిపోతే బాధపడతారా? సంతోషిస్తారా? అని ప్రశ్నిం చారు. అలా జరిగితే అది పెట్టుబడి పెట్టేందుకు ఒక చక్కటి అవకాశం అన్నారు. మీరు కొనుగోలు చేసినప్పుడు లాభంవస్తుంది, అమ్మినప్పుడు కాదు అని అని రాబర్ట్ అన్నారు. అయితే తాను ఈ పోస్ట్ చేయడానికి ఒక కారణం ఉందని రాబర్ట్ వెల్లడించారు. తన ప్రేక్షకులను ఆర్థికమాంద్యం గురించి సిద్ధంగా ఉంచాలని ఈ పోస్ట్ చేస్తున్నట్లు వెల్లడించారు. ఆ మహా ఆర్థిక మాంద్యం ఆల్రెడీ మొదలైంది అని కూడా ఆయన తెలిపారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.